



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త






epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 353, పేజీలు : 10+4 వెల : 6.50



విశ్వసనీయతకు మారుపేరు జగనన్న ప్రభుత్వం అని మరోసారి రుజువు చేస్తూ..
స్వయం సహాయక సంఘాల అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన హామీని త్రికరణ శుద్ధిగా నెరవేరుస్తూ ..

వరుసగా నాలుగవ ఏడాది..

# “వైఎస్సార్ ఆసరా”

గత పాలకులు రుణాలు కట్టొద్దు పొదుపు సంఘాల తరపున మేమే చెల్లిస్తామని 2014లో మేనిఫెస్టోలో పెట్టి మరీ, హామీ ఇచ్చి అమలు చేయని కారణంగా..

.. రాష్ట్రవ్యాప్తంగా చితికిపోయిన దాదాపు 7.98 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని సుమారు 78.94 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఊరటనిస్తూ.. 4 వాయిదాల్లో అదే అక్కచెల్లెమ్మలకు 2019 ఎన్నికల నాటికి SLBC తుది జాబితా ప్రకారం ఉన్న రూ. 25,571 కోట్ల రుణాన్ని తామే ఇస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, ఇప్పటికే 3 విడతల్లో రూ. 19,176 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించిన జగనన్న ప్రభుత్వం..

నేడు అందిస్తున్న వైఎస్సార్ ఆసరా లబ్ధితో ఈ 56 నెలల కాలంలో వివిధ వర్గాల ప్రజలకు నేరుగా DBT (ప్రత్యక్ష నగదు బదిలీ) ద్వారా అందించిన లబ్ధి రూ.2.50 లక్షల కోట్లు దాటింది..

ఇప్పుడు నాలుగవ విడతగా మరో రూ. 6,394.83 కోట్ల ఆర్థిక సాయాన్ని
జనవరి 23 నుండి రెండు వారాల పాటు పండుగ వాతావరణంలో
7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి అనంతపురం జిల్లా ఉరవకొండలో నేడు శ్రీకారం చుట్టనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

నేడు అందిస్తున్న రూ. 6,394.83 కోట్లతో కలిపి “ వైఎస్సార్ ఆసరా” క్రింద మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 25,571 కోట్లు.. ఇచ్చిన మాటను సంపూర్ణంగా నెరవేరుస్తూ..





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

గత పాలకులు ఒక వైపు రుణాలు మాఫీ చేస్తామని మాట చెప్పి చేయకపోగా, అక్టోబర్ 2016 నుండి సున్నా వడ్డీ పథకాన్ని సైతం రద్దు చేయడంతో అప్పులు తడిసి మోపెడయ్యాయి. ఒకవైపు సుమారు రూ. 3,036 కోట్ల వడ్డీని అక్కచెల్లెమ్మలే బ్యాంకులకు అపరాధ వడ్డీ రూపేణా చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. అంతేగాక “ఎ”, “బి” గ్రేడ్‌లలో ఉన్న సంఘాలు కూడా “సి”, “డి” గ్రేడ్‌లలోకి పడిపోయాయి.. NPAలు, అవుట్‌స్టాండింగ్‌లు 18.36 శాతానికి చేరాయి..

జగనన్న ప్రభుత్వంలో “వైఎస్సార్ ఆసరా”, “వైఎస్సార్ సున్నావడ్డీ”ల ద్వారా లబ్ధి పొందిన అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాలు 99.83 శాతం రికవరీతో తిరిగి క్రియాశీలకంగా మారడంతో నిరర్థక ఆస్తులు (NPA), అవుట్‌స్టాండింగ్ లు కూడా అప్పట్లో ఉన్న18.36 శాతం నుండి 0.17 శాతానికి తగ్గాయి..

వివిధ పథకాల ద్వారా కేవలం అక్కచెల్లెమ్మలకు మాత్రమే గత 56 నెలల్లో మన జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి...

| పథకం పేరు | మహిళా లబ్ధిదారులు | లబ్ధి మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|---|
| **DBT (Direct Benefit Transfer)** | | |
| జగనన్న అమ్మ ఒడి | 44,48,865 | 26,067.30 |
| వైఎస్సార్ కాపు నేస్తం | 3,57,844 | 2,028.77 |
| వైఎస్సార్ చేయూత | 26,39,703 | 14,129.12 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ (SHG) | 1,05,13,365 | 4,969.04 |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 33,689 | 225.95 |
| వైఎస్సార్ ఆసరా | 78,94,169 | 25,570.80 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక | 43,78,930 | 55,922.44 |
| వైఎస్సార్ రైతు భరోసా | 22,48,220 | 13,985.92 |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 8,21,348 | 1,170.31 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు | 7,38,760 | 183.46 |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 5,71,210 | 494.11 |
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 4,868 | 10.76 |
| జగనన్న వసతి దీవెన | 25,17,245 | 4,275.76 |
| జగనన్న విద్యా దీవెన | 26,98,728 | 11,901.00 |
| వైఎస్సార్ వాహన మిత్ర | 30,736 | 87.97 |
| వైఎస్సార్ లా నేస్తం | 2,081 | 14.95 |
| MSME | 14,174 | 1,272.72 |
| అర్చకులు/ఇమామ్‌లు/మౌజమ్‌లు/పాస్టర్లు | 3,865 | 1.89 |
| జగనన్న చేదోడు (రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు) | 1,84,665 | 404.58 |
| వైఎస్సార్ బీమా | 68,172 | 1,026.66 |
| వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 6,25,999 | 388.51 |
| వైఎస్సార్ EBC నేస్తం | 4,39,068 | 1,257.04 |
| వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 10,41,191 | 3,361.30 |
| నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు | 21,31,564 | 12,295.97 |
| వైఎస్సార్ కళ్యాణమస్తు/షాదీ తోఫా | 46,062 | 348.84 |
| జగనన్న తోడు (వడ్డీ) | 13,83,206 | 64.87 |
| DBT మొత్తం | 4,58,37,727 | 1,81,460.04 |
| **Non - DBT** | | |
| జగనన్న తోడు (రుణాలు) | 13,83,206 | 2,610.27 |
| జగనన్న గోరు ముద్ద | 21,63,391 | 1,795.00 |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ | 15,35,390 | 2,992.08 |
| వైఎస్సార్ -జగనన్న ఇళ్ల పట్టాలు [illegible] | 30,76,018 | 75,670.05 [illegible] |
| 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు | 3,48,554 | 460.85 |
| జగనన్న విద్యా కానుక | 25,12,423 | 1,784.26 |
| Non - DBT మొత్తం | 1,10,18,982 | 85,312.51 |
| మొత్తం (DBT + Non - DBT) | 5,68,56,709 | 2,66,772.55 |

అక్కచెల్లెమ్మలు వారి కాళ్ళ మీద వారు నిలబడేటట్టుగా చేసి, వారి జీవనోపాధి మెరుగుపడేలా.. అమూల్, హిందుస్తాన్ లీవర్, ఐ.టి.సి., పి & జి, అల్లానా, అజియో రిలయన్స్, గ్రామీణ వికాస కేంద్రం, టేనేజర్, కాల్‌గుడి, జియాన్, నినె, ఇర్మా, ఆయేకార్ట్, మహీంద్ర & ఖేతి వంటి వ్యాపార దిగ్గజాలతో, బ్యాంకులతో ఒప్పందాలు చేసుకొని వారికి చక్కటి వ్యాపార మార్గాలు చూపించడంతో పాటు ఆసరా, చేయూత, సున్నా వడ్డీ వంటి పథకాలతో సుస్థిరమైన ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిన జగనన్న ప్రభుత్వం..

కార్పొరేట్ సంస్థలు, బ్యాంకులతో అనుసంధానం చేసి జగనన్న ప్రభుత్వం అందించిన సహకారంతో ఇప్పటి వరకు 14,77,568 మంది అక్కచెల్లెమ్మలు కిరాణా దుకాణాలు, ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకల పెంపకం, వస్త్ర వ్యాపారం తదితర వ్యాపారాలు చేపట్టి నెలకు రూ. 7,000 నుండి రూ.10,000ల వరకు అదనపు ఆదాయం పొందుతున్నారు.. అమూల్ తో ఒప్పందం కారణంగా మార్కెట్‌లో పోటీ పెరిగి లీటర్ పాలపై రూ. 10 నుండి రూ.22 వరకు అదనపు ఆదాయం, ఈ 56 నెలల్లోనే..

అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు వివిధ పథకాల (DBT, Non-DBT) ద్వారా కేవలం అక్కచెల్లెమ్మలకు మన జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి అక్షరాల రూ. 2,66,772.55 కోట్లు..









శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి
వైఎస్సార్ ఆసరా - పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు బాసట
శ్రీ. బూడి ముత్యాలనాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు అనంతపురం జిల్లా, ఉరవకొండలో 23 జనవరి, 2024 నాడు ఉదయం 11 గంటలకు "వైఎస్సార్ ఆసరా" నాలుగవ విడత ఆర్థిక సాయాన్ని అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.. అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు...
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వరుసగా నాలుగవ ఏడాది..

# "వైఎస్సార్ ఆసరా"

## వైఎస్సార్ ఆసరా మైలు రాళ్లు

**మొదటి విడత** – 11 సెప్టెంబర్ 2020
అందించిన లబ్ధి రూ.6,318.76 కోట్లు
లబ్ధిదారుల సంఖ్య 77,87,295

**రెండవ విడత** – 7 అక్టోబర్ 2021
అందించిన లబ్ధి రూ.6,439.52 కోట్లు
లబ్ధిదారుల సంఖ్య 78,75,539

**మూడవ విడత** – 25 మార్చి 2023
అందించిన లబ్ధి రూ.6,417.69 కోట్లు
లబ్ధిదారుల సంఖ్య 78,94,169

**నాల్గవ విడత** – 23 జనవరి 2024
అందించిన లబ్ధి రూ.6,394.83 కోట్లు
లబ్ధిదారుల సంఖ్య 78,94,169

**వైఎస్సార్ ఆసరా ద్వారా 4 విడతల్లో అందించిన మొత్తం లబ్ధి రూ. 25,571 కోట్లు**

## గత 56 నెలల్లో మహిళా సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యలు..

### జగనన్న అమ్మ ఒడి
...బతుకులు మార్చే గుడి

1 నుండి ఇంటర్ వరకు పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ. 15,000 ఆర్థిక సాయం..

ఇప్పటి వరకు అందించిన లబ్ధి : రూ. 26,067 కోట్లు
లబ్ధిదారులు : 44,48,865

### వైఎస్సార్ సంపూర్ణ పోషణ..
వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్

ఏటా రూ. 2,200 కోట్ల వ్యయంతో గర్భవతులు, బాలింతలు, 6 నెలల నుండి 6 ఏళ్ల వయస్సు పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం.. గిరిజన ప్రాంతాల్లో సంపూర్ణ పోషణ ప్లస్ ద్వారా..

ఇప్పటి వరకు కేవలం అక్క చెల్లెమ్మలకు మాత్రమే
అందించిన లబ్ధి : రూ. 2,992 కోట్లు
లబ్ధిదారులు : 15,35,390

### "వైఎస్సార్ చేయూత"

45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద అక్కచెల్లెమ్మలకు ఏటా రూ.18,750 చొప్పున నాలుగేళ్ళలో అదే అక్కచెల్లెమ్మలకు రూ. 75,000 అందిస్తూ వారికి జీవనోపాధి అవకాశాలు కూడా కల్పించి వారి కాళ్ళపై వారు నిలబడేలా తోడ్పాటు..

ఇప్పటి వరకు అందించిన లబ్ధి : రూ. 14,129 కోట్లు
లబ్ధిదారులు : 26,39,703

### నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు

పేద అక్కచెల్లెమ్మల సొంత ఇంటి కలను సాకారం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 31.19 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఉచితంగా ఇళ్ల స్థలాల పంపిణీ, 22 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం.. అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా వారి పేరు మీదే ఇళ్ల పట్టాలు, ఇళ్లు..

ప్రతి అక్కచెల్లెమ్మకు ప్రాంతాన్ని బట్టి రూ. 5 లక్షల నుండి రూ. 15 లక్షల వరకు లబ్ధి.. అక్కచెల్లెమ్మల చేతుల్లో రూ. 2 లక్షల కోట్ల నుండి రూ. 3 లక్షల కోట్ల వరకు సంపద..

### "వైఎస్సార్ ఆసరా"

పొదుపు సంఘాల్లోని అక్కచెల్లెమ్మలు 2019 ఎన్నికల నాటికి బ్యాంకులకు చెల్లించాల్సిన రూ. 25,571 కోట్ల రుణాన్ని తామే ఇస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను సంపూర్ణంగా నెరవేరుస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా 7,98,395 పొదుపు సంఘాల్లోని అక్కచెల్లెమ్మలకు

ఇప్పటి వరకు అందించిన లబ్ధి : రూ. 25,571 కోట్లు
లబ్ధిదారులు : 78,94,169



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

### "వైఎస్సార్ కాపు నేస్తం"

45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల్లోని పేద అక్కచెల్లెమ్మలకు ఏటా రూ. 15,000 చొప్పున 5 ఏళ్ళలో రూ. 75,000 ఆర్థిక సాయం..

ఇప్పటి వరకు అందించిన లబ్ధి : రూ. 2,029 కోట్లు
లబ్ధిదారులు : 3,57,844

### "వైఎస్సార్ సున్నా వడ్డీ"

పొదుపు సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన అక్కచెల్లెమ్మల మీద వడ్డీ భారం పడకుండా, వారి తరపున ఆ వడ్డీ భారాన్ని చిరునవ్వుతో స్వీకరించి "వైఎస్సార్ సున్నా వడ్డీ" క్రింద పూర్తి వడ్డీ రీయింబర్స్ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

ఇప్పటి వరకు అందించిన లబ్ధి : రూ. 4,969 కోట్లు
లబ్ధిదారులు : 1,05,13,365

### "వైఎస్సార్ ఈబీసీ నేస్తం"

"వైఎస్సార్ ఈబీసీ నేస్తం" ద్వారా 45 నుండి 60 ఏళ్లలోపు ఉన్న రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమ లతో పాటు ఇతర ఓసీ వర్గాలకు చెందిన పేద అక్కచెల్లెమ్మలకు (ఈబీసీ) ఏటా రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం..

ఇప్పటి వరకు అందించిన లబ్ధి : రూ. 1,257 కోట్లు
లబ్ధిదారులు : 4,39,068

### వైఎస్సార్ పెన్షన్ కానుక
రంచన్‌గా పెన్షన్

వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా అక్కచెల్లెమ్మలకు, అవ్వలకు ప్రతి నెలా రంచన్ గా మొదటి తారీఖున రూ.3,000 పెన్షన్.. ఈ 56 నెలల కాలంలో పెన్షన్‌ల ద్వారా..

...కేవలం అక్కచెల్లెమ్మలు, అవ్వలకు మాత్రమే
అందించిన లబ్ధి 55,922 కోట్లు..
లబ్ధిదారులు: 43,78,930

### వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా

పేద తల్లిదండ్రులు తమ పిల్లలను కనీసం 10వ తరగతి వరకు చదివించి, వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించేలా ఎస్సీ, ఎస్టీ, బి.సీ. మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు", ముస్లిం మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు "వైఎస్సార్ షాదీ తోఫా" ద్వారా ఆర్థిక సాయం..

ఇప్పటి వరకు అందించిన లబ్ధి : రూ. 349 కోట్లు
లబ్ధిదారులు : 46,062

### అక్కచెల్లెమ్మలకు రాజకీయ సాధికారత

రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు, కాంట్రాక్టుల్లో ఏకంగా చట్టం చేసి మరీ 50 శాతం మహిళలకే కేటాయింపు.. నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ లుగా 51 శాతం మహిళలకే.. రాజకీయ నియామకాల్లో 50% పైగా పదవులు 'అక్కచెల్లెమ్మలకే.. రాష్ట్ర కేబినెట్‌లో నలుగురు మహిళలకు స్థానం.. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలు, దేవాలయాల బోర్డులలో చైర్ పర్సన్ లు, డైరెక్టర్లు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్స్, వైస్ చైర్ పర్సన్స్, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, వార్డు మెంబర్, మున్సిపల్ చైర్ పర్సన్, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ పదవుల్లో 50% కు పైగా మహిళలకే..



### దిశ యాప్

మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా దిశ యాప్ ను తీసుకురావడంతోపాటు దిశ పోలీస్ స్టేషన్లు, దిశ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల వ్యవస్థ నెలకొల్పిన జగనన్న ప్రభుత్వం.. ఇప్పటివరకు 1.46 కోట్ల మంది ఫోన్లలో దిశ యాప్ డౌన్ లోడ్. యువతులు, మహిళలు ఆపదలో ఉన్నామని సంకేతం ఇస్తే చాలు.. నిమిషాల్లో పోలీసులు ఆ ప్రదేశానికి చేరుకుని రక్షించేలా ఏర్పాటు.. వీటితోపాటు గ్రామ/వార్డు సచివాలయాల్లో దాదాపు 15,004 మంది మహిళా పోలీసుల్ని తీసుకువచ్చి మహిళల భద్రతకు భరోసా కల్పిస్తున్న జగనన్న ప్రభుత్వం..

రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మందికి పైగా విద్యార్థినులకు "స్వేచ్ఛ" ద్వారా ఏటా రూ.32 కోట్ల వ్యయంతో నెలకు 10 చొప్పున ఏడాదికి 120 నాణ్యమైన బ్రాండెడ్ శానిటరీ నాప్ కిన్లు ఉచితంగా పంపిణీ.. వీటితో పాటు జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న మిగిలిన వివిధ సంక్షేమ పథకాల్లో సింహ భాగం కూడా అక్కాచెల్లెమ్మలదే...

శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి | **జగనన్న ప్రభుత్వంలో మహిళలే.. మహారాణులు..** | శ్రీ. బూడి ముత్యాలనాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు అనంతపురం జిల్లా, ఉరవకొండలో 23 జనవరి, 2024 నాడు ఉదయం 11 గంటలకు "వైఎస్సార్ ఆసరా" నాలుగవ విడత ఆర్థిక సాయాన్ని అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.. అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు...
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

గత 10 సంవత్సరాలుగా ... (ప్రచారం)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-1-2024 మంగళవారం సంపుటి : 29 సంచిక : 353, పేజీలు : 10+4 వెల : 6.50

**11 రోజుల దీక్ష విరమించిన ప్రధాని మోడీ** 5లో

**నేటినుంచి బాలరాముని దర్శనం, హారతి వేళలు**




# మన రాముడొచ్చాడు

## ఇది ప్రపంచ చరిత్రలో లిఖించే రోజు

**బాలరాముని ప్రాణప్రతిష్ఠ ఎంతో ఆనందాన్నిచ్చింది**

రామ్‌లల్లా ఇక టెంట్‌లో ఉండడు.. గర్భగుడిలోనే

కాలచక్రంలో ఎప్పటికి నిలిచిపోయే ఘట్టం

అయోధ్య రాముడు భారత దేశ ఆత్మ, ప్రతిష్ట

ప్రతిష్ఠాపన అనంతరం ప్రసంగంలో ప్రధాని మోడీ



భారీగా హాజరైన భక్తజనసందోహం

**అయోధ్య, జనవరి 22:** ఎన్నోపోరాటాలు, ఎందరో మహనీయులత్యాగాలు, బలిదానాల తర్వాత మళ్లీమన రాముడు అయోధ్యకువచ్చాడని, ఈ శుభఘడియలు ప్రపంచంలో ఎవ్వరూ మరిచిపోలేరని ప్రధానిమోడీ అన్నారు. 22వ తేదీ ప్రపంచ చరిత్రలో లిఃంచదగిన రోజుగా నిలిచిపోతుందని అన్నారు. ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో కొత్తగా నిర్మించిన రామమందిరంలో బాలరాముడినిప్రతిష్ఠించన అనంతరం ప్రధాని అహూతులనుద్దేశించి ప్రసంగించారు. మన రామ్‌లల్లా ఇక టెంట్‌లో ఉండాల్సిన అవసరం లేదని, దివ్యమందిరంలో కొలువుదీరారని ప్రధాని సంతోషం వ్యక్తంచేసారు. ఈరోజు రామభక్తులంతా ఆనంద పరవశంలో ఉన్నారని, ఈకార్యక్రమం ఆలశ్యం అయినందుకు క్షమించాలని ఆ సీతారామచంద్రస్వామిని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈరోజు అందరి కల సంపూర్ణసాకారం అయిందని, శ్రీరామచంద్రుడు అందరినీ తప్పనిసరిగా క్షమిసానతరని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. 2024 జనవరి 22వ తేదీ కేవలం తేదీ మాత్రమే కాదని, కొత్త కాలచక్రానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ సమయానికి పరిపూర్ణ దివనయత్వం ఉందని, కొన్ని వందల ఏళ్ల తర్వాతకూడా ఈ తేదీని ప్రజలు గుర్తుంచుకుంటారని ఈ క్షణం కోసం అయోధ్య ప్రజలు వందల ఏళ్లుగా నిరీక్షించారని గుర్తుచేసారు. స్వాతంత్ర్యం ≫7



సోమవారం ఆయోధ్య ఆలయంలో బాలరాముని ప్రాణప్రతిష్ఠలో ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్, గవర్నర్ ఆనందిబెన్, యుపి సిఎం ఆదిత్యనాథ్



అయోధ్యలో అంగరంగ వైభవంగా

## కొలువుదీరిన బాలరాముడు 7లో

పద్మపీఠంపై దేదీప్యమానంగా వెలిగిన నీలమేఘశ్యాముడు

**84 సెకన్ల అభిజిత్ ముహూర్తంలో ఉదయం 12.29కి ప్రాణప్రతిష్ఠ**

**గర్భగుడిలో ప్రధానితో పాటు ఆశీనులైన ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్, గవర్నర్ ఆనందిబెన్, సిఎం ఆదిత్యనాథ్**

## పిసిసి చీఫ్ హోదాలో నేటినుంచి షర్మిల రాష్ట్రవ్యాప్త పర్యటన

### ఇక విజయవాడలోనే మకాం



**విజయవాడ,జనవరి 22, ప్రభాతవార్తప్రతినిధి:** కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక నిర్ణయం తీసుకున్న త్వరలో విజయవాడ నగరంలో మకాం వేయనున్నారు. విజయవాడలో ఆమె బసచేసేందుకు కాంగ్రెస్‌పార్టీ నేతలు నాలుగు పడక గదుల అపార్ట్‌మెంట్, స్వతంత్ర బంగ్లాను ఎంపిక చేసినట్లు సమాచారం. తనకు సౌకర్యవంతంగా ఉండే వసతిని ఎంపిక చేసుకుంటారు,. ఫైనల్ చేసిన తర్వాత విజయవాడలోని ఇంట్లోనే ఉంటూ అక్కడి నుంచే పనిచేయనున్నారు. ఈ క్రమంలోనే షర్మిల ఇచ్ఛాపురం నుంచి షర్మిల జిల్లాల యాత్ర ప్రారంభించనున్నారు. ఈ నెల 23 నుంచి ఈ నెల 31వరకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తారు. జిల్లా వారిగా నాయకులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి, పార్టీని పురోభివృద్ధికి మార్గదర్శనంచేస్తారు. 23న పార్వతీపురం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్టణం జిల్లా నాయకులతో, 24వ తేదిన అల్లూరి సీతారామరాజు , అనకాపల్లి, కాకినాడ, 25న కోనసీమ, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, ≫7

# 56 నెలల్లో లక్షకోట్ల పెట్టుబడులు



- పారిశ్రామిక రంగంలో కనిపించిన సత్ఫలితాలు
- ఎనర్జీ, ఆహారశుద్ధి, ఆతిధేయ, పర్యాటక రంగాల్లోనూ భారీ పెట్టుబడులు
- స్థానికులకే అధికశాతం ఉద్యోగాలు: సిఎం జగన్

**విజయవాడ, జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి గణనీయంగా జరుగుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. పలు పరిశ్రమలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ సంస్థల్లో స్థానికులకే ఎక్కువ ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు..రాష్ట్రంలో గత ఏడాది విశాఖలో నిర్వహించిన ప్రపంచ పారిశ్రామిక సదస్సులో రూ.లక్షల కోట్లు పెట్టుబడికి పలు రాష్ట్రాల,దేశాల పారిశ్రామిక సంస్థలు ముందుకు రావడంతో పాటు పలు యూనిట్లుకు ఒప్పందాలు గ్రౌండ్రింగ్ జరిగిందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరుగలేదంటున్న వారి విమర్శలు గట్టిగా తిప్పికొట్టాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధిలో మనం సాధించిన విజయాలు విస్తృత స్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. గత ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటు విఫలమైంది. పారిశ్రామిక రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. గత 56 నెలల పాలనా కాలంలో దగ్గదగ్గర ఆయా రంగాలో రమారమీ రూ.,లక్ష కోట్లు పెట్టుబడులు వచ్చాయని పలు పరిశ్రమలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వీటితో పాటుగా ఎనర్జీరంగం. ఆహరశుద్ధిరంగ, అతిద్యేయరంగం, పర్యాటకరంగాల్లో అనుహ్యంగా పెట్టుబడులు రావడం, ఆయా సంస్థలు అందుబాటులోకి జరిగిందన్నారు. ఆక్వారంగంలోను, వ్యవసాయరంగంలోను ప్రయోజనకరంగా సంబంధిత ఆధార పరిశ్రమలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఉద్యోగ అవకాశాలను యువతకు అందుబాటులోకి తీసుకుని రావడానికి అనుగుణంగా పారిశ్రామిక వ్యవస్థను ప్రోత్సహించాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకునేందుకు వీలుగా అధికారులకు సిఎం జగన్‌కీలక మార్గదర్శకాలు చేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ పారిశ్రామికరంగంలో .సహజ వనరులను వినియోగించుకుంటూ ఎటువంటి సవాళ్ళనైనా స్వీకరించి ముందుకు వెళ్ళడానికి ప్రభుత్వం సన్నద్ధమై ఉంది. నైపుణ్య చేనేత కళాకారుల విలువ పెంచుతామని, మార్కెటింగ్, బ్రాండింగ్‌కు అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రభుత్వం ముందుంటుందని, చేనేత రంగానికి ప్రభుత్వం అన్నివిధాల బాసటగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రా ≫7

## నేడు సిఎం జగన్ ఉరవకొండ పర్యటన

**విజయవాడ,జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్ అనంతరపురం జిల్లా ఉరవకొండ పర్యటన ఈ నెల 23న జరుగుతుంది. సీఎంవో కార్యాలయం ఈ షెడ్యూల్ ప్రకటించింది. వైఎస్సార్ ఆసరా నాలుగో విడత రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించి డ్వాక్రా సంఘాల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయనున్న సీఎం శ్రీ వైఎస్ జగన్. ఉదయం 8.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి ఉదవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. అక్కడి నుంచి బహిరంగ సభా వేదిక వద్దకు చేరుకుని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు.

# అంగన్వాడీల ఛలో విజయవాడ ఉద్రిక్తం



సోమవారం ధర్నాచౌక్‌వద్ద అంగన్‌వాడీకార్యకర్తలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

- ధర్నాచౌక్‌వద్ద అడ్డుకొన్న పోలీసులు
- వందలాదిమంది అదుపులోకి
- అన్నీ పరిష్కరించాం, ఒక్క డిమాండ్‌కు గడువు అడిగాం: సజ్జల
- 24న రాష్ట్ర బంద్‌కు అంగన్‌వాడీల పిలుపు

**విజయవాడ,.జనవరి22,ప్రభాతవార్త ప్రతినిధి:** కనీస వేతన సదుపాయాన్ని పెంచాలంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు ఇచ్చిన పిలుపు తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. సోమవారం వేకువ జాముకు(3గంటలు) కొంచెం ముందుగా విజయవాడ ధర్నా చౌక్‌లో నేటి చలో విజయవాడ(జగనన్నకు చెబుదాం) కార్యక్రమంలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన అంగన్‌వాడీలను అక్కడి శిబిరాల్లో నిద్రిస్తుండగా పోలీసులు వారిని లేపి అదుపులోకి తీసుకున్నారు. వారు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నా, ప్రత్యేక వాహనాల్లో పోలీసు స్టేషన్‌కు తీసుకుని వెళ్ళారు. అక్కడ ఉన్న 20 బస్సులను సీజ్ చేసారు. ఈ సందర్భంలో ఇక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తమను తరలిస్తున్న పోలీసులతో అంగన్‌వాడీ కార్యకర్తలు తీవ్రవాగ్వాదానికి దిగారు. అయినప్పటికి పోలీసులు లెక్కచేయలేదు. ఏపీ వ్యాప్తంగా ≫7

**విధులకు హాజరుకాని అంగన్వాడీల తొలగింపునకు నోటీసులు** 7లో



**14 లక్షల ఓటర్లకు సంబంధించి పార్టీ ఫిర్యాదులు, 5.6 లక్షల ఓట్లు తొలగింపు: ఎపి ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**

# తుది జాబితాలో పెరిగిన ఓటర్లు

**విజయవాడ,జనవరి22, ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏపీ ఓటర్ల తుది జబితా విడుదలైంది. సోమవారం ఓటర్ల తుది జాబితాను ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమీషన్) విడుదల చేసింది. సీఈఓఆంధ్ర ఎన్ఐసీ ఇన్ వెబ్‌సైట్‌లో ఫైనల్ ఎస్ఎస్ఆర్ 2024 పేరుతో తుది ఓటర్ల జాబితాను ఈసీ ప్రచురించింది. ముసాయిదా జాబితా కంటే తుది జాబితాలో ఓటర్ల సంఖ్య పెరిగిందని ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్‌కుమార్‌మీనా తెలిపారు. అక్టోబరు 27న జారీ చేసి ముసాయిదా జాబితా అనంతరం 5.8లక్షల మంది ఓటర్లు పెరిగారని పేర్కొన్నారు. యువ ఓటర్లు సైతం 5లక్షల మేర పెరిగారని వెల్లడించారు. సచివా ≫7

వార్త

చేయబోయే పనిని గురించి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడమే నైపుణ్యం, పూర్తి చేయడమే సామర్థ్యం.

-సెక్కర్

# పేదల బియ్యం 'పెద్దల'పాలు!

దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఆకలితో అలమటిస్తున్న పేదలకు కొంతలో కొంత సహకారం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ప్రవేశపెట్టిన ప్రజాపంపిణీ వ్యవస్థ రాజకీయ సుడిగుండంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నది. మితిమీరిన రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం, దళారుల ఆధిపత్యంతో పేదల కంటే పెద్దలకే ఈ వ్యవస్థ కల్పతరువుగా మారిందేమోననిపిస్తున్నది. ఆకలితో అల్లాడుతున్న అన్నార్తులకు వేలాది కోట్ల రూపాయల సబ్సిడీతో అందిస్తున్న బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఈ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు ముఖ్యంగా ఓటర్లను ఆకర్షించేందుకు ఉపయోగించుకోవడం రోజురోజుకు పెరిగిపోతున్నది. అసలు వాస్తవంగా పేదలు ఎంత మంది ఉన్నారో అంతుబట్టకుండాపోతున్నది. ఈ పార్టీ, ఆపార్టీ అని తేడా లేకుండా అధికారంలో ఉన్నప్పుడు విచక్షణారహితంగా కేవలం రాజకీయ ప్రయోజనాల ఆశతో కార్డులనుపంపిణీ చేసి మొత్తం పౌరసరఫరాల వ్యవస్థనే అస్తవ్యస్తం చేస్తున్నారు. ఒకపక్క పేదల అభ్యున్నతికి సంక్షేమానికి వేలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వారిని దారిద్ర్యరేఖ నుంచి దాటించేందుకు ఎనలేని కృషి చేస్తున్నారు. అంకెలతోసహా గ్రామీణాభివృద్ధిశాఖ వివరిస్తుంటే మరొకపక్కరోజురోజుకు పెరిగిపోతున్న నిరుపేదలను ఆదుకునేందుకు తెల్లకార్డులు పెంచుకుంటూ పౌరసరఫరాల శాఖ ముందుకుపోతున్నది. రెండూ ప్రభుత్వశాఖలే. పరస్పర విరుద్ధమైన ఈ గణాంకాలను పరిశీలించే తీరిక,ఓపిక పాలక పెద్దలకు లేకపోవడంతో ఏది సత్యమో, ఏది అసత్యమో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని గ్రామాల్లో కుటుంబాల సంఖ్య కంటే తెల్లకార్డులే ఎక్కువ ఉంటున్నాయి. వాస్తవంగా పౌరసరఫరాల శాఖకు సుదీర్ఘచరిత్ర ఉంది.ఎంతోముందు చూపుతో పెద్దలు ఏర్పాటుచేసిన ఈవిభాగం 1946నుంచి 1952 వరకు అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో హైదరాబాద్ కమర్షియల్ కార్పొరేషన్‌గా పనిచేస్తుండేది.1952లో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు అయినా 1958 జులై ఒకటో తేదీన ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖగా ఏర్పడింది. మొదట్లో ఈ శాఖ రెవెన్యూబోర్డులో భాగంగా ఉండేది. 1977లో రెవెన్యూబోర్డు రద్దు కావడంతో పౌరసరఫరాల శాఖకు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఆదిలో ఈశాఖ కేవలం రెగ్యులేటరీ శాఖగా ఉన్నా క్రమేపీ విస్తరించి కనీస మద్దతు ధరకింద ఆహార ధాన్యాల సేకరణ, సబ్సిడీ బియ్యం పథకాల పంపిణీ ధరల పర్యవేక్షణ, వినియోగదారుల వ్యవహారాలు తదితర కార్యక్రమాలు చేపట్టడంతో ఈ శాఖకు ప్రాముఖ్యత పెరిగింది. ప్రధానంగా రెండు రూపాయలకు కిలో బియ్యం ప్రవేశపెట్టిన తర్వాత ఎక్కడలేని ప్రాధాన్యత సంతరించుకున్నది. ప్రారంభంలో నాలుగు కోట్ల సబ్సిడీతో ఆరంభమైన ఈ పంపిణీ వ్యవస్థ ప్రస్తుతం దాదాపు మూడువేల ఐదువందల కోట్ల రూపాయలకుపైగా యేటా సబ్సిడీ రూపంలో వెచ్చిస్తున్నది. యేడాది యేడాదికి కార్డుల సంఖ్య పెరిగిపోతున్నది.అయితే ఇందులో దళారులది పైచేయిగా ఉందని ఏనాటి నుంచో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతినెలా పేదలకు పంపిణీ అవుతున్న 1.80లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంలో అధికశాతం బియ్యం పక్కదారిపడుతున్నాయి. పిడిఎస్ బియ్యంలో నాణ్యత లోపించడం, ఉత్తరభారత దేశం నుంచి ఇక్కడికి తెప్పించిన దొడ్డుబియ్యం కావడంతో వినియోగదారులు అవి తినలేక ఎంతోకొంతకు అమ్ముకుంటున్నారు.ఈ బియ్యాన్ని దశలవారీగా ఒక వ్యూహం ప్రకారం దళారులు కిలో పది, పన్నెండు రూపాయలకు కొని తిరిగి మిల్లింగ్ చేయించి (పాలిష్) కిలో ముప్పై తొమ్మిది రూపాయల చొప్పున ప్రభుత్వానికి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అప్పగిస్తున్నారు. ఈ రీసైక్లింగ్‌లో కోట్లాది రూపాయలు గడించిన పెద్దలు ఎందరో ఉన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత ఈ వ్యవహారంపై దృష్టి సారించింది.సబ్సిడీ బియ్యాన్ని మిల్లర్లుగాని, ఇతరులు ఎవరైనా సేకరించి రీసైక్లింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి తీవ్రంగానే హెచ్చరించారు.అయినా తగ్గే సూచనలు ఏమీ కన్పించడం లేదు. అన్నింటికంటే ముందు అనర్హుల వద్ద ఉన్న కార్డులను ఏరివేయాల్సిన అవసరం ఉంది.ఈ ఏరివేత కార్యక్రమం గతంలో ఉన్న ప్రభుత్వాలు చేపట్టినా రాజకీయ ఒత్తిడిలతో ఓట్ల భయంతో మధ్యలో విరమించుకున్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో 90.14లక్షల ఆహార భద్రత కార్డులతో 2.83కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు.వారికి ప్రతినెలా ఆరుకిలోల చొప్పున 1.8లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. అంటే దాదాపు నెలకు మూడువందల కోట్ల రూపాయలకుపైగా బియ్యానికి వెచ్చిస్తున్నారు. మరొకపక్క రోజురోజుకు పౌరసరఫరాల శాఖ అప్పుల ఊబిలోకూరుకుపోతున్నది.2014-15లో మూడు వందల ఎనభై కోట్ల రూపాయల బకాయిలున్న పౌరసరఫరాల కార్పొరేషన్ ఇప్పుడు పద్నాలుగువేల మూడు వందల యాభైనాలుగు కోట్లకు చేరుకున్నది. మరొకపక్క లక్షలాది మంది కొత్త తెల్లరేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నా రు. అవన్నీ ఇస్తే కుటుంబాల కంటే ఈ తెల్లరేషన్ కార్డులే ఎక్కువ అవుతాయని అధికారవర్గాలే అభిప్రాయపడుతు న్నాయి.మనది సంక్షేమ ప్రభుత్వం. నిరుపేదలకు చేయూ తనివ్వాల్సిందే. అందుతో మరో వాదనకు తావులేదు.కానీ ఆ పేరుతో అనర్హులకు కూడా ఈసబ్సిడీలు అందివ్వడం ఏ కోణంలో చూసినాన్యాయం కాదు. నిజమైన అర్హులైన పేదలకు నిర్దిష్టమైన అర్హతలు నిర్ణయించి వారందరికి తెల్ల కార్డులు ఇవ్వాల్సిందే. కానీ నిరుపేదల పేర్ల మీద పెద్దలు,దళారులు భోంచేయడం ఏ పరిస్థితిలోనూ అనుమతించకూడదు.

విజయం సాధించగలమనే విశ్వాసం ఉన్నవాళ్లు విజయం సాధించి తీరుతారు.



డబ్ల్యు.ఎమర్సన్

చెడును సహించి ఊరుకుంటే అది మొత్తం వ్యవస్థనే విషపూరితం చేస్తుంది.



నెహ్రూ


# ప్రజలు మెచ్చే పాలన సాగాలి

**ప్రజలకు నచ్చే కొన్ని విషయాలను కెసిఆర్ నాయకత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల అధికారాన్ని కోల్పోవల్సి వచ్చింది. దానిని దృష్టిలో పెట్టుకొనే రేవంత్ ప్రభుత్వం పాలన సాగించాలి. ఏదో సినిమాలో చెప్పినట్లు ప్రజలు మెచ్చిందే ఇవ్వాలి. పరిపాలన అయినా, సౌకర్యాలైనా, మరేదైనా సరే కాలానుగుణంగా మార్పులు, చేర్పులు చేరుస్తూ జనరంజకంగా పాలన ఉండేట్లు చూసుకోవడం అధికారంలో ఉన్న పార్టీ నిరంతరం చేయాల్సిన పని. అహం ఏమాత్రం కనపర్చినా, ఎంతమంచి పాలన ఇచ్చినా ప్రజలు మెచ్చరు. ప్రజలకు కావల్సింది ఒక రకంగా తమ పట్ల విధేయత. ఇబ్బందికరంగా ఈ భావన ఉండొచ్చు కానీ ప్రజలు ఈ ప్రభుత్వం నేను ఎన్నుకున్నది, నాకోసం ఉన్నది, నా చెప్పుచేతల్లో ఉండాలి అని బలంగా కోరుకుంటారు. ప్రజాసేవకులుగా పాలనలోకి ప్రతినిధులు ఉండక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

రెండువేల ఇరవై నాలుగు సంవత్సరంలో మనదేశంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు బలమైన పాలక పక్షం, బలమైన ప్రతిపక్షాలకు ప్రాణప్రతిష్ఠ కావిస్తాయో లేదో చూడాలి. ప్రజాస్వామ్యం అప్పుడే అంటే రెండు పక్షాలు బలంగా ఉంటేనేబతికి బట్టకడుతుంది. ఈ మధ్యకాలంలో బలమైన పాలకపక్షం, బలహీనమైన ప్రతిపక్షం ఉండటంచేత ఏకపక్షంగా పాలన సాగింది. కొన్ని రోజుల క్రితం వరకూ ప్రధాన మంత్రి మోడీకి సరితూగ గల నాయకుడు అవతలవైపు నుంచి ఎప్పుడు ఉద్భవిస్తాడా అని ప్రజాస్వామ్యవాదులు ఎదురు చూడటంతోనే సరిపోయింది. రాహుల్ గాంధీకి ఆ సత్తాలేకపోవచ్చు.అన్ని కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల వరకూ అనుకున్నారు. కాంగ్రెసు పార్టీ బలహీనపడింది. ఉద్ధండులైన నాయకులు అప్పటిదాకా పదవులు అనుభవించి తెప్పతగలేసి తీరం చేరే నావఎక్కేశారు. రాహుల్ గాంధీ జోడో యాత్రతో కాంగ్రెసు పార్టీ జూలు విదిలించుకున్న సూచనలు కనపడ్డాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెసుకు తొడకట్టి సవాలుచేసే పరిస్థితిని కల్పించాయి. సినిమా ఉత్కంఠ భరితంగా నడుస్తున్న సమయంలో తెలంగాణలో అనుకోని రీతిలో కాంగ్రెసు పార్టీ జెండా ఎగురవేసింది. కాని మిగతా మూడు రాష్ట్రాలలో చతికిలబడటంతో మోడీ బిజెపి 'ఎగరకు ఎగరకు కోడిపిల్లా -ఎన్నాళ్లకైనా బిసిమిల్లా' అని ప్రతిపక్షాలను పరిహసించే స్థితిలో ఉన్నప్పుడు సినిమా క్లైమాక్స్‌కు చేరుకుంది. రాహుల్ గాంధీలో ఉన్న ఒక మంచి లక్షణం ఏమిటంటే ఓటమిని కూడా స్వీకరించి కృంగిపోని మనస్తత్వాన్ని బయటకు కనపర్చటం. మళ్లీజోడో యాత్ర మణిపూర్‌లో 'భారత్ జోడో న్యాయ యాత్ర'గా ప్రారంభించారు. మణిపూర్‌లో ప్రారంభించిన ఒక సంకేతాన్ని దేశానికి కాంగ్రెస్ రాహుల్ ద్వారా ఇవ్వగలిగింది. మొదటి యాత్ర ముఖ్యోద్దేశ్యం 'సామరస్యం' అయితే రెండో యాత్రన్యాయం కోసం అన్న సందేశాన్ని ఇవ్వడానికి అని చెప్తున్నారు. మహారాష్ట్రలో (ముంబయి)మార్చి 20 నాటికి 6,713 కిలోమీటర్లు 15 రాష్ట్రాలను చుట్టేసి యాత్ర పూర్తి చేసినట్లవుతుంది. ఈసారి కొన్ని కిలోమీటర్లు ప్రజలతో నడిచి మమేకం కావటం,మిగతాదూరం బస్సుద్వారా కవర్ చేయటంగా రాహుల్ ఈ యాత్రను ప్రారంభించారు. మొదట నార్త్ ఈస్ట్ ప్రాంతాలు, తర్వాత అస్సాం (900 కి.మీ) బెంగాల్ రాష్ట్రాలతో పాటు ఉత్తరప్రదేశ్ కూడా ఈ యాత్రలో ఉన్నాయి.కాంగ్రెసు విజయం ప్రస్తుతానికి సదూరాన కూడా కానరావటం లేదు. కారణాలు అనేకంఉన్నాయి.'ఇండియా' పేరుతో కొన్ని విపక్ష పార్టీలు కూటమిగా ఏర్పడ్డ లుకలుకలు అంతే ఉన్నాయి. ఎవరికి వారు బలవంతులమని అనుకోవటం వల్లనే పార్టీల మధ్య సఖ్యత సద్భావన కొరబడ్డాయి.లక్ష్యం ఏమిటో తెలుసు కానీ ఆ లక్ష్యం చేరుకోవడానికి కావల్సిన సహనం, సంయమనం, కలుపుకొనే తత్వం లేకపోవడంతోపాటు వ్యక్తుల మధ్య ఉన్న మనస్పర్థలు లక్ష్యాన్ని మరింత దుర్లభం చేసే విధంగా ఇండియా కూటమి అడుగులువేస్తున్నదా అని అనిపిస్తున్నది. నార్త్ ఈస్ట్ ప్రాంతంలో బిజెపి మిత్రపక్షాలు బలపడ్డాయి. ఒకప్పటి కాంగ్రెసు కంచుకోట ప్రస్తుతం చేజారిపోయింది. రాహుల్‌యాత్ర ఎంతవరకు బలాన్ని చేకూరుస్తుందో ఇప్పుడే చెప్పటం కష్టం. అస్సాంలో 15 సంవత్సరాల అప్రతిహత కాంగ్రెసు పాలన 2016లో బిజెపి మిత్రపక్షాలు విజయ దుందుభి మ్రోగించడంతో ముగిసింది. యు.పిలో చేజారిన బలహీన వర్గాలను, తిరిగి యాత్ర ద్వారా తిప్పుకోగలుగుతే కొంతలో కొంత కాంగ్రెసుకు మిత్రపక్షాలకూ మేలు చేకూరుతుంది. అమేథిలో ఓడిపోయిన రాహుల్ ఎంతవరకు



ప్రజలను తిప్పుకోగలడో వేచి చూడాలి. యు.పిలోనే కాదు దేశమంతటా శ్రీరాముని జపమే వినిపిస్తున్నది. జనవరి 22న బాలరాముని ప్రతిష్ఠా కార్యక్రమానికి తలంబ్రాల సేకరణ కొత్త ఊపును బిజెపికి ఎలక్షన్ల ముందు ప్రసాదించినట్లయింది. నిజానికి విపక్షాలు బిజెపి కావాలనే ఈ కార్యక్రమం ఎన్నికల కోసం ముందుకు తెచ్చిందనే వాదనను వినిపిస్తున్నాయి.కానీ దేవుని భజనముందు అయోధ్య రామ మందిరం నిర్మాణం ముందు ఆ వాదన ప్రజల చెవులలో దూరుతున్న దాఖలాలులేవు. మతం, మత్తుమందు కంటే ఎక్కువ 'కిక్' ఇస్తుందన్న సత్యాన్ని ఎవరూ కాదనలేరు. 'కులగణన' చేయాలనే వాదనను రాహుల్ బలంగా ఈ ప్రాంతాలలో సామాజిక న్యాయం కోసం ఎలుగెత్తి చెబుతున్నారు. దీనిని ప్రజలు పట్టించుకొని బలపరుస్తే సామాజికపరంగా కాంగ్రెసుకూ మిత్రపక్షాలకూ లాభం చేకూరే అవకాశంలేకపోలేదు. ఇందిరాగాంధీ పాలనలో మైనార్టీలు, బలహీన వర్గాలతో పాటు కొన్ని ఫార్వర్డ్‌కులాలు ఏకతాటిపై సామాజికన్యాయం పేరుతో రాగలుగుతే రాహుల్‌కూ, కాంగ్రెసు కూటమికీ అవకాశాలు మెరుగుపడ్తాయి. ఎంతవరకు ఇది సాధ్యమవుతుంది అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇండియా కూటమి దేశంలోని ఇన్‌ఫ్లేషన్, నిరుద్యోగం బలహీన వర్గాల పట్ల నిరాదరణ లాంటి సమస్యలను ప్రజల దృష్టికి బలంగా తీసుకొని వెళ్లగలిగితే కొంతలో కొంత బలాన్ని పుంజుకోగలదు. అయితే ఈ యాత్ర కేవలం ప్రజలలో చైతన్యం కలిగించడానికి సమస్యల పట్ల ఆలోచనలు ప్రేరేపించడానికి మాత్రమే. ఓట్ల కోసంకాదు అన్న భావనతో రాహుల్ ప్రజలలోకి వెళ్లాలని భావిస్తున్నట్లుంది. సైద్ధాంతిక దృక్పథాలు మంచివే కానీ, ఓటర్లు పీఠం ఎక్కిస్తే తప్ప సిద్ధాంతాలు ఆచరణకు నోచుకోవు. అలాంటి దృక్పథంతో కాంగ్రెసు పని చేయాల్సిన అవశ్యకత ఉంది.ఎలక్షన్లలో బలమైన నాయకులను ఏరికోరి పోటీకి పెట్టి గెలిపించగలుగుతేనే ఏ పార్టీ అయినా పదికాలాలపాటు మన గలుగుతుంది. కొన్నాళ్ల పాటు అధికారంలో మరికొన్నాళ్లు ప్రతిపక్షంగా ఉండటం ప్రతిపార్టీకి కాలమే ఏర్పరుస్తుంది. ప్రజాస్వామ్యంలో రెండు కానీ అంతకు మించికానీ బలమైన పార్టీలు ఉంటేనే ప్రజల అవసరాల కనుగుణంగా ఎంపిక చేసుకోగలుగుతారు. నిజానికి బిజెపి కూటమి(ఎన్‌డియే)ని బలహీనపరిచి కాంగ్రెసును గద్దెనెక్కించాలని ఏ ఓటరూ కోరుకోడు. అతనికి రావల్సింది ఒకే పార్టీ ఎక్కువ కాలం అధికారంలో ఉంటే అవసరాలకు తగ్గ ప్రభుత్వాన్ని అనేక కారణాల వల్ల ఇవ్వడం కష్టం. అధికార పార్టీ బలం తగ్గినప్పుడు మరో పార్టీ అందుబాటులో ఉండాలి. అలాంటిదే ప్రజలు కోరుకుంటారు. ఒక విధంగా రాహుల్ మొదటి జోడోయాత్ర తెలంగాణలో ఆశ్చర్యపరిచే ఫలితాన్ని ఇచ్చింది. అంతమాత్రాన బి.ఆర్.యస్ కెసిఆర్ నాయకత్వంలో మంచి పాలనను అందివ్వలేదని అనలేం. పదేళ్లు మెచ్చిన పాలనకు గీటురాయిగా అనుకోవచ్చు. ప్రజలకు నచ్చే కొన్ని విషయాలను కెసిఆర్ నాయకత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల, అధికారాన్ని కోల్పోవల్సి వచ్చింది. దానిని దృష్టిలో పెట్టుకొనే రేవంత్ ప్రభుత్వం పాలన సాగించాలి. ఏదో సినిమాలో చెప్పినట్లు ప్రజలు మెచ్చిందే ఇవ్వాలి. పరిపాలన అయినా, సౌకర్యాలైనా, మరేదైనా సరే కాలానుగుణంగా మార్పులు, చేర్పులు చేరుస్తూ జనరంజకంగా పాలన ఉండేట్లు చూసుకోవడం అధికారంలో ఉన్నపార్టీ నిరంతరం చేయాల్సిన పని. అహం ఏమాత్రం కనపర్చినా, ఎంతమంచి పాలన ఇచ్చినా ప్రజలు మెచ్చరు. ప్రజలకు కావల్సింది ఒక రకంగా తమ పట్ల విధేయత. ఇబ్బందికరంగా ఈ భావన ఉండొచ్చు కానీ ప్రజలు ఈ ప్రభుత్వం నేను ఎన్నుకున్నది, నాకోసం ఉన్నది, నా చెప్పుచేతల్లో ఉండాలి అని బలంగా కోరుకుంటారు. ప్రజా సేవకులుగా పాలనలోకి ప్రతినిధులు ఉండక తప్పదు.మోడీ ప్రభుత్వం ఎన్ని విధాలుగా ప్రజలను ఆకర్షించాలని చూసినా, విధేయత తక్కువవుతుందని ప్రజలు అనుకున్ననాడు మోడీ ప్రభుత్వమే కాదు ఏ ప్రభుత్వమైనా మనగలగటం కష్టం. ●

# ప్రపంచానికి నూతన సవాల్‌గా శరణార్థులు!

ఐ.ప్రసాదరావు

ప్రస్తుత ప్రపంచానికి నూతన సవాల్‌గా శరణార్థులు మారుతున్నారు. 2010 నుంచి ప్రపంచవ్యాప్తంగా మంగోలియా నుండి మెక్సికోవరకూ, ఐస్‌లాండ్ నుంచి సౌత్ ఆఫ్రికా వరకూ వాతావరణ శరణార్థులు పెరుగుతూపలుదేశాల్లో నూతన సమస్యలకు కారణం అవుతున్నారని తెలుస్తోంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలకు సంబంధించి, అవిద్య, అనారోగ్యం, పోషకాహారం, ప్రాదేశిక సమగ్రతకు రకరకాల వివక్షతలకు, పేదరికం, మానవ హక్కుల సమస్యలకు ఈ వాతావరణ శరణార్థులు కారణం అవుతున్నారు. ఏప్రిల్ 2021 ఐక్యరాజ్యసమితి శరణార్థుల కమిషనర్ డేటా ప్రకారం 2010 నుంచి 21.5 మిలియన్ల మంది వాతావరణ శరణార్థులుగా మారినట్లు చెబుతున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన 'ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పీస్ అంచనా 2018 ప్రకారం2030 నాటికి 1.2 బిలియన్ల మంది శరణార్థులుగా మారే అవకాశం ఉందని తెలిపారు. దీనిని బట్టి భవిష్యత్తులో ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన సమస్యగా శరణార్థులు మారుతున్నారు.ప్రపంచ దేశాలు ఈ సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలి. ఈ సమస్యను ముందుగా అంచనా వేసిన ఐక్యరాజ్యసమితి 'గ్లోబల్ కాంపాక్ట్ అన్ సేఫ్' అనే ఫ్లాట్‌ఫాం ఏర్పాటు చేసి, సుమారు 130దేశాల్లో వాతావరణ శరణార్థుల నిమిత్తం బ్రాంచీలు ఏర్పాటు చేసింది.2026 నాటికి శరణార్థులు ఎక్కువగా మారుతున్న 22దేశాలపై ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తుంది. అమెరికా, మెక్సికో మధ్య ఎక్కువగా శరణార్థులు మారుతున్నారు. వేల సంఖ్యలో మెక్సికో నుంచి అమెరికాకు గత కొన్ని సంవత్సరాలుగా వలసలు ఎక్కువగా ఉంటున్నాయి. సెంట్రల్ అమెరికా నుంచి అమెరికా దేశానికి ఒక్క 2022లోనే 2,50,000 మంది వలసబాట పట్టినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 'డేరియన్ గ్యాప్' ఈ వలసలకు పెద్ద ఉదాహరణగా చెప్పవచ్చు. ఇటీవల కాలంలో ముఖ్యంగా కొవిడ్-19 అనంతరం శ్రీలంక, మాల్దీవులు, ఫిజి నుంచి ఇతర దేశాలకు వలసలు పెరిగాయి. ఈ వలసలకు వాతావరణం మార్పులు తుఫాన్లు, వరదలు, కరవులు, భూకంపాలు అగ్ని పర్వతాలు విస్ఫోటనం, అడవులు, తగలబడుట, కొండలు గుట్టలు విరిగిపడుట, మంచు తుఫాన్లు,హరికేన్లు, ఎడారీకరణ, భూతాపం, సునామీలు వంటి ప్రకృతి విపత్తులే కారణం కాకుండా మానవతప్పిదాలు కూడా ప్రధానపాత్ర పోషిస్తున్నాయి. యుద్ధాలు, వివక్షతలు, అసమానతలు, గ్లోబల్ వార్మింగ్ వంటివి కూడా శరణార్థులుగా మారడానికి కారణం అవుతున్నాయి. ముఖ్యంగా వాతావరణం మార్పులను అదుపు చేయాలి. కాప్ సదస్సుల్లో తీసుకున్న నిర్ణయాలు అన్ని దేశాలూ తు.చ తప్పకుండా అమలు చేయాలి. ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు కార్బన ఉద్గారాలు అదుపుకు చర్యలు చేపట్టాలి. అడవుల నరికివేత ఆపాలి. ముఖ్యంగా ఆధునీకరణ పేరుతో జరుగుతున్న ప్రకృతి వనరుల ధ్వంసం ప్రపంచంలో ఉన్న అన్నిదేశాలు యుద్ధ ప్రాతిపదికన నియంత్రించకపోతే భవిష్యత్తులో ఈ భూమి మీద మనుషులే కాదు ఏరకమైన జంతు జాలం మనజాలదని అందరూ గ్రహించాలి. ●

# గుదిబండగా మారిన పంచాయతుల నిర్వహణ!



మన్నారం నాగరాజు

స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా గ్రామాల పరిస్థితి ఇంకా మారలేదు. వివిధ రూపాల్లో ఎన్నో వేల కోట్లు ఖర్చు పెట్టినప్పటికీ ఫలితం కానరావడం లేదు. గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేసి ఉన్నాయి. ఎవరికి వారు బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు.ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను బాగు చేసుకునే పద్ధతి రావడం లేదు. ఈ పరిస్థితిలో గుణాత్మక మార్పురావాలి.కొత్త పంచాయతీరాజ్ చట్టాలు వచ్చినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా మారింది. గ్రామాల్లో గుణాత్మక మార్పు రావడం లేదు.అంతారాజకీయం.అధికార ప్రభుత్వాలు,పార్టీల కుమ్ములాటల్లో గ్రామస్వరాజ్యం సుసాధ్యంగా మారుతుంది. గ్రామ స్వరాజ్యం పేరుతో భారతదేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా 1959 నవంబరు 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, దేశంలోనే రెండవదిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, షాద్‌నగర్‌లో ప్రారంభమైంది.తెలంగాణలో మొత్తం 12,769గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచ్‌తో కలిపి కనిష్టంగా 5, గరిష్టంగా 21 మంది వరకు సభ్యులు ఉంటారు. వార్డుల విభజన గ్రామ జనాభాను బట్టి కింది విధంగా ఉంటుంది. కనిష్టంగా 300 మంది గ్రామ ప్రజలు ఉంటే5వార్డులు, గరిష్టంగా 15వేల మంది గ్రామప్రజలు ఉంటే 21వార్డులుగా గ్రామపంచాయతీలు ఉన్నాయి.గ్రామంలో వీధి దీపాలఏర్పాటు,నిర్వహణ, గ్రామీణ విద్యుదీకరణ, ఆరోగ్యం, పారిశుధ్యం, అంటువ్యాధుల నివారణ చర్యలు, వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామ ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ, జనన,మరణాల నమోదు. పరిధిలోని మార్కెట్ల నిర్వహణ,తాగునీరు సరఫరా,రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన విధుల నిర్వహణ, భూమిశిస్తు వసూలు, ప్రాథమిక పాఠశాలల స్థాపన, నిర్వహణ,గ్రంథాలయాల ఏర్పాటు, వాటి నిర్వహణ జరుగుతుంటుంది. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి, ప్రజల భాగస్వామ్యంతో పచ్చదనం,పరిశుభ్రత పెంచే కార్యక్రమం ప్రజలకు సుపరిపాలన అందించటమే ధ్యేయంగా గ్రామపంచాయతీలు నడుస్తున్నాయి. గ్రామానికి సర్పంచు అయితే చాలు. గ్రామంలో ఉండే ప్రతి సమస్య పరిష్కరించి తీరాలి. మంచినీరు, విద్యుత్, మురికి కాల్వలు, సిసిరోడ్లు, గ్రామాభివృద్ధి అంటూ ప్రతి గ్రామపంచాయతీలో సమస్యలు కోకొల్లలు. ఎక్కడైనా ఒక సదుపాయం కావాలి అంటే భూమి, డబ్బు కావాలి. కానీ తెలంగాణలో అలా లేదు. నెలలో శ్మశాన వాటిక నిర్మించాలి.లేదంటే డంపింగ్ యార్డు పెట్టాలి. గ్రామానికి చెందిన ఖాళీ భూములు ఎక్కడ ఉన్నాయో రెవెన్యూవారు చెప్పరు. మరి ఆ స్థలాలు సర్పంచ్‌లు ఎక్కడి నుంచి తేవాలి?ఏదైనా ఖాళీస్థలం చూస్తేదాని రికార్డు సంగతి తెలీదు. కొన్నిసందర్భాల్లో చుట్టుపక్కల వాళ్లు ఒప్పుకోరు.అదో సమస్య. దీనికి మించిన సమస్య టార్గెట్లు. అవి పూర్తిచేయడానికి అప్పోసొప్పో చేసి ఖర్చుపెడుతున్నారు.కానీ ఆ నిధులు విడుదల కావు. వడ్డీలకు తెచ్చి ఖర్చుచేసి చివరకు ఆత్మహత్యకు కూడా పాల్పడే సందర్భం వస్తుంది అని తెలంగాణ సర్పంచ్‌ల సంఘం ఆరోపిస్తుంది. సర్పంచ్‌లను



ప్రధానంగా వేధిస్తోన్న సమస్యల్లో హరితహారం నర్సరీలు నిర్వహించడం ఒకటి. దానికి స్థలాలు వెతకాలి. మొక్కలు పెంచాలి. అదే సమయంలో తెలంగాణలో హరితహారం సర్పంచులకు గుదిబండలా మారుతున్నాయి. గ్రామాల్లో హరితహారం కింద నాటినమొక్కల్లో 85శాతం బతకపోయినా సర్పంచ్‌లనే బాధ్యులు చేస్తున్నారు. ఇదికాక డంపింగు యార్డులకు స్థలాలు వెతకడం. ఈ మూడు సర్పంచ్‌లకు భారం అవుతున్నాయి. కొత్తగా వచ్చిన 2018 చట్టం ఎలా ఉందంటే గ్రామంలో పన్నులు వసూలుకాకపోయినా సర్పంచ్‌నే బాధ్యుడిని చేస్తున్నారు.200ఓటర్లు,300జనాభా ఉన్న పెల్లలను కూడా పంచాయతీలు చేశారు. ఆ పంచాయతీ యేడాది మొత్తం ఆదాయం కలిపినా రానంత డబ్బును, ఆ పంచాయతీ అభివృద్ధి కోసమని సర్పంచ్ ఎక్కడి నుంచి తెస్తాడు?వీధిదీపాల (స్ట్రీట్ లైట్స్)కి కరెంటు బిల్లులు కూడా కట్టుకోలేని పంచాయతీలు లక్షల రూపాయలు పెట్టి స్థలాలు కొనలేవు. అసలు స్థల సేకరణ రెవెన్యూ పనిఅయితే సర్పంచ్‌ని వేధిస్తున్నారు. ఈ కొత్తపద్ధతివల్ల కొత్తగా సర్పంచ్‌లుగా ఎన్నికై, ఆర్థికంగా బలం లేని దళితులు, పేదలు, మహిళా రెవెన్యూ పనిఅయితే సర్పంచ్‌ని వేధిస్తున్నారు.ఈకొత్త పద్ధతి వల్ల కొత్తగా సర్పంచ్‌లుగా ఎన్నికై, ఆర్థికంగా బలం లేని దళితులు, పేదలు,మహిళా సర్పంచ్‌లే ఇబ్బంది పడుతున్నారు.2018 చట్టం వారికి అధికారాలు ఇవ్వకుండా బాధ్యతలనే ఇచ్చిందనే అభిప్రాయం వ్యక్తంఅవుతుంది. ఇదే విషయాన్ని సర్పంచులు రాష్ట్రంలోని మండలవారిగా సర్వసభ్య సమావేశాలలో తమ ఇబ్బందులను ఎంపిడివోల ముందు వెళ్లగక్కుతుంటారు.బిల్లులురాక నానాఇబ్బందులు పడుతున్న సర్పంచులు తమ గోడు వెళ్లబోసుకుంటారు. గ్రామాలను అభివృద్ధిచేస్తే తమకు ఇప్పటివరకు బిల్లురాలేదని అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము అప్పు తెచ్చి అభివృద్ధి చేశామని, ఇక తమవల్ల కాదని, ఆత్మహత్యలే శరణ్యమని అధికారులకు నైరాశ్యంతో చెపుతున్నారు. సర్పంచ్‌ల ఫోరం రెండు చేతులు జోడించి సర్పంచులు తరపున వేడుకున్న సందర్భాలు కోకొల్లలు. అధికారంలో ఉన్నామని చెప్పుకోవడమే తప్ప సర్పంచులకు అభివృద్ధిచేసిన డబ్బులు ఇప్పటివరకు రావడంలేదని వాపోతున్నారు.ఆర్థిక ఇబ్బందులు, బిల్లులు రాక అప్పులకు వడ్డీ కట్టుకోలేక, సర్పంచులు తమ భార్యలపై ఉన్న నగలు,ఉపాధిహామీ పనికిపోతున్నారు. హైదరాబాద్‌లో వాచ్మెన్ డ్యూటీలు చేస్తున్నారంటే గత ప్రభుత్వం చేసిన వాగ్దానాలు బిల్లులు లేకపోవడమే కారణం కాదా! తమ తోటిసర్పంచు ఆత్మహత్యకు పాల్పడితే సర్పంచ్ ఫోరం దహన సంస్కారాలకు సాయం చేయాల్సిన పరిస్థితి రావడం సర్పంచుల దీనావస్తను బయటపెడుతుంది.గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కూడా బిల్లులు రాక ఎవరికీ చెప్పుకోలేక కుమిలి చస్తున్నామని, పేరుకుమాత్రమే సర్పంచ్ అనే ఆవేదన వందలాది సర్పంచుల్లో వ్యక్తమవుతుంది.కారుపై సర్పంచ్‌అని రాసుకుని తెల్లబట్టలు వేసుకుని తిరిగితే సర్పంచ్‌ల వద్ద ఎన్నో డబ్బులు ఉన్నాయని ప్రజలు అనుకుంటున్నారని, కానీ లోపల అప్పులు బయట గొప్పలతో తిరుగుతున్న విషయం చాలామందికి తెలియదని వాపోతున్నారు.తెలంగాణలో 4,745గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలను నిర్మిస్తామని గతప్రభుత్వంప్రకటించింది. రాష్ట్రంలోని 12,769 పంచాయతీలలో భవనాలులేని పంచాయతీ తండాలు, 1,097ఉండగా ఏజెన్సీప్రాంతాల్లో 688 ఉన్నాయి. అలాగే మైదాన ప్రాంత గ్రామపంచాయతీల్లో 2960 పంచాయతీలకు భవనాలు లేవు. దీంతో మొత్తం 4,745 రాష్ట్రంలో 119 అసెంబ్లీ, 17 లోక్‌సభ స్థానాలు భవితవ్యం 12769 గ్రామ పంచాయతీలపై ఆధారపడి ఉంది. గ్రామాధికారాలను సర్పంచులకు ఇవ్వకపోతే, అభివృద్ధికి నిధులు, ప్రజలకు చేరువకాకపోతే ఎంతటిబడానేతనైనా చివరకు గ్రామాల ఆగ్రహంలో కాలగర్భంలోకలిసిపోవాల్సిందే. ఇదిరాష్ట్ర రాజకీయనగ్నసత్యం. మరి అధికారనాయకులకు ప్రభుత్వానికి అర్థమైతే గ్రామస్వరాజ్యం సాధించటం సునాయసమే. ●

# ప్రజావాక్కు



## విద్య,వైద్యం మేనిఫెస్టోలో ఉంటేనే ఓటు!

మన స్వాతంత్ర్యభారతంలో ఇప్పుడు తక్షణం కావలసింది ఉచిత విద్య,వైద్యం. మాకు ఉచితంగా ఏ పథకాలు ఒద్దు నాయకుల్లారా. మేము చదువుకుంటాం , మాకు చక్కని వసతి కల్పించండి, మేము మా కాళ్ల మీద నిలబడతాం, మాకు పుస్తకాలు ఇవ్వండి,మేము ఈదేశానికి గర్వకారణం అవుతాం.మమ్మల్ని స్వేచ్ఛగా ఆలోచించే ప్రయోజకులను చేయండి.మాకు మంచి వైద్యంఅందించండి, మాకు ఆరోగ్యం ఇవ్వండి. మాకు నిజంగా ఉచితంగా ఇవ్వవలసినది విద్య,వైద్యం.ఇంకా మాకు చదువుకుతగ్గ ఉపాధి అవకాశాలు చూ పించండి. ఇంకేం వొద్దు. చదువుకొనలేక చాలా మంది చదవాలి అనిఉన్నా చదువుకు దూరంఅవుతున్నారు. మరి కొందరు చదువుకున్నా సరైన ఉపాధి లేక చదువట్లేదు. దయచేసి మీ మేనిఫెస్టోలో ఉచితంగా విద్యని చేర్చండి. వైద్యసదుపాయాలు లేక, కార్పొరేట్ ఫీజులు చెల్లించలేక చాలా మంది జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. విద్యవైద్యం మేనిఫెస్టోలో ఉంటేనే ఓటు.

-కొనసి వెంకట్ మణిధర్, నల్గొండ

## ఫలిస్తున్న పిఎం గతిశక్తి

నిజమే పిఎం గతిశక్తి ఫలితం ఇస్తున్నది. చిన్న చిన్న పట్టణాలకు విమానాశ్రయాలు తీసుకొనిరావడం అలాగే అతిపెద్ద సముద్ర వంతెనలు రూపకల్పన చేయడం పిఎం గతిశక్తి ఫలితమే.అంతేకాదు గంగావిలాస్ ద్వారా గంగ భగీరథ హుగ్లీ నదులమీద నదుల పర్యాటకానికి రూపకల్పన చేయడం పిఎం గతిశక్తిలో భాగంగానే చూడాలి. అంతేకాదు నదుల పర్యాటక అభివృద్ధిని 115 నది మార్గాల కోణంలో చూడడం కూడా పిఎం గతిశక్తిలో భాగంగానే చూడాలి. అయితే ఇది 2003లో అటల్ వాజపేయి వేసిన మార్గానికి కొనసాగింపుగానే దీనిని చూడాలి.

-భారత అవినాష్, జనగామ

## సొంత వైద్యం వద్దు

ఏ అనారోగ్యం వచ్చినా వైద్యుడికి చూపించుకోకుండా, మెడికల్ షాపులకి వెళ్లి, మందులు తెచ్చుకొని, సొంత వైద్యం కొంతమంది చేసుకుంటుంటే, సెల్‌లోవెతికి, మందులు తెచ్చుకొని, సొంతవైద్యం మరికొంతమంది చేసుకుంటున్నారు.ఈపనులుప్రమాదకరమైనవి.ఇలా యాంటి బయాటిక్స్ మందులు అతిగా వాడితే మూత్రపిండాల్లో రాళ్లుగామారడం,యూరిన్ ఇన్‌ఫెక్షన్‌కి దారితీస్తుంది.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## మేడారానికి జాతీయ హోదా కల్పించాలి

మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం 2008 నుంచే కోరుతుంది.ప్రతి జాతర సమయంలో ప్రతిపాదనలుకేంద్రప్రభుత్వానికి పంపిస్తున్నది.కేంద్రం మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు. ప్రభుత్వం కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖకుపూర్తి వివరాలతోకూడిన నివేదిక సమర్పించింది. 2020 జాతర సమయంలో అమ్మవారి దర్శనానికి వచ్చిన అప్పటి కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండాకు కూడా వినతులు సమర్పించారు. జాతీయ హోదా వస్తే కేంద్రం నుంచి నిధులు రావడమే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపుతోపాటు పర్యాటక ప్రదేశంగా కూడా అభివృద్ధి చెందుతుంది. జాతీయహోదా వస్తే యునెస్కో గుర్తింపునకు అవకాశం ఉంటుంది. కోల్‌కతా దుర్గాపూజ ఎలాగైతే యునెస్కో గుర్తింపు పొందినట్లే మేడారం జాతరకు కూడా యునెస్కో వారసత్వ హోదా పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నాయి.

-పుల్లూరు వేణుగోపాల్, హైదరాబాద్

## వైద్యసౌకర్యాలు కల్పించాలి

సింగరేణి ఉద్యోగులు చావుతో సాహసం చేస్తూ దేశానికి విద్యుత్ శక్తి ఇంధనం సృష్టిస్తున్నారు. ఉద్యోగ విరమణ తర్వాత వారు మూసివేసిన గనులుగా ఎందుకు పనికిరాని వస్తువుగా శేష జీవితాన్ని అత్యంత దుర్భరంగా గడుపుతున్నారు. ఉచితంగా అపరిమితంగా వైద్యసౌకర్యాలు కల్పించాలని సింగరేణి యాజమాన్యానికి రాష్ట్రప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినా చెత్తబుట్టలో దాఖలు చేస్తున్నారు. ఒక్కసారి కూడా వారి సమస్యలపై స్పందించడం లేదు. కనీసం చర్చలకు కూడా పిలవడం లేదు. జాతీయ కార్మిక సంఘాలు ఈ విషయమై యాజమాన్యంతో సంప్రదింపులు జరిపినట్టు కనిపించదు. ఉచిత అపరిమిత కార్పొరేట్ వైద్యసౌకర్యాలు కల్పించాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

## ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు

తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అలుపెరగని పోరాటం చేసి 2001 నుండి2014వరకు అనేక పోరాటాలుచేసి పోలీసు కేసులు, బైండోవర్ కేసులు నమోదైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి మండల స్థాయిలోనూ, జిల్లాస్థాయిలోను, రాష్ట్రస్థాయిలోనూ ఉన్న నామినేటెడ్ పదవులలో తెలంగాణ ఉద్యమకారులకు అందులో ఎస్సీ ఎస్టీ బిసి వికలాంగులకు విద్యావంతులకు అవకాశాలు కల్పించాలి. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.

-రాపాక రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com



# చూచువారలకు చూడ ముచ్చటగ..అయోధ్య

## రామకథే మనకు స్ఫూర్తి: ప్రధాని మోడీ



**అయోధ్య, జనవరి 22:** అంగరంగ వైభవంగా జరిగిన బాలరాముని ప్రాణప్రతిష్ట అనంతరం జరిగిన సభలో ప్రసంగించిన మోడీ ఉద్విఘ్నభరితం అయ్యారు. తన ప్రసంగంలో రామాయణ ఇతివృత్తంలోని ప్రధాన అంశాలను కూడా ప్రస్తావించారు. భక్తశబరి, తీరప్రాంత రాజు గుహుడు, పక్షిరాజం జటాయువుల సాయాన్ని ప్రస్తావించారు. అలాగే ఉడుత వారధి నిర్మాణంలో అందించిన సేవలను గుర్తుచేస్తూ వీరందరి స్ఫూర్తితోనే నవభారత నిర్మాణానికి అందరూ నడుం బిగించాలన్నారు. శబరి శ్రీరాముని అపరభక్తురాలు అని మాతంగ ఆశ్రమంలో ఆదివాశిమహిళ శబరిచేరి ఏరోజైనా రాముడు తన వదనదకు వస్తాడని రామజపంచేస్తూ కొన్నేళ్లు ఎదురుచూసిందని, సీతాపతికోసం వేకువజామునే ఆశ్రమాన్ని శుభ్రంచేసేదని గుర్తుచేసారు. ఆమె నిరీక్షణ ఫలించి వనవాసంలోఉన్న సీతాలక్ష్మణ సమేత శ్రీరాముడు ఆమె ఆశ్రమానికి విచ్చేసారు. దీనితో శబరి ఆనందానికి అవధుల్లేకుండాపోయాయి. తనరాముడికోసం తెచ్చిన పండ్లు రుచిచూసి ఇచ్చింది. ఎంగిలిచేసినా శ్రీరాముడు వాటిని స్వీకరించాడని, అంతటి మహాభక్తురాలు శబరిని ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలన్నారు .ఏరోజుకైనా తాను కొలిచేభగవంతుడు వస్తాడన్న విశ్వాసం తరహాలోనే గొప్ప నవీనభారతావని ఏర్పడుతుందన్న నమ్మకంప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. వృత్తిరీత్యా వేటగాడైన గుహుడి గురించి కూడాప్రస్తావించారు. నదీతీరప్రాంతానికి గుహుడు రాజు అని తన రాజ్యంలోకి ప్రవేశించిన సీతారామలక్ష్మణు లకు ఆతిథ్యంఇచ్చి వారిని నది దాటించడంలో సాయపడ్డాడన్నారు. అలాంటి పరోపకారిని రాముడు తన జీవితాంతం గుర్తుంచుకున్నాడ న్నారు. వారి స్నేహం ప్రస్తావిస్తూ భారతీయులందరిమధ్య ఈ స్నేహ బంధం ఉండాలన్నారు. అలాగే ఓపక్క రావణ లంకకు వెళ్లేందుకు వానరాలన్ని వారధిని నిర్మిస్తుంటే ఒక చిన్న ఉడుత కూడా తన వంతు సాయంగా చిన్న గులకరాళ్లు ఇసుకను వారదిపై వేసిందని, ఉడత సాయాన్ని వానరాలు వెక్కిరించినా బలవంతుడయినా, బలహీను డయినా వారు చేస్తున్న సాయం మాత్రమే గుర్తించాలని రాముడు ఉపదేశించాడు. అప్పుడే ఉడత వెన్నును చేతితో నిమిరాడని, అందు వల్లనే ఉడత వీపుభాగంలో చారలు ఏర్పడ్డాయని చెపుతా రన్నారు. చిన్నదా పెద్దదా అనిచూడకుండా భారత్‌ను ఉన్నతస్థానంలో నిలబెట్టేందుకు తనవంతుగా ఏంచేయగలమో అదేచేయాలని దేశప్రజలకు విజ్ఞప్తిచేసారు. తాను ఓటమి చెందుతానని తెలిసినాకూడా శ్రీరామునికోసం పక్షిరాజం జటాయువు ప్రాణాలకు తెగించి పోరాటంచేసిందని, అయినా అడ్డుకోలేక పోయిందని ప్రధాని గుర్తుచేసారు. అయినా కూడా శ్రీరామునికి సీతాదేవి జాడను తెలియజేసి ఆమహనీయుని చేతుల్లోనే ప్రాణాలు విడిచిందని గుర్తుచేసారు. ధృఢమైన భారతావనిని నిర్మాణా నికి ఇదే అంకితభావం ప్రతిఒక్కరిలోనూ ఉండాలని మోడీ స్పష్టంచేసారు.



## 11 రోజుల దీక్ష విరమించిన ప్రధాని

**అయోధ్య, జనవరి 22:** అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ అనంతరం ప్రధాని మోడీ తన ఉపవాసాన్ని విరమించారు. ఈ క్రతువు కోసం 11 రోజుల నుంచి ఆయన ఉపవాస నియమాలను పాటిస్తున్న విషయం తెలిసిందే. నేడు కార్యక్రమం అనంతరం రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యుడు గోవింద్ దేవ్ గిరి మహారాజ్ ప్రధాని మోడీకి 'చరణామృత్'ను తాగించారు. అనంతరం ప్రత్యేక అనుష్టానం పాటించినందుకు ఆయనను అభినందించారు. తాను 11 రోజులపాటు ప్రత్యేక అనుష్టాం పాటించనున్నట్లు ప్రధాని మోడీ జనవరి 12వ తేదీన ప్రకటించారు. ఈ మేరకు ఆయన యూట్యూబ్ ఛానల్‌లో సందేశాన్ని పోస్టు చేశారు. అయోధ్యలో చారిత్రక ఘట్టానికి సాక్షిగా ఉండటం తన అదృష్టమని పేర్కొన్నారు. రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా 11 రోజులే ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ప్రజల తరఫున ప్రాతినిధ్యం వహించే అదృష్టం దేవుడు నాకిచ్చాడు. దీనిని దృష్టిలో పెట్టుకుని నేటి నుంచి ప్రత్యేక అనుష్టానం పాటిస్తున్నా అని నాడు పేర్కొన్నారు.

ఇందులో భాగంగా కేవలం దుప్పటి మాత్రమే వేసుకుని నేలపైనిద్రించారు. కొబ్బరినీళ్లు మాత్రమే తాగారు. అనుష్టానంలో భాగంగా పాటించే నియమాల మేరకు సూర్యోదయానికి ముందే నిద్ర లేవటం, యోగా, ధ్యానం చేయటం వంటివి ఆచరించారు.



## చలి వాతావరణం వల్ల హాజరుకాని అద్వానీ, జోషి

**అయోధ్య, జనవరి 22:** అయోధ్యలో సోమవారం జరిగే బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నేతలు లాల్‌కృష్ణఅద్వానీ, మురళీ మనోహర్ జోషి హాజరుకావడం లేదంటూ పలు వార్తలు వినిపిస్తున్నాయి. తీవ్రమైన చలి వాతావరణం కారణంగా అద్వాని అయోధ్యకు వెళ్లడం లేదని సమాచారం. పెరుగుతున్నవయస్సు, ఆరోగ్య సంబంధిత సమస్యల దృష్ట్యా ఈ సీనియర్ నేతలిద్దరూ బాలరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడం లేదనే వార్తలు వినిపిస్తున్నాయి.


లాల్‌కృష్ణ అద్వానీ 90వ దశకంలో రామమందిర ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఆయన నేతృత్వంలో 1990లో గుజరాత్‌లోని సోమనాథ్ నుంచి బిజెపి రథయాత్రను ప్రారంభించింది. విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు అలోక్‌కుమార్‌తో పాటు ఇతర ప్రముఖులు స్వయంగా ఎల్‌కె అద్వానీ ఇంటికివెళ్లి, శ్రీరాముని ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానించారు. రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. '96 యేళ్ల వయస్సులో ఉన్న లాల్‌కృష్ణ అద్వానీ, 90 యేళ్ల వయస్సు కలిగిన మురళీమనోహన్ జోషిలను ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానించాం. అయితే వారు వయస్సు, అనారోగ్య కారణాల దృష్ట్యా ఈ కార్యక్రమానికి హాజరు కాలేని స్థితిలో ఉన్నారని' తెలిపారు.

## 500 యేళ్ల కల నెరవేరింది: యోగి ఆదిత్యనాథ్



**అయోధ్య, జనవరి 22:** ఐదు శతాబ్దాలనాటి కల నేడు నెరవేరిందని ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. ఈక్షణంకోసమే 500 ఏళ్లుగా భారతీయులంతా ఎదురుచూసారని,చనేడు దేశమంతా రామనామమే మారుమోగుతోందని అన్నారు. రాంనగరికి వచ్చినవారందరికీ స్వాగతం చెపుతున్నామన్నారు. అన్ని దారులూ రామమందిరానికే దారితీస్తున్నాయన్నారు. ప్రాణప్రతిష్టకు హాజరైనవారి జీవితం ధన్యమైందన్న యోగి మనమంతా త్రేతాయుగంలోకి వచ్చినట్లుందని తెలిపారు. బాలరాముడిరూపాన్ని చెక్కి శిల్పి జీవితం ధన్యమైందని అన్నారు. సోమవారం రోజునప్రతి రామభక్తుడు సంతోషం, గర్వం సంతృప్తితో ఉన్నారని యోగి అన్నారు. తన ఆలయం కోసం సాక్షత్తూ శ్రీరాముడే పోరాడాల్సి వచినచందన్నారు. అనుకున్న చోటే రామాలయం నిర్మించామని తెలిపారు. అయోధ్య భవ్యమందిరంలో దివ్యరామయ్య విగ్రహం అవిష్కృతం అయిందని, వైభవంగా బాలరాముడిప్రాణప్రతిష్ట నేడు చేసుకోగలిగామన్నారు. అభిజిత్‌ముహూర్తంలో రాముడు తొలిదర్శనం ఇచ్చాడని అన్నారు. పసిడి కిరీటం,పట్టువస్త్రం, ముత్యాల కంఠాభరణంతో రాముడిని సుందరంగా అలంకరించారని, రమణీయంగా రామయ్య ప్రతిష్టమహోజ్వల ఘటం పూర్తిచేసుకున్నామన్నారు. అయోధ్య మార్గంలో ఏ అడ్డంకి ఉండదని, ఈనగరం బుల్లెట్ల శబ్దాలతోప్రతిధ్వనించదని, కర్ఫ్యూలు ఉండవని, ఇక్కడ ఇకపై దీపోత్సవం, రామోత్సవాలే కనిపిసానతయని యోగి అన్నారు. రామ్‌లల్లాప్రతిష్టాపనతో ఈ ప్రాంతం రామకీర్తనలతో మారుమోగుతుందన్నారు. 500 ఏళ్ల కల నెరవేరిందని, అనుకున్న చోటనే రామాలయం నిరినమంచామని, బాలరాముడి ప్రాణప్రతిష్ట రామరాజ్యాన్ని సాకారంచేస్తుందనిమోడీ దూరదృష్టి అంకితభావంతోనే ఇదంతా సాధ్యమైందన్నారు. ప్రాణప్రతిష్టకు ముందుసీఎం యోగి ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా తన ఎక్స్ ఖాతాలోకూడా సీఎంయోగి దిగ్విజయ్‌నాథ్‌మహారాజ్, మహంత్ అవేదనయనాథ్‌మహారాజ్‌లకు ఉద్వేగభరితమైన నివాళులు అర్పిస్తున్నానని, జైజైశ్రీరామ్ అని అన్నారు.

## వస్తున్నది ఇక రామరాజ్యమే!: మోహన్ భగవత్



**అయోధ్య,జనవరి 22:** ఆధ్యాత్మికనగరి అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట అనంతరం జరిగిన సభలో ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భగవత్ మాట్లాడుతూ ఇక వస్తున్నది రామరాజ్యమేనని పేర్కొన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ వివాదాలను పక్కనపెట్టి ఐకమత్యంతో ముందుకు కొనసాగాలని అన్నారు. మనలో మనమే దాడులు ప్రతిదాడులు చేసుకోవడం ముగించాలని పిలుపునిచ్చారు. చిన్నచిన్న విషయాలకే దాడులు ప్రతిదాడులు మానుకోవాలన్నారు. బాలరాముడు 500 యేళ్ల తర్వాత తిరిగి తన సొంత ఇటికి వచ్చాడని ఇది భారత్ ఆత్మగౌరవానికి నిదర్శనమని అన్నారు. అయితే ఇన్నాళ్లకూడా ఆయన వివాదాలకారణంగానే ఇన్నాళ్ల మనల్ని వదిలివెళ్లిపోయారన్నారు. అనేకమంది వివాదాలు సృష్టించినా బాలరాముడు సొంత నివాసంలో అడుగుపెట్టాడని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీతో సహా అందరూ ఒక తపస్సులా కృషిచేసి రాముడిని తన సొంత ఇంటికి తీసుకువచ్చారన్నారు. శ్రీరాముడు ప్రతిచోటా ఉన్నాడని, మనలో మనమే సమన్వయం చేసుకోవాలని అన్నారు. అంకితభావం అనేది అందరికీ ముఖ్యమని, ప్రజలు తమ సంపాదనలో కొంత తమవరకు ఉంచుకుని స్వల్పమొత్తం అయినా ధాతృత్వాలకు వెచ్చించాలని కోరారు. మన కోరికలను పునరాలోచించుకోవాలని, నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు ఎలా ఉపశమనం కలిగిస్తున్నాయో అదేవిధంగా సమాజంలో అన్ని వర్గాలప్రజలు మనకు సహోదరులుగానే పరిగణించాలని అన్నారు.



## నిర్మించిన కార్మికులపై పూలజల్లు

### వారిని ప్రశంసించి, సన్మానించిన ప్రధాని మోడీ

**అయోధ్య, జనవరి 22:** అయోధ్య రామమందిర్ ప్రాణప్రతిష్ట కార్యక్రమం అనంతరం ప్రధాని మోడీ ఆలయ నిర్మాణంలో భాగమైన కార్మికులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోడీ కార్మికులపై గులాబీ పూల వర్షం కురిపించారు. బుట్టలో పూలను తీసుకుని కూర్చున్న కార్మికులపై చల్లారు. ఇప్పటి వరకు మీరు దేవుడి ఆశీస్సులు పొందారని, ఇప్పుడు మీరు దేశం మొత్తం ఆశీస్సులు పొందుతున్నారని మోడీ అన్నారు.


అంతకుముందు ప్రధాని నరేంద్ర మోడీ కూడా ప్రాణ ప్రతిష్ఠకు హాజరైన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. శ్రీరాముని పవిత్రోత్సవాన్ని చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. ప్రస్తుతం రామ మందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం మొదటి దశ పనులు పూర్తిచేసి, అనంతరం శంకుస్థాపన చేశారు. దీని తరువాత చాలా పని మిగిలి ఉంది. ఈ మిగిలిపోయిన పనులకు సబంధించి ప్రధాని మోడీ కార్మికులతో మాట్లాడుతూ తమ పనుల్లో వేగం పెంచాలన్నారు. రామమందిర నిర్మాణంలో పెద్ద సంఖ్యలో కార్మికలు పనిచేస్తున్నారని వారు పగలు, రాత్రి అనే తేడా లేకుండా శ్రమిస్తున్నారని వారందరినీ కలుసుకుని వారిని మరింతగా ప్రోత్సహించారన్నారు.

## అయోధ్యలో వెల్లివిరిసిన మత సామరస్యం

### రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠకు ముస్లిం మతపెద్ద



**లక్నో, జనవరి 22:** రామరాజ్యం అంటే అలా ఉండేది.. ఇలా ఉండేది అని పురాణాల్లో చదివి తెలుసుకోవడమే కానీ.. ప్రత్యక్షంగా చూసినవారు లేరు. కానీ, ఇప్పుడు ప్రత్యక్షంగా కనిపిస్తోంది. అవును, అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో మత సామరస్యం వెల్లివిరిసింది. ఏ రాముడి గుడి కోసం అయితే పోరాటం జరిగిందో.. అదేగడ్డపై ఇప్పుడు మతాలన్నీ వెనక్కి వెళ్లి.. మానవత్వం పరిఢవిల్లింది. రామమందిరం ప్రాణప్రతిష్ఠను ముస్లిం మత పెద్దలు స్వాగతిస్తున్నారు. అంతేకాదు.. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొని పులకించిపోయారు. అందుకే దీనిని నవ భారతదేశ ముఖం అని పేర్కొనడం జరుగుతోంది. సోమవారం అయోధ్యలో జరిగిన రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇమామ్ డాక్టర్ ఇమామ్ ఉమర్ అహ్మద్ ఇల్యాసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ సాధువుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇది నవ భారతదేశం ముఖచిత్రం. మన అతిపెద్ద మతం మానవత్వం. మనకు దేశమే ఫస్ట్' అని ఇల్యాసీ పేర్కొన్నారు. కాగా, ఈ విడియోను చూసి సోషల్ మీడియాలో నెటిజన్లు 'నేడు గర్వంగా ఉంది' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ సీన్‌ను చూస్తుంటే నిజంగా రామరాజ్యం ఇలాగే ఉండేదేమో అని పేర్కొంటున్నారు.



## ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు

### నోబెల్ గ్రహీత కైలాశ్ సత్యార్థి

**అయోధ్య, జనవరి 22:** అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ చారిత్రకమైన రోజు అని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి పేర్కొన్నారు. సోమవారం ఆయన అయోధ్యలో జరుగుతున్న కార్యక్రమానికి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ప్రపంచం యుద్ధాలు, హింస నుంచి బయటపడాలి. అలా చేయడమే మన బాధ్యత, ఇదే అయోధనయ సందేశం. ఇది కచ్చితంగా చరిత్రలో నిలిచిపోయే రోజు. రాముడు మానవులకు ఆదర్శం. మనం ఆయన్ను ఆరదిస్తున్నప్పుడు కరుణ, సోదర భావం, న్యాయంతో జీవించడం అనేది మనలో అసలైన సవాలు' అని కైలాస్ సత్యార్థి పేర్కొన్నారు. ప్రాణప్రతిష్ఠ సందర్భంగా రామ జన్మభూమి తీర్థ క్షేత్ర పూజారి ఆచర్య సత్యేంద్ర దాస్ మాట్లాడుతూ రామరాజ్యం మొదలైందని తెలిపారు. సోమవారం ప్రాణప్రతిష్ఠ నుంచి రామరాజ్యం మొదలైంది. అన్ని అసమానతలు తొలగిపోతాయి. ప్రతిఒక్కరూ ప్రేమతో జీవిస్తారు. అయోధ్య నుంచి మొదలై, ఈ మార్పు దేశం మొత్తం వ్యాపిస్తుంది. ప్రతిఒక్కరూ సామరస్యంతో జీవిస్తారు. ప్రతి ఒక్కరికీ రాముడి ఆశీస్సులు ఉంటాయి అని అన్నారు.

## ఈ భూమ్మీద అత్యంత అదృష్టవంతుడిని నేనే

### రామ్‌లల్లా విగ్రహ రూపకర్త యోగిరాజ్



**అయోధ్య, జనవరి 22:** ఈ భూమ్మీద తనకంటే అదృష్టవంతులు ఎవరూ లేరని విగ్రహ రూపకర్త అరుణ్ యోగిరాజ్ అమితానందం వ్యక్తం చేశారు. ఈ మైసూరు శిల్పి తయారుచేసిన విగ్రహాన్ని అయోధ్యలో ప్రాణప్రతిష్ఠకు ఎంపిక చేయగా.. అది ఈ రోజు ఆలయంలో కొలువుదీరింది. 'ఈ క్షణం ఈ భూమ్మీద అత్యంత అదృష్టవంతుడిని నేనే అనే భావన కలుగుతోంది. నా పూర్వీకులు, కుటుంబసభ్యులు, రామ్‌లల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ నాతో ఉంటాయి. ఒక్కోసారి ఇదంతా కలలా అనిపిస్తుంది' అని మీడియా ఎదుట ఆనందంతో ఉబ్బితబ్బియ్యారు. ముగ్గురు శిల్పులు వేర్వేరు శిలలతో రాముడి శిల్పాలను చెక్కగా అందులో ఒక్క విగ్రహాన్ని గర్భగుడి కోసం ఎంపిక చేశారు. అది యోగిరాజ్ చెక్కినది. మిగిలిన వాటిని కూడా ఆలయంలోనే ఇతర ప్రాంతాల్లో ఉంచుతారు. రామ్‌లల్లా అని భక్తులు పిలుచుకునే ఈ చిన్నారి రాముడి విగ్రహాన్ని 51 అంగుళాల ఎత్తుతో (దాదాపు 4.25 అడుగులు) ఆకర్షణీయమైన కృష్ణశిలతో తీర్చిదిద్దారు. శ్రీరామనవమి రోజున సూర్యకిరణాలు రాముడిపై ప్రసరించే విధంగా ఈ విగ్రహం ఎత్తును నిర్ణయించారు. సోమవారం ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా ఈ ప్రాణప్రతిష్ఠ క్రతువు పూర్తయింది.

## న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వీధుల్లో రామ భజనలు



**న్యూయార్క్, జనవరి 22:** అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవ వేళ న్యూయార్క్‌లో ఉన్న ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్ ప్రాంతం రామనామ జపంతో మార్మోగింది. ప్రవాస భారతీయులు మన సంప్రదాయాలు ఉట్టిపడేలా భజనలు, కీర్తనలతో ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించుకుంటున్నారు. కూడలిలోని విద్యుత్ బిల్‌బోర్డుపై రాముడి చిత్రాలను ప్రదర్శించారు. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఇక్కడ లైవ్‌లో ప్రసారం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రవాస భారతీయులు టైమ్స్ స్క్వేర్ ప్రాంతానికి పెద్దఎత్తున చేరుకున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి, శ్రీరాముడి చిత్రాలున్న జెండాలు చేతబూని వేడుకలు చేసుకున్నారు.

మసాచుసెట్స్‌లోని వొర్సెస్టర్ నగర మేయర్ జో పెట్టీ హిందూ సమాజానికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయోధ్య ఆలయంలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ప్రతిష్ఠించారు. మధ్యాహ్నం 12.20 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమై ఒంటి గంటకు ముగిసింది.

ఈ కార్యక్రమంలో దేశ, విదేశాల్లోని అత్యంత ప్రముఖులు, స్వామీజీలు ఏడు వేల మంది పాల్గొన్నారు. రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అయోధ్య సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. బహుళ కోసం వేల మంది పోలీసులను మోహరించింది. ఫ్రాన్స్‌లోని ప్రవాస భారతీయులు సైతం ప్యారిస్‌లో ఉన్న ప్రముఖ పర్యాటక ఈఫిల్ టవర్ వద్దకు చేరి జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ సంబురాలు చేసుకున్నారు.

## నేటినుంచి బాలరాముడి దర్శనం, హారతి వేళలు..

**అయోధ్య, జనవరి22:** కోట్లాది మంది భక్తుల కల సాకారమైఅయోధ్య భవ్యమందిరంలో బాలరాముడు కొలువుదీరాడు. సోమవారం మధ్యాహ్నం దివ్యమైన ముహూర్తంలో అభిజిత్ లగ్నంలో ప్రధాని మోడీ చేతులమీదుగా ప్రాణప్రతిష్ట ఉత్సవం వైభంగా జరిగింది. రాజకీయ, సినీ, క్రీడారంగ ప్రముఖులు, సాధువులు హాజరై ఈ మహోన్నత ఘట్టాన్ని కనులారా వీక్షించారు. అయితే భద్రతా కారణాల దృష్ట్యా ఈ రోజు సామాన్య పౌరులు అయోధ్య ధర్శనానికి రావొద్దని కోరారు. మంగళవారం నుండి బాలరాముడి దర్శన భాగ్యం అందరికీ కలగనుంది. అయోధ్యలో బాలరాముడి దర్శనం, హారతి వేళల వివరాలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తమ వెబ్‌సైట్‌లో వెల్లడించింది. ఆ వివరాలు దర్శనవేళలు: ఉదయం 7 నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు. జాగరణ హారతి: ఉదయం 6.30 గంటలకు. సంధ్యాహారతి : రాత్రి 7.30 గంటలకు. రాముడి దర్శనం చేసుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు లాంటి ఏదో ఒక గుర్తింపు పత్రం తీసుకెళ్లాలి. హారతి కార్యక్రమానికి ఉచితంగానే పాస్ ఇస్తారు. కానీ అవి పరిమితంగా ఉంటాయి. ఆన్‌లైన్‌లో కానీ, ప్రత్యక్షంగా కానీ ఆలయం వద్ద కానీ పాస్ తీసుకున్న వాళ్లకే హారతి సమయంలో అనుమతిస్తారు. పదేళ్లలోపు పిల్లలకు మినహాయింపు ఉంటుంది. బాలరాముడి దర్శనం, హారతి పాస్‌లకు ఆన్‌లైన్ బుకింగ్‌లకు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్లాలలి. మొబైల్ నంబరుతో సైన్ ఇన్ అయి ఒటిపి ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ నమోదు పూర్తవుతుంది. ఒకసారి లాగిన్ అయిన తర్వాత మై ప్రొఫైల్ సెక్షన్‌లోకి వెళ్లి గుర్తింపు వివరాలు, చిరునామా వంటివి ఎంటర్ చేయాలి. ఆ తర్వాత హారతి, దర్శనం టైమ్ స్లాట్లను ఎంచుకుని పాస్ బుక్‌కోసం బుక్ చేసుకోవాలి. ఆలయ ప్రాంగణంలోకి వెళ్లిన తర్వాత కౌంటర్‌లో పాస్‌లు తీసుకుని దర్శనానికి వెళ్లవచ్చు.

## రైల్వే డివిజన్‌ను ప్రగతి పట్టాలపై నడిపిద్దాం

### గుంతకల్లు డిఆర్ఎంగా బాధ్యతలు చేపట్టిన వినీత్ సింగ్



వినీత్ సింగ్‌ను అభినందిస్తున్న మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, జనవరి 22 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌ను, అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేద్దామని గుంతకల్లు నూతన డివిజనల్ రైల్వే మేనేజర్ వినీత్ సింగ్ పేర్కొన్నారు. రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్ 33వ డిఆర్ఎంగా నియమితులైన వినీత్ సింగ్, సోమవారం మనీష్ అగర్వాల్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం న్యూ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో డివిజన్ పరిధి లోని అన్ని విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడుతూ తన రైల్వే సర్వీసు ఈ డివిజన్ నుంచే ప్రారంభమైందని, పెరెంట్ డివిజన్‌కు తాను డిఆర్ఎంగా పని చేసే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. డివిజన్ అభివృద్ధికి, ప్రయాణికులు, సిబ్బంది మౌలిక సదుపాయాల కల్పనకు, రైల్వే బోర్డు నిర్దేశిత లక్ష్య సాధనకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పలువురు వైసీపీ నాయకులు కొత్త డిఆర్ఎం వినీత్ సింగ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి స్థానిక సమస్యలపై చర్చించారు.

## అంగన్‌వాడీ కార్యకర్తల తొలగింపు అమానుషం

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** పేద, బలహీన వర్గాలకు చెందిన అంగన్‌వాడీ ఉద్యోగుల తొలగింపు చర్యలు అమానుషమని, వైకాపా ప్రభుత్వ నిరంకుశ చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ ప్రదేశ్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల తొలగింపు చర్యలను వెంటనే ఆపివేసి అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నదన్నారు. అంగన్వాడీల విషయంలో ప్రభుత్వం నిరంకుశంగా ముందుకెళితే రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఓడించడం ఖాయమని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హెచ్చరిస్తుందన్నారు.

టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు,జనసేన పార్టీ నేత పవన్ కల్యాణ్‌లు అంగన్‌వాడీ కార్యకర్తల తొలిగింపుపై వేర్వేరు ప్రకటనల్లో తీవ్రంగా మండిపడ్డారు.

## కోడికత్తి శ్రీను తల్లి సావిత్రి ఆరోగ్య పరిస్థితిపై నేడు హైకోర్టు విచారణ

**విజయువాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో సీఎం జగన్ విపక్షనేతగా ఉన్నప్పుడు అయిదేళ్ళ కితం ఆయనపై కోడికత్తి హత్యాయత్నం చేసిన శ్రీనివాస్‌ను విడుదల చేయాలని కోరుతూ విజయవాడలో అతని తల్లి, సోదరుడు సుబ్బరాజు మూడు రోజులుగా నిరసన దీక్ష చేస్తున్నారు. ఈ కేసులో సీఎం జగన్ కోర్టుకు హాజరై సాక్ష్యం చెబితే శ్రీనుకు బెయిల్ లభిస్తుందని తల్లి వాదన.

ఈ క్రమంలో ఆమె ఆరోగ్యస్థితి బాగో లేదంటూ, ఆమె విషయంలో వైద్యంతో పాటు, డిమాండ్లు పరిష్కరించాలని న్యాయవాదులు ఏపీ హైకోర్టు పిటిషన్ దాఖలు చేయగా మం గళవారం విచారణ చేయనున్నది.

## వాడవాడల్లో శ్రీరామచంద్రమూర్తికి జేజేలు



శ్రీకాళహస్తిలో ఊరేగింపు జరుపుతున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జనవరి 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని పల్లెలోనూ, పట్టణంలోని వాడ వాడల్లో అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. వాడ వాడల్లో శ్రీరామమందిరాల్లో విశేషంగా పూజలు నిర్వహించారు. భజనలు ఏర్పాటు చేసారు. శ్రీరామనామస్మరణతో పట్టణం మార్మోగింది. ఇక భారతీయ జనతాపార్టీ తరఫున రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్, ఉపాధ్యక్షురాలు కండ్రిగ ఉమ, జిల్లా అధ్యక్షులు బి.చంద్రప్ప వారి సహచరులు మరో వైపు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తీశ్వరాలయ కార్య నిర్వహణాధికారి కె.యస్.రామరావు సారధ్యంలో శోభా యాత్రలో భాగంగా శ్రీరాముని పటాన్ని విగ్రహాలను ఊరేగింపు జరిపారు.

### నగరూరు రాఘువేంద్ర ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**కర్నూలు, జనవరి 22, ప్రభాతవార్త :** అయోధ్యలో బాల రాముడు కొలువుతీరిన మహత్తర సందర్భాన్ని పురస్కరించుకొని జైశ్రీరామ్ అనే నామస్మరణ కర్నూల్ నగరంలో కూడా మారుమోగిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగురూరు రాఘవేంద్ర తెలిపారు. కర్నూలు నగరంలో ఆయన భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు . బళ్లారి చౌరస్తాలో ఉన్న ఆంజనేయ విగ్రహం నుంచి ప్రారంభమైన ర్యాలీ గీతా మందిర వరకు సాగింది.



కర్నూలులో బైక్‌ర్యాలీ దృశ్యం

ఈ సందర్భంగా నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ 500 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ ఫలితంగా అయోధ్యలో శ్రీరామాలయం నిర్మించుకోగలిగామన్నారు. కార్యక్రమంలో భాస్కర్, బాలకృష్ణ, మంజు, గుండా అమర్నాథ్, గిరి, పెసల సుబ్రహ్మణ్యం, ఇల్లూరు రవి, రామంజి, రాజశేఖర్, సతీష్, రంగా, రమేష్, లగిసెట్టి వాసు పాల్గొన్నారు.

## కమనీయం సీతారామచంద్రుల కల్యాణోత్సవం

### దుర్గమ్మ ఆలయంలో ఉత్సవ శోభ



శ్రీ స్వామి అమ్మవార్లను కళ్యాణక్రతువు జరిగే వేదికకు మంగళవాయిద్యాల నడుమ తీసుకొస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 22, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో సీతారామచంద్రస్వామివార్ల కళ్యాణోత్సవం కమనీయంగా జరిగింది. అయోధ్యలో సోమవారం జరిగిన శ్రీ సీతారామచంద్రుల ప్రతిష్టామహోత్సవం సందర్భంగా ఆయన సోదరి అయిన దుర్గమ్మ ఆలయంలో పండుగ శోభ వెల్లివిరిసింది. శతాబ్దాల కల అయిన అయోధ్య రామమందిర నిర్మాణం సాకారమయిన వేళ ఆలయ మంతా భక్తుల సందడితో ఉత్సవ శోభను సంతరించుకుంది.

**అలరించిన ధర్మపథం:** భక్తిభావాన్ని పెంపొందించేలా దుర్గమ్మ ఆలయంలో నిత్యం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా పలువురు కళాకారిణిలు ప్రదర్శించిన నృత్యాలు భక్తులను భక్తి తన్మయత్వంలో ఓలలాడించాయి. శ్రీ నటరాజ నృత్యాలయానికి చెందిన రాయన శ్రీనివాసరావు శిష్యబృందంచే జరిగిన ఈ నత్య ప్రదర్శనల్లో అంజలి, పూజిత, హేమ, రేష్మ, భవ్య, శ్రావణి, లక్ష్మీ చైత్ర, రితిక, వామశ్రీ, మోక్షిత, పూజా, దౌత్య, రేణుక తదితరులు ఆయా కీర్తనలకనుగుణంగా నర్తించిన తీరు భక్తులను అలరించింది.

భక్తులు రు.2కోట్ల 70లక్షల 48వేల, 680లను హుండీలలో సమర్పించు కున్నట్లు ఇఓ కెఎస్ రామా రావు వెల్లడిం చారు. గురువారం ప్రారంభించిన హుండీ లెక్కింపుల్లో మొదటిరోజు ఈ కానుకలు నగదు రూపంలో లభించాయన్నారు. ఇక బంగారం 280 గ్రాములు, వెండి 18 కెజిలు చొప్పున భక్తులు దుర్గమ్మకు కానుకలుగా సమర్పించుకున్నారని ఇఓ పేర్కొన్నారు. ఈ లెక్కింపులలో ఇఓతో పాటు చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ, ఏఇఓలు, దేవదాయ శాఖ ఏసి శాంతి, ఎస్‌పిఎఫ్, ఒన్‌టౌన్ పోలీస్‌సిబ్బంది, భవానీ సేవాదారులు పాల్గొన్నారు.

**దుర్గమ్మకు వెండికానుకల విరాళం:** దుర్గమ్మ ఆలయంలో వినియోగం నిమిత్తం పలువురు భక్తులు గురువారం వెండి కానుకలను సమర్పించుకున్నారు. గుంటూరుకు చెందిన జి నారాయణ తీర్ధ 585 గ్రాముల వెండి బిందెను దేవదాయ శాఖ సహాయ కమీషనర్ శాంతి దా ్వరా దేవస్థానానికి అందజేశారు. అలాగే ఉండ్రాజవరంకు చెందిన కె శ్రీకాంత్ మరియు కుటుంబసభ్యులు 3495 గ్రాముల బరువైన 6 వెండి దిమ్మెలను, వెండి బూందీని ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు దుర్గమ్మదర్శనంతో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించి వేదాశీర్వచనాలు అందజేశారు.

# 2025 అక్టోబర్‌కు మచిలీపట్నం పోర్టు పనులు పూర్తి

### ప్రత్యక్షంగా, పరోక్షంగా 25 వేల మందికి ఉపాధి

### పోర్టు మేనేజింగ్ డైరక్టర్ మేకతోటి దయా సాగర్



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పోర్టు మేనేజింగ్ డైరక్టర్(ఎండీ) మేకతోటి దయా సాగర్

**సచివాలయం, జనవరి22, ప్రభాతవార్త:** మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని పోర్టుమేనేజింగ్ డైరక్టర్(ఎండీ) మేకతోటి దయా సాగర్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మమైన నౌకాశ్రమం బందరులో నిర్మించ తలపెట్టడం సంతోషదాయమన్నారు. నాలుగు బెర్తులతో నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. మొత్తంగా రూ.5,155 వేల కోట్ల నిధులతో మచిలీపట్నం పోర్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. సెకండ్ ఫేస్‌లో మరో 12 బెర్తులు నిర్మాణం చేయాల్సి ఉందని తెలిపారు. ఇప్పటికే సౌత్, నార్త్ బ్రేక్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పోర్టుల నిర్మాణాల ద్వారా ఏడాదికి రూ.10 వేల కోట్ల ఆదాయమే లక్ష్యంగా పోర్టును నిర్మిస్తున్నామన్నారు. రైతుల నుంచి భూసేకరణతో పనిలేకుండానే ప్రభుత్వ భూమిలోనే నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాలు అనుమతులు పొందిన తరువాతే పనులు కొనసాగిస్తున్నట్టు వెల్లడించారు. 35 మిలియన్ టన్నుల కెపాసిటితో పనులు ప్రారంభించామని.. ఇది 116 మిలియన్ టన్నుల కెపాసిటీ వరకు విస్తరించుకునే అవకాశం ఉందన్నారు. ప్రత్యక్శంగా, పరోక్షంగా 25 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రాష్ట్ర ఆర్థిక ప్రతిష్టతకు పోర్టు ఎంతో దోహదపడనుందన్నారు. అత్యంత ఆధునికి సాంకేతికను వాడి ప్రపంచ స్థాయి ఫిషింగ్ హార్బర్లకు ధీటుగా నిర్మిస్తున్నట్టు వివరించారు. 6.5 కి.మీ దూరంలో జాతీయరహదారి, 7.5 కి.మీ దూరంలో రైలు కనెక్టివిటీ చేయడం ద్వారా రవాణా సులభమవుతుందన్నారు. ఈ నిర్మాణం ద్వారా పొరుగు రాష్ట్రాలైన ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ, కర్ణాటకప్రభుత్వాలకు సైతం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. భారతదేశ చరిత్రలో ఒకేసారి 4నౌకాశ్రయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం సీఎంజగన్‌ముందుచూపుకు నిదర్శనం అన్నారు. 2025 అక్టోబర్ నాటికి మచిలీపట్నం పోర్టు నిర్మిస్తామని, దీంతో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహకారంగా ఉండబోతుందని అభిప్రాయపడ్డారు.

## షర్మిల రాకతో కాంగ్రెస్‌లో కదనోత్సాహం

### ఎపిలో పూర్వవైభవం సంతరించుకునేనా?

**కడప, జనవరి 22, ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర పునర్విభజన తర్వాత అట్టడుగు స్థాయిలో పడిపోయిన కాంగ్రెస్ పార్టీలో వైఎస్ఆర్ కుమార్తె షర్మిల చేరికతో ఆ పార్టీలో కదనోత్సాహం నెలకొంది. రాష్ట్ర విభజన తర్వాత స్థబ్దతగా ఉన్న పార్టీ క్యాడర్‌లో జోష్ కనిపిస్తోంది. సోదరుడు జగన్‌మోహన్‌రెడ్డితో విభేధించిన షర్మిల కాంగ్రెస్ గూటికి చేరడంతో ఆ పార్టీ పెద్దలు ఆమెకు పిసిసి బాధ్యతలు అప్పజెప్పారు. పిసిసి చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే అధికార, ప్రతిపక్ష పార్టీలపై షర్మిల నిప్పులు చెరిగింది. ముఖ్యంగా సోదరుడు జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు ఎక్కుపెట్టారు. జగన్ నియంతల వ్యవహరిస్తున్నాడని, అనడంతోపాటు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడంటూ ఆరోపించారు. రాహుల్ గాంధిని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని కేంద్రంలో అధికారంలోకి వస్తే ఎపికి ప్రత్యేక హోదా తీసుకొస్తామని వాఖ్యానించారు. గత ఎన్నికల్లో కా ంగ్రెస్‌కు నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. చాలా చోట్ల నామ మాత్రపు పోటీ ఉండిందనీ, వచ్చే ఎన్నికల్లో ఎపిలోని అన్ని పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులను నిలుపుతామని షర్మిల ప్రకటించిన విషయం తెలిసిందే. షర్మిల ఆంధ్రప్రదేశ్ పిసిపి పగ్గాలు చేపట్టిన వెంటనే కాంగ్రెస్‌లో నిస్తేజంగా ఉన్న పలువురు ముఖ్య నేతలు ఆమె వెంట నడిచేందుకు సిద్ధమయ్యారు. మాజీ పిసిసి చీఫ్ సాకే శైలజనాథ్, మాజీ మంత్రి అహమ్మదుల్లాతో పాటు మరికొంత మంది నాయకులు చురుగ్గా పనిచేసేందుకు సిద్ధమయ్యారు. ముఖ్యంగా వైసిపి పార్టీకి ఎమ్మెల్యే సభ్యత్వానికి రాజీనామ చేసిన ఆళ్ల రామకృష్ణారెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. వైసిపి టికెట్ దక్కని మరి కొంత మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, అలాంటి వారిని తమ వైపు తిప్పుకునేందుకు షర్మిల ప్రయత్నిస్తున్నారు. త్వరలో చేపట్టబోయే జిల్లాల పర్యటనల్లో ఇతర పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వలసులు ఉంటాయని అంచనా వేస్తుంది. ఈ ఏడాది జరిగే పార్లమెంట్, శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ఫలితం వచ్చినప్పటికి 2029 ఎన్నికలే లక్ష్యంగా ఆ పార్టీ పావులు కదుపుతోంది. షర్మిలకు ఎపిలో కెవిపి రామచంద్రరావు, రఘువీరారెడ్డి ఆమెకు వెన్నుదన్నుగా నిలవనున్నారు. తన తండ్రి రాజశేఖర్‌రెడ్డి వారసురాలిగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు జనంలోకి రానుంది. పిసిసి చీఫ్‌తో పాటు కర్నాటక నుండి రాజ్యసభకు షర్మిలను పంపుతారని ఆ పార్టీలో ప్రచారంలో ఉంది.

ముఖ్యంగా సొంత జిల్లా కడప పై ప్రత్యేక దృష్టి సారించి, ఇందులో భాగంగానే వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీతను కాంగ్రెస్ పార్టీలోకి రప్పించనున్నట్లు తెలిసిందే. కడప పార్లమెంట్, పులివెందుల అసెంబ్లీ నుండి షర్మిల పోటీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే షర్మిల వైసిపి ఓట్లకు గండి కొడుతుందా, తెలుగుదేశం పార్టీ ఓట్లను చేల్చనుందా అన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

## దేవస్థానం ఆస్తుల పరిరక్షణకు చర్యలు

### రక్షణ గోడ పనులకు భూమి పూజ

**శ్రీకాళహస్తి,జనవరి 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని ఆస్తులను పరిరక్షించుటకు,భక్తుల సౌకర్యార్థం పలు పనులకు శ్రీకారం చుట్టారు. సోమవారం రాజగోపురానికి పక్కనే గల మూడవ గేటు సమీపంలో దేవస్థానం ఆస్తులు అన్యాక్రాంతానికి గురికాకుండా రక్షణ గోడ పనులకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ కె.యస్.రామారావులు భూమి పూజలు నిర్వహించారు. అలాగే ఇక్కడ జరుగుతున్న భక్తుల సౌకర్యార్థం షెడ్డుల నిర్మాణాలను పరిశీలించారు. రూ.45లక్షలతో షెడ్డు, రూ.28 లక్షలతో రక్షణ గోడ నిర్మిస్తున్నారు. ఈ పనులను ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో కలసి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఓ కె.యస్.రామారావులు పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులతో పాటు ఇంజనీరింగ్ అధికారులు ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఏఇఇలు వేణుగోపాల్, శివకిషోర్, రాజేశ్వరి, సుదర్శనం రెడ్డి, కామేశ్వరరావు తేజు తదితరులు పాల్గొన్నారు.



రూ.28లక్షలతో రక్షణ గోడ,ఫుట్ పాత నిర్మాణానికి భూమి పూజలు చేస్తున్న దృశ్యం

## అంగన్‌వాడీలపై జగన్ పిరికిపంద చర్య: అచ్చెన్నాయుడు



**అమరావతి, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాస్వామ్య పద్ధతిలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ఉక్కుపాదం మోపడం జగన్‌రెడ్డి నిరంకుశ పాలనకు, పెత్తందారీ పోకడలకు పరాకాష్ట అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తన నివాసాన్ని ముట్టిడిస్తారనే భయంతో జగన్‌రెడ్డి అంగన్‌వాడీలు తలపెట్టిన ఛలో విజయవాడను ఆయన అడ్డుకోవటం పిరికి పంద చర్యల అని అభివర్ణించారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం 40 రోజులకుపైగా సమ్మె చేస్తున్నవారిపై ఎస్మాప్రయోగించటం, విధుల నుంచి తొలగించటం, వేతనాల్లో కోత పెట్టటం, అక్రమ అరెస్టులు, నిర్బంధాలు దుర్మార్గం అని పేర్కొన్నారు. జగన్‌రెడ్డి నియంత అనటానికి ఇంతకంటే ఏం నిదర్శనం కావాలి అని ప్రశ్నించారు. సమ్మెకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన తెలుగునాడు అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికర సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీతను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. పోలీసు వ్యానులో ఇష్ట మొచ్చినట్టు తిప్పుతున్నారన్నారు. ఇష్టానుసారంగా వ్యవహరించటానికి రాష్ట్రం జగన్‌రెడ్డి జాగీరా? అని నిలదీశారు.ఒక్కో అంగన్‌వాడీ కార్యకర్త అపరకాళిగా మారి జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని భస్మం చేయటం ఖాయమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## తిరుమల సమాచారం

### త్రేతాయుగపు రాముడే మళ్లీ అయోధ్యకు దిగివచ్చాడు

#### రామాలయం ప్రారంభోత్సవంలో పాల్గొనడం జీవితం ధన్యం: టిటిడి చైర్మన్ కరుణాకర్ రెడ్డి



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** అయోధ్యనగరంలో సోమవారంనాటి ఆధ్యాత్మిక దృశ్యాలు త్రేతాయుగం రాముడే మళ్ళీ దిగివచ్చినట్లుగా అనిపిస్తోందని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అనుభూతి చెందారు. హిందువులందరినీ కూడా ఏకం చేసినట్లుగా రామరాజ్యం తీసుకురావడానికి ఒక గొప్పతాత్విక సందేశాన్నిచ్చినట్లుందని ఆయన పేర్కొన్నారు. మనలో అంతా మానవతా విలువలు నింపి, ప్రపంచాన్ని మళ్ళీ మార్చినట్లు కనిపిస్తోందన్నారు. సమతా భావనతో,సమానత్వపు ఆలోచనలతో మానవాళికి అంతా మంచిజరగాలనే తపన తపస్సు ఇందులో దాగిఉందన్నారు. ఆ దిశగా భవిష్యత్తు ఉంటుందని,అలా సాకారం అవుతుందన్న నమ్మకం నాకు కలిగిందన్నారు. ప్రపంచంలో ఇప్పటివరకు ఇంత సంఘటితమైన శక్తిగా ఒక రూపాన్ని తీసుకున్న అంశం రామాలయమే అనిపిస్తోందన్నారు. పూర్తిచేసుకున్న రామాలయంలో ఈ రోజు మొత్తం భారతదేశంలో ఉన్న రామ భక్తులు, ప్రపంచంలో ఉన్న హిందువులు అంతా ఒక్కటై,రామనామాన్ని జపిస్తూ ,జగమంతా రామ మయం అనే నినాదంతో, జనమంతా మానవత్వపు విలువలతో సమానత్వం అనేది ధ్యేయంగా ఉందన్నారు. అందరికీ మంచి ,శాంతి జరిగేలా రామమందిరం ఒక సంకేతం, సందేశం, తాత్విక ఉద్దేశ్యంగా మారుతుందన్నారు. ఈ శుభసందర్భంలో అయోధ్యకు తరలివచ్చిన హిందువులకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు కూడా లభిస్తాయని లక్ష లడ్డూలు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో నేను టిటిడి ప్రతినిధిగా అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవంలో పాల్గొనడం నా జీవితకాల పుణ్యఫలమన్నారు. నా జీవితం ధన్యమైందన్నారు. ఈ రాముడే త్రేతాయుగపు రాముడని, మళ్ళీ అనేక సంవత్సరాల తరువాత అనేక ఎదురుచూపుల తరువాత ఆయన నేరుగా బాలరాముడై ఇక్కడకు వచ్చి నిలబడినట్లుగా ఉందని జై శ్రీరామ్ నినాదం ఇచ్చారు.



### తిరుమలలో సంపూర్ణవాల్మీకి రామాయణం పారాయణం

**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** మరో పుణ్యక్షేత్రం అయోధ్యనగరంలో ఐదుశతాబ్దాల తరువాత రామమందిరం ప్రారంభోత్సవ వేళ కలియుగవైకుంఠం తిరుమలలోని ధర్మగిరి వేదపాఠశాలలో సోమవారం సంపూర్ణ వాల్మీకి రామాయణం పారాయణం జరిగింది. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12.45గంటల వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీవేంకటేశ్వరస్వామికి, సీతాలక్ష్మణ సమేత రాముడికి, హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలకాండ, అయోధ్య కాండ, అరణ్యకాండ, కిష్కింధకాండ, సుందర కాండ, యుద్ధకాండలు కలిపి 20వేలకు పైగా శ్లోకాలను పారాయణం చేశారు. యాగశాలలో వేదవిద్యార్థులతో ఏడు వేదశాఖల సంపూర్ణ మూలపారాయణం చేపట్టారు. వీటితోబాటు ఆనందనిలయంలో ప్రబంధ, ఆగమ విద్యార్థులతో సీతారామ మంత్రానుసారం, కార్యాలయంలోని హాలులో స్మార్తవిద్యార్థులతో లక్ష్మణ, హనుమ మంత్రానుష్టానం చేశారు. ఈ కార్యక్రమంలో వేదపాఠశాల ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



### తిరుపతి ఆలయాల్లో రంగస్థలి ప్రత్యేక పూజలు

**తిరుపతి,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని హిందువులంతా నిరీక్షిస్తున్న శుభవేళ అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం పురస్కరించుకుని సోమవారం ఉదయం టెంపుల్ సిటీతిరుపతిలోని పలు ఆలయాల్లో రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. తిరుపతిలోని అనేక ఆలయాల్లో రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి, కళాకారులు పొన్నాలజేజిరెడ్డి, అక్కిపల్లి ముని కృష్ణయ్య యాదవ్, తొండమనాటి సుబ్రవణ్యంరెడ్డి, కెఎన్ రాజా, కస్పాపద్మనాభం, దీపక్ యాదవ్ తదితరులు కలసి అయోధ్యలోని రామ మందిరంలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా వైభవంగా జరగడం, ఈ శుభవేళ దేశ వ్యాప్తంగా దీపారాధన కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా తిరుపతి పెద్దకాపు వీధిలో ఉన్న రామ భజనమందిరంలో స్థానిక ఆలయా పాలకమండలి సభ్యులు, మహిళలతో కలసి బిజెపి నాయకులు శ్రీరాముడి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం నేతిదీపాలను వెలిగించి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. 500ఏళ్ళ సుదీర్ఘ పోరాటం తరువాత హిందువుల కల నెరవేరిందని, ఈ శుభవేళ ప్రతి ఇంటా, ఆలయాల్లో దీపాలు వెలిగించి శుభాలు జరగాలని ఆకాంక్షించారు.

### శ్రీవారి సేవలో మంత్రి అంబటి

**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి అంబటిరాంబాబు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. మహాద్వారం వద్ద ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



### అయోధ్యలో రామమందిరం ప్రారంభం ఆనందకరం: మాజీ ఎంపి సుజనా చౌదరి



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోని హిందువులంతా కొన్ని శతాబ్ధాలుగా నిరీక్షిస్తున్న శుభదినం నేడు(సోమవారం)వచ్చిందని, అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం హిందువులందరికీ ఆనందకరమని మాజీ ఎంపి సుజనాచౌదరి అన్నారు. హిందువులను ఏకతాటిపై నడిపించేందుకు ప్రధాని నరేంద్రమోదీ తీసుకున్న మహత్తర నిర్ణయం యావత్ భారతదేశంలోని హిందువులందరూ గర్వించదగిన విషయమన్నారు. దీనివల్లమంచి జరుగుతుందని ఆకాంక్షించారు. సోమవారం ఉదయం ఆయన తిరుమలకు వచ్చి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రామాలయం ప్రారంభోత్సవ వేళ తిరు మలేశుని దర్శనం శుభకరమన్నారు. టిటిడి ఆలయఅధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సనాతన ధార్మిక సదస్సుకు వేగంగా ఏర్పాట్లు: టిటిడి జెఇఓ సదాభార్గవి



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికక్షేత్రం తిరుమలలో ఫిబ్రవరి 3వతేదీ నుండి జరగనున్న సనాతన ధార్మిక సదస్సుకు వేగంగా ఏర్పాట్లు చేయాలని టిటిడి జెఇఓ సదాభార్గవి అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరిలో మూడురోజులపాటు తిరుమలలోని ఆస్థానమండపంలో నిర్వహించనున్న ధార్మిక సదస్సుకు దేశంలో ప్రముఖ మఠాధిపతులు, పీఠాధిపతులను ఆహ్వానించేందుకు ఆహ్వాన పత్రికలు, ధార్మిక కార్యక్రమాలపై బుక్‌లెట్ రూపొందించాలని హిందూ ధర్మప్రచార పరిషత్ అధికారులను ఆదేశించారు. సోమవారం పద్మావతివిశ్రాంతి భవనంలో సదస్సు నిర్వహణకు అవసరమైన పనులు చేపట్టడంపై ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, డిపిపి కార్యదర్శి సోమయాజులు, ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి పిఆర్ ఆనందతీర్థాచార్యులు, కల్యాణం ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటీ ఇఓ గోవిందరాజన్, ఐటి జిఎం సందీప్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెఇఓ సదాభార్గవి మాట్లాడుతూ తిరుమల ఆస్థానమండపంలో ఫిబ్రవరి 3నుండి 5వతేదీ వరకు నిర్వహించనున్న ధార్మిక సదస్సుకు ధర్మప్రచార కార్యక్రమాలపై వీడియో రూపొందించాలని ,లైజన్,నోడల్ అధికారులను నియమించాలన్నారు.



సోమవారం అయోధ్య గర్భాలయంలో బాలరామునికి సాష్టాంగ నమస్కారం చేస్తున్న ప్రధాని మోడీ

# మన రాముడొచ్చాడు

వచ్చాక కూడా దశాబ్దాలపాటు న్యాయపోరాటంచేసామని, ఇన్నేళ్లకు మన స్వప్నం సాకారం అయిందన్నారు. శ్రీరాముడి ఆశీస్సులతో ఈ అద్భుత ఉత్సవంలో పాల్గొనే అవకాశం దక్కిందని, ఈరోజు దేశమంతా దీపావళి జరుపుకుంటున్నదని, ఈరాత్రికి ప్రతి ఇంటా రామజ్యోతి వెలగాలని మోదీ పిలుపునిచ్చారు. భాష ఏదయినా రాముడు అందరికీ ఆరాధ్య దైవం. రాముడు లోకానికి ఆదర్శం అని ఎటూమడే భారతకు విధివిధాన కర్త అని శ్రీరాముడు అనంతకోటికి నిరంతర దైవం అని పేర్కొన్నారు. బానిస సంకెళ్లను తెంచుకున్న కొత్తరాజ్యం నేడు ఆవిర్భవించిందని, ఈ నేల గాలి ప్రతీది రామ దివ్యత్వంతో నిండిపోయిందని ఈ ఘట్టంకోసమే శ్రీరాముడు ఎన్నో శతాబ్దాలపాటు ఓర్పుతో ఎదురుచూశాడన్నారు. రాముడు తప్పక వస్తాడన్న శబరి ఎదురుచూపులు ఫలించాయని, దేవుడినుంచి దేశం, రాముడినుంచి రాజ్యం అన్నదే మన నినాదం అని అన్నారు. త్రేతాయుగంలో రాముడు వచ్చాకే వేలయేళ్లపాటు ఈ దేశాన రవనవంవాన్ని శాసించిందని, రాబోయే వెయ్యేళ్ల తరాలకోసం అత్యద్భుత ఘట్టం ఆవిష్కృతమయిందన్నారు. రామాలయం నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు వచ్చాయని, చివరకు న్యాయమే గెలిచిందని ప్రధాని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థకు రుణపడి ఉంటామని ఈ శుభఘడియలకోసం 11రోజుల దీక్షకూడా వహించానని, రాముడితో అనుబంధం ఉన్న క్షేత్రాలన్నీ సందర్శించానని,ఏపీలోని లేపాక్షి ఆలయం, తమిళనాడులోనిరామేశ్వర ఆలయాన్ని దర్శించుకున్నానన్నారు. సాగర్‌నుంచి సరయూ వరకూ రామనామం జపిం చానని వెల్లడించారు. ఈ క్షణం దేశప్రజల సహనం, పరిపక్వతకు నిదర్శనంగా నిలిచిందని ఇది మన విజయానికే కాదు వినయానికి కూడా సూచికగా నిలిచిందన్నారు. కొందరు వ్యక్తులు మన సమాజ ఆత్మను అర్ధం చేసుకోలేకపోయారని, రామనామం ఈ దేశప్రజల కణకణంలోనే నిండి ఉందని దేశ సంస్కృతి కట్టుబాట్లకు రాముడే మూలమని మోడీపేర్కొన్నారు. ఇది విగ్రహ ప్రాణప్రతిష్ఠ మాత్రమే కాదని, మన విశ్వాసాలకు ప్రాణప్రతిష్ఠ అని అన్నారు. ఆయన ఆదర్శం విలువల క్రమశిక్షణ మనకు శిరోధార్యమన్నారు. రాముడు వివాదంకాదని, సమాధానం అని రాముడు అగ్నికాదని, వెలుగు అని రాముడే భారత్ ఆధారం, ఆయనే భారత్ విధానం, రాముడే నిత్యం ఆయనే నిరంతరం, రాముడే విశ్వం ఆయనే విశ్వాత్మ అనిమోదీ వివరించారు. సియావర్ రామచంద్రకీ జై అన్న నినాదంతో ప్రధానిమోదీ తన ఉద్వేగ భరితమైన ప్రసంగం కొనసాగించారు. శ్రీరామ చంద్రకీజై మనరాము డొచ్చాడు అంటూ ఆకతులు, రామభక్తుల హర్షాతి రేకాల మధ్య ప్రధాని తన ప్రసంగంకొనసాగించారు. ఇకపై రామ్‌లల్లా పామి యానాలో ఉండాల్సిన అవసరం లేదని, దివ్యమం దిరంలో కొలువుదీరారని ప్రధాని ప్రకటించారు. ఎక్కడ రాముడు ఉంటాడో అక్కడే హనుమంతుడు ఉంటాడనిచెప్పారు. సేవ, చింతన భక్తిని హను మంతుడినుంచి ప్రేరణ పొందాలని మోడీసూచి చారు. సరయూనది, అయోధ్యాపురికి నా ప్రణామా లని, నాశరీరం ఇంకా అనుభూతిని ఆస్వాదిస్తోం దని, రాముడు క్షమిస్తాడనినాకు నమ్మకం ఉంద న్నారు. నామనస్సంతా బాలరాముడి రూపంపైనే ఉందని, త్రేతాయుగంలో రాముడు 14 ఏళ్ల వనవాసం చేసాడని, రాముడికోసం 14 ఏళ్లుగాన రపజలు ఎదురుచూసారని,ఈ కలియు గంలో కొన్ని వందల ఏళ్లు రాముడికోసం ఎదురుచూడాల్సి వచ్చిందన్నారు.

# ప్రతి ఇంటా దీపాలే!

## తన నివాసంలో దీపాలు వెలిగించిన మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 22:** అయోధ్యలో రామమందిరంప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రోజున దేశవ్యాప్తంగా ప్రతి కుటుంబంలోను దీపాలు వెలిగించాలని ప్రధానిమోదీ ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ప్రతి ఇంటా దీపాలు వెలిగించారు. ఈవేడుకను పురస్కరించుకుని రాత్రికి ఇళ్లల్లో దీపాలు వెలిగించాలని, దీపావళి పండగలా చేసుకోవాలనిప్రధానమంత్రి మోదీ పిలుపునిచ్చిన సంగతితెలిసిందే. ఈ నరకమంలోనే ఢిల్లీలోని తన నివాసంలో ప్రధానిమోదీ దీపాలు వెలిగించారు. రామ్‌లల్లాచిత్రపటానికి మోదీ స్వయంగా హారతులిచ్చారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను తనఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. దేశవ్యాప్తంగాకూడా ప్రజలు ఆనందోత్సాహాల నడుమ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. సోమవారం మధ్యాహ్నం ప్రధానిమోదీ చేతులమీదుగా రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన సంగతి తెలిసిందే. ఈ పవిత్ర దినం చరిత్రలో నిలిచిపోతుందని, అందుకు గుర్తుగా ప్రతి ఇంటా రామదీపాలను వెలిగించాలని మోదీ పిలుపు నిచ్చారు. ఆయన పిలుపునను అనుసరించే ఉత్తరప్రదేశ్,గుజరాత్, ఢిల్లీ, ఇతర ఉత్తరాదిరాష్ట్రాలతోపాటు దక్షిణాదిలోకూడా ప్రతీ ఇంటా దీపాలను వెలిగించి వేడుక నిర్వహించారు.ప్రత్యేక పూజలు చేసారు.

## అయోధ్యలో అంగరంగ వైభవంగా

# కొలువుదీరిన బాలరాముడు

**అయోధ్య, జనవరి 22:** ఆధ్యాత్మిక నగరి అయోధ్య మొత్తం రామనామంతో మారుమోగింది. ఈ దివ్యక్షణాలకోసం విశ్వమానవాళి ఎదురుచూసిన క్షణాలు స్వయంగా వీక్షించడంతో వారి జన్మధన్యమయిందని భావించారు.దేశ విదేశాల్లో భక్తులందరూ ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన క్షణాలు రావడంతో ఆనంద పరవశులై ఆ దివ్యక్షణాలను వీక్షించారు.పవిత్రకార్యంకోసం ధరిత్రి నలుమూలలా ఎదురుచూసిన మానవాళికి ఆ క్షణాలు ఒక్కసారిగా సాక్షాత్కరించడంతో ఉద్విగ్నభరితం అయ్యారు. ఐదుశతాబ్దాలనాటి కలను నిజంచేస్తూ ఆధ్యాత్మిక పురిలో ఎంతో వైభవంగా నిర్మించిన రామమందిరంలో బాలరాముడు కొలువయ్యాడు. ముందుగా నిర్ణయించిన దివ్యముహూర్తానికే బాలరాముడిప్రాణ ప్రతిష్ఠ జరిగింది. మొత్తం 84 నిమిషాలపాటు సాగిన ఈ పవిత్రకార్యక్రమం ఆసాంతం మోడీ ఎంతో భక్తిప్రపత్తులతో నిర్వహించారు. కాశీనుంచి వచ్చిన ప్రధానాచార్యులతోపాటు అయోధ్య రామమందిర ట్రస్టు ప్రతినిధులనుంచి ఆచార్యుల వేద ప్రవచనాలమధ్య బాలరాముడికళ్లకు కట్టిన పవిత్ర వస్త్రాన్ని తొలగించి ప్రాణప్రతిష్ఠచేసినట్లు ప్రకటించారు. సరిగ్గా అభిజిత్ లగ్నంలో బాలరాముడిప్రాణప్రతిష్ఠ జరిగింది. మధ్యాహ్నం 12 గంటలనుంచే వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలనుప్రారంభించారు. ప్రధానిమోదీ గర్భాలయంలోకి తన వెంట తెచ్చిన పట్టువస్త్రాలు, వెండి ఛత్రాన్ని శ్రీరామచంద్రునికి సమర్పించారు. రామ్‌లల్లా విగ్రహం వద్ద ప్రత్యేక పూజలుచేసారు. స్వామికి మొట్టమొదటి హారతిని ప్రధాని మోడీ స్వయంగా అందించారు. అనుష్ఠా నంతో ఉన్న మోడీ ఎంతో పవిత్రకార్యంగా పట్టువస్త్రాలతో రామాలయంలోకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలరాముడిపాదాలవద్దసాష్టాంగ ప్రణమిల్లారు. అనంతరం విగ్రహంఎదుట సాష్టాంగ నమస్కారం చేసారు. పూజా ఘట్టం లోని ప్రతి అంశాన్ని ప్రధాని ఎంతో పవిత్రంగా భావించి నిర్వర్తించారు. బాలరాముడి ప్రాణప్రతిష్ఠ అనంతరం జరిగిన తొలిదర్శనంతోప్రపంచం పులకించిపోయింది. ఎడమచేతిలో విల్లు, కుడిచేతిలో బాణం స్వర్ణాభరణాలతో, చిరుదరహాసంతో ప్రసన్నవదనుడైన బాలరాముడు ప్రపంచ మానవాళికి దర్శనమిచ్చాడు.

# అంగన్వాడీల ఛలో విజయవాడ ఉద్రిక్తం

సేకరించిన కోటి సంతకాలప్రతులను సీఎం జగన్‌కు ఇవ్వాలనీ తరలిరావాలని అంగన్‌వాడీ సంఘం పిలుపును ఇచ్చింది. ఈ ఆందోళనకు ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూసీ, ,తెలుగుదేశం అంగన్‌వాడీ విభాగం మద్దతుగా నిలిచాయి.ఈ కార్యక్రమాన్ని రెండు విడుతల్లో చేపట్టనున్నట్లు వారు అంతర్గతంగా నిర్ణయం తీసుకున్నారు.,తొలి విడుత కార్యక్రమానికి తరలివచ్చే విజయవాడకు చేరుకునేలా ప్రణాళిక రచించారు,మిగతా జిల్లాల వారు మంగళవారం వచ్చేలా ఏర్పాట్లు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి అనుమతి లేదని ఎన్టీఆర్ విజయవాడ జిల్లా పోలీసు కమిషనర్ కాంతి కుమార్‌తాత ముందుగానే ప్రకటించారు.కొన్ని అసాంఘిక శక్తులు,ఈ ఆందోళనలోకి దూరే అవకాశం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.అయినా అంగన్‌వాడీ కార్యకర్తలు వెనక్కు తగ్గకపోవడంతో పోలీసులు వారిని ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు.వివిధ ప్రాంతాల నుంచి బయలుదేరిన కార్యకర్తలు, ఆయాలను పలు చోట్ల బస్టాండ్ల,రైల్వే స్టేషన్లలో అదుపులోకి తీసుకున్నారు.విశాఖ జిల్లా పెందుర్తి పోలీసు స్టేషన్ పరిధిలో 40మంది అంగన్‌వాడీ కార్యకర్తలను అరెస్ట్ చేసారు.వారు స్టేషన్‌లోనే నిరసనకు దిగారు.నెల్లూరు జిల్లా నుంచి రెండు బస్సుల్లో బయలుదేరిన అంగన్‌వాడీలను కావలి పోలీసులు అడ్డుకున్నారు.బస్సులను కావలి పోలీసు స్టేషన్‌కు తరలించారు.



సోమవారం అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన పలువురు బాలీవుడ్ ప్రముఖులు

# లక్ష కోట్ల పెట్టుబడులు

మిక అభివృద్ధికి అనుగుణంగా పలు విప్లవాత్మకచర్యలు,సంస్కరణలను చేపడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా,విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు..అభివృద్ధి చెందిన పాశ్చాత్యదేశాల్లో కాంప్లియన్స్ నివేదికలు ఇవ్వకపోతే భారీ జరిమానాలు విధిస్తారన్నారు.ఇటు వంటి విధానం మనం తీసుకునే భద్రతా చర్యల్లో ఇది అంతర్భాగం కావాలన్నారు.పారిశ్రామిక ప్రమాదాలు బాధ్యులైన వారి పట్ల అత యంత కఠినంగా వ్యవహరించాలన్నారు.ఎవరైనా ప్రమాదాల్లో మరణిస్తే రూ.50లక్షలు ఇచ్చే విధంగా పారిశ్రామిక భద్రతా చట్టంలో అంతర్భాగంగా రావాలన్నారు.ప్రమాదకర పరిశ్రమల పరిశీలనకు కమిటీలు ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి జగన్ అధికారులకు మార్గదర్శకాలను జారీ చేసారు. పరిశ్రమలో చోటు చేసుకుంటున్న ప్రమాదాల విషయంలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు.ప్రమాదాలకు కారణాలను అన్వేషిం చాలన్నారు.రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలు,ఇండస్ట్రీయల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రీయల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్ణయించాయమన్నారు.. ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్నదానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాలన్నారు.కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు.పరిశ్రమలు దాఖలు చేసే కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలన్నారు.వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నా మన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టాలన్నారు.కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కుడా నిబంధనలు అమలు చేయాల్సి వుందన్నారు.

## విధులకు హాజరుకాని అంగన్వాడీల తొలగింపునకు నోటీసులు

**విజయవాడ,జనవరి22, ప్రభాతవార్తప్రతినిధి:** వేతన పెంపు, ఉద్యోగ భద్రత. తదితర డిమాండ్లతో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగన్‌వాడీలుపై చర్యలకు ఉపక్రమించింది. అంగన్‌వాడీలుపై ఎస్మా చట్టం కింద చేర్చుతూ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం సమ్మె చేస్తున్న వారందరినీ ఉద్యోగంలో నుంచి తొలగించేందుకు సిద్ధమైంది. ఎస్మా చట్టం కింద షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ విధుల్లో చేరకపోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తుంది.11 డిమాండ్లలో 10పరిష్కరించి,మరో డిమాండ్ పరిష్కారానికి గడువు కోరినా అంగన్‌వాడీలు విధుల్లో చేరకపోవడాన్ని ప్రభుత్వం తప్పుపడుతుంది. వారికి విధుల్లో చేరేందుకు 10 రోజులు గడువు ఇస్తూ నోటీసులు జారీ చేసింది.ఆ నోటీసుల గడువు పూర్తికావడంతో ఇప్పటికీ విధుల్లో చేరని అంగన్‌వాడీలుపై తొలగించాలంటూ కలెక్టర్లకు సూచించింది.ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిఅన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ ఆదేశాల మేరకు ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలను విధుల నుంచి తొలగించేందుకు కలెక్టర్లు చర్యలు చేపడుతున్నారు. అంగన్‌వాడీలుకు టర్మినేషన్ లెటర్లు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తీసేసిన అంగన్వాడీల స్థానంలో కొత్త వారిని నియమించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ నెల 25న కొత్త నియామక నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు అధికారి వర్గాల సమాచారం.విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లను విధుల నుంచి తొలగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడీ కేంద్రాలను స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు చేపట్టారు. సమ్మెలో పాల్గొంటూ విధులకు హాజరుకాని కార్యకర్తలు మొత్తం 1444 మంది, ఆయాలు 931 మంది ఉన్నారని పార్వతీపురం మన్యం జిల్లా మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి ఎం.ఎస్.రాణి తెలిపారు. విజయనగరం జిల్లా పరిధిలో 4151 మంది అంగన్వాడీ సిబ్బంది సమ్మెలో పాల్గొనగా. సోమవారం వరకు 503 మంది తిరిగి విధుల్లో చేరారని కలెక్టర్ నాగలక్ష్మి చెప్పారు. ఇప్పటికే విధులకు హాజరుకాని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లను తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె వివరించారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:22/01/24

DAY - SINGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 537162
2nd Prize Rs.7000/- 42090
3rd Prize Rs.3500/-
04557 11205 14496 23168 32409
48863 77548 85780 87605 88464
4th Prize Rs.200/-
0817 1594 4614 5926 6822 7181 7968
8431 8520 8918
5th Prize Rs.100/-
2340 2674 2711 3792 4387 4901 5289
5381 8785 9950
6th Prize Rs.50/-
0005 1148 2250 3650 5029 6341 8506
0034 1187 2300 3798 5165 6709 8875
0045 1217 2337 3960 5387 6767 9092
0126 1526 2387 4107 5563 6853 9399
0259 1528 2552 4290 5564 7012 9460
0263 1572 2613 4299 5601 7137 9479
0395 1742 2614 4302 5725 7209 9680
0560 1759 2872 4403 5732 7389 9710
0734 1790 3004 4461 5733 7415 9808
0823 1869 3279 4597 5779 7420 9857
0828 1878 3361 4755 5887 7752
0842 1899 3381 4829 5904 8027
0979 1929 3571 4834 6008 8064
1093 1963 3626 4893 6046 8237
1133 2038 3634 4898 6155 8451

DAY - KUIL SERIES Dr No:223
1st Prize Rs.100000/- 873746
2nd Prize Rs.7000/- 06045
3rd Prize Rs.3500/-
12609 26653 29241 54452 58793
63379 71709 88153 92701 98203
4th Prize Rs.200/-
0708 0879 1581 2105 3337 6981 7527
7676 8627 9816
5th Prize Rs.100/-
0758 1250 3925 4658 4794 6480 6830
7213 8362 8888
6th Prize Rs.50/-
0031 1604 3138 4491 6084 7742 9158
0171 1659 3189 4550 6424 7775 9313
0204 1661 3328 4570 6440 7810 9337
0294 1665 3334 4601 6444 7930 9431
0417 1711 3550 4693 6552 8126 9444
0481 1801 3573 4778 6578 8375 9635
0648 1922 3698 4789 6763 8454 9761
0690 1983 3710 4839 6771 8462 9763
0789 2077 3726 4844 6940 8467 9929
0915 2126 3779 4869 6997 8566 9947
0981 2248 3922 5302 7068 8576
1021 2261 3950 5371 7361 8596
1323 2709 4034 5548 7538 8597
1439 2746 4272 5598 7681 8843
1576 2998 4466 5640 7686 9020

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:22/01/24

DAY - ROSA SERIES Dr No:223
1st Prize Rs.100000/- 189881
2nd Prize Rs.7000/- 22290
3rd Prize Rs.3500/-
08201 29107 32449 34399 43657
49694 62726 72324 72533 95986
4th Prize Rs.200/-
1237 1866 2991 3410 4251 5823 5870
5940 7654 9445
5th Prize Rs.100/-
1220 2714 4852 5050 5375 6803 6812
6862 7276 8573
6th Prize Rs.50/-
0022 0712 2918 4681 5836 6938 9073
0032 0831 3057 4858 5964 7100 9420
0065 0856 3183 4889 6038 7213 9475
0069 0913 3269 4914 6182 7692 9477
0114 1007 3462 4997 6227 7997 9516
0130 1066 3514 5085 6263 7999 9700
0197 1247 3639 5130 6296 8140 9742
0203 1439 3692 5224 6396 8235 9786
0258 1537 3762 5225 6403 8466 9946
0296 1582 3880 5296 6421 8625 9962
0341 1650 3959 5347 6435 8727
0351 1871 3974 5420 6504 8773
0390 1985 4001 5565 6510 8947
0466 2264 4452 5660 6628 8986
0601 2543 4461 5667 6670 9055

DAY - DEAR SERIES Dr No:223
1st Prize Rs.100000/- 345829
2nd Prize Rs.7000/- 65553
3rd Prize Rs.3500/-
08992 19853 23680 28974 35296
38904 40763 48493 68352 91965
4th Prize Rs.200/-
0419 3994 4470 4530 5362 5879 7010
7195 7236 9830
5th Prize Rs.100/-
1210 1792 3065 4256 4902 5499 7071
7371 7538 9708
6th Prize Rs.50/-
0044 1359 2662 4253 5781 7114 9107
0151 1409 2681 4406 6091 7260 9234
0153 1453 2998 4577 6166 7511 9441
0186 1511 3079 4701 6211 7603 9557
0229 1608 3161 4703 6305 7692 9602
0410 1665 3241 4874 6507 7721 9610
0425 1710 3254 4983 6522 7826 9847
0580 1880 3271 5082 6622 7894 9911
0690 1895 3309 5134 6663 7937 9963
0713 1948 3344 5157 6750 8303 9983
0923 2355 3381 5266 6784 8350
1009 2408 3684 5273 6803 8375
1124 2415 3983 5332 6833 8741
1188 2489 4155 5723 6864 8744
1328 2541 4238 5764 6913 8834

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:22/01/24

DAY - THANGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 722213
2nd Prize Rs.7000/- 21891
3rd Prize Rs.3500/-
03159 09391 15067 25219 32309
34020 41784 48407 54773 74188
4th Prize Rs.200/-
0432 1213 2996 4943 6060 6319 7013
7480 8269 9125
5th Prize Rs.100/-
0231 4437 5085 5958 6594 7925 8276
8449 9358 9525
6th Prize Rs.50/-
0017 1270 2651 3681 6670 7866 8631
0023 1367 2688 3748 6789 7893 8658
0044 1448 2745 4114 6942 7907 8794
0167 1503 2795 4171 7063 7991 9093
0265 1581 2916 4358 7207 8014 9169
0282 1618 2933 4543 7288 8046 9480
0298 1627 2945 5063 7434 8103 9528
0370 1886 3118 5151 7446 8126 9624
0423 2245 3143 5223 7484 8129 9920
0451 2380 3197 5624 7511 8143 9953
0495 2391 3367 5739 7582 8158
0625 2490 3375 5815 7621 8397
0762 2579 3385 5986 7724 8472
1036 2599 3593 6159 7751 8558
1234 2645 3653 6437 7787 8568

DAY - VAIRAM SERIES Dr No:82
1st Prize Rs.50000/- 292364
2nd Prize Rs.7000/- 17055
3rd Prize Rs.3500/-
08519 23301 30596 35284 37955
39177 53231 60196 65321 99425
4th Prize Rs.200/-
0211 2103 2613 3841 6263 7113 7411
8226 8709 9137
5th Prize Rs.100/-
0380 1859 4493 5763 7068 7109 8084
9251 9573 9727
6th Prize Rs.50/-
0082 1691 3328 4838 6126 7933 9241
0226 1787 3544 4887 6264 8073 9378
0460 1897 3600 4988 6302 8142 9406
0512 1918 3614 5041 6308 8168 9575
0562 1964 3675 5201 6312 8250 9615
0720 2029 3790 5247 6429 8433 9902
0928 2053 3800 5353 6477 8474 9927
1013 2152 3810 5366 6579 8503 9944
1038 2311 4022 5402 6621 8600 9957
1041 2588 4046 5443 6677 8708 9967
1045 2759 4323 5523 6996 8751
1154 2832 4771 5819 7566 8812
1295 2988 4805 5861 7655 8902
1574 3037 4808 6031 7658 8973
1622 3215 4827 6038 7742 9050

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:22/01/24

DAY - NALLANERAM SERIES Dr No:223
1st Prize Rs.50000/- 921141
2nd Prize Rs.7000/- 92135
3rd Prize Rs.3500/-
16049 41025 42564 42664 48863
56945 68207 73029 86248 96786
4th Prize Rs.200/-
1744 2119 4553 6013 7305 7662 8202
8483 8511 9075
5th Prize Rs.100/-
0282 1984 2200 2932 2941 4278 6886
7040 7321 8719
6th Prize Rs.50/-
0005 1110 2840 4475 6512 8122 9162
0108 1256 3335 4653 6527 8254 9209
0174 1295 3413 4731 6698 8301 9583
0175 1342 3439 4747 6780 8302 9609
0332 1452 3443 5070 6921 8358 9634
0364 1479 3591 5090 7093 8445 9636
0455 1850 3706 5201 7269 8526 9726
0527 1858 3938 5303 7338 8663 9739
0585 2066 4096 5359 7417 8798 9857
0593 2152 4131 5434 7476 8861 9869
0780 2184 4252 5581 7520 8882
0844 2509 4306 5732 7680 8968
0909 2602 4400 5872 7818 8979
0915 2678 4401 6110 7901 8990
1090 2693 4470 6125 8061 9038

DAY - MANI SERIES Dr No:82
1st Prize Rs.50000/- 454348
2nd Prize Rs.7000/- 48249
3rd Prize Rs.3500/-
10685 45667 53958 57326 63656
66818 68792 88124 93623 93718
4th Prize Rs.200/-
0262 0859 1578 3835 4842 5070 6308
7360 7991 8173
5th Prize Rs.100/-
0603 1164 1792 2587 3884 5132 5288
6837 7973 9188
6th Prize Rs.50/-
0747 1711 2781 4299 5549 7176 9231
0978 1727 2894 4469 5695 7189 9280
1029 1783 2974 4495 5834 7313 9297
1040 1821 3447 4577 5863 7356 9300
1104 1989 3514 4634 6007 7809 9411
1148 2016 3594 4829 6397 7816 9611
1204 2079 3618 4939 6426 7912 9661
1235 2178 3692 4989 6439 7919 9685
1248 2411 3703 5027 6493 8148 9980
1251 2463 3819 5140 6688 8297 9995
1336 2503 3834 5168 6861 8555
1356 2624 4002 5220 6931 8850
1437 2647 4028 5222 6951 8901
1529 2669 4030 5412 7039 8955
1681 2737 4152 5528 7047 9120

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:22/01/24

DAY - KUMARAN SERIES Dr No:223
1st Prize Rs.50000/- 658112
2nd Prize Rs.7000/- 33579
3rd Prize Rs.3500/-
12446 15455 17856 31153 31203
45196 54175 54593 56377 89379
4th Prize Rs.200/-
2084 2546 3625 5314 6481 7559 7684
7868 9396 9424
5th Prize Rs.100/-
0550 0972 1795 4955 5291 6925 7409
8912 9976 9990
6th Prize Rs.50/-
0032 1216 2893 4104 5599 7202 8753
0152 1253 2995 4437 5800 7254 8789
0303 1887 3020 4441 5814 7271 8963
0348 1979 3024 4445 5831 7456 9036
0376 2162 3140 4614 5874 7553 9084
0385 2252 3245 4698 5942 7594 9094
0386 2405 3479 4733 5945 7728 9116
0536 2456 3483 4834 6024 8010 9120
0726 2486 3543 4850 6053 8199 9602
0822 2512 3617 4884 6132 8218 9991
0843 2605 3688 4908 6442 8274
0910 2767 3707 5162 6484 8327
1096 2783 3727 5167 6730 8466
1127 2790 4026 5189 6737 8537
1184 2795 4075 5213 6881 8708

DAY - VISHNU SERIES Dr No:223
1st Prize Rs.50000/- 836308
2nd Prize Rs.7000/- 56832
3rd Prize Rs.3500/-
00209 02684 11867 19859 29620
51719 58966 63673 68715 97876
4th Prize Rs.200/-
1562 4202 4344 4710 5122 5931 7713
7933 9121 9987
5th Prize Rs.100/-
1037 4540 4649 5550 6574 7503 8418
9330 9976 9989
6th Prize Rs.50/-
0061 2382 3671 4831 5863 7253 9045
0229 2472 3682 5036 5867 7327 9244
0269 2546 3727 5068 5952 7478 9320
0564 2639 3745 5105 6200 7573 9450
0691 2667 3751 5261 6206 7625 9503
0800 2743 3945 5276 6588 7681 9701
1200 2793 4060 5351 6615 7792 9737
1207 2825 4098 5386 6670 7936 9779
1263 2875 4153 5407 6720 8048 9794
1431 3260 4266 5450 6738 8294 9841
1541 3374 4325 5473 6761 8439
1832 3504 4352 5547 6852 8444
1999 3514 4571 5668 6907 8815
2170 3594 4728 5775 6959 8892
2374 3598 4769 5822 7235 9038

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:22/01/24

DAY - SWARNALAXMI SERIES Dr No:223
1st Prize Rs.50000/- 514706
2nd Prize Rs.7000/- 36939
3rd Prize Rs.3500/-
25285 25561 36243 36540 47503
58554 69408 71609 82379 93671
4th Prize Rs.200/-
1909 2552 2785 2932 3488 5385 5497
6161 6938 9387
5th Prize Rs.100/-
0779 0878 1060 3398 3493 4847 5233
5564 5857 5968
6th Prize Rs.50/-
0138 1727 3005 4119 5569 7620 8979
0159 1728 3007 4127 5622 7699 8990
0284 1818 3096 4208 5624 7713 9002
0285 1824 3177 4263 5672 7787 9154
0427 1879 3239 4352 6003 7797 9224
0582 2086 3253 4437 6022 7936 9395
0612 2107 3343 4640 6245 7942 9509
0726 2149 3672 4678 6559 8133 9905
0910 2510 3712 4755 6878 8230 9971
1196 2577 3713 4831 6899 8232 9995
1213 2617 3851 4987 6980 8266
1285 2670 3905 5123 7099 8367
1309 2844 3965 5226 7101 8631
1414 2945 4054 5319 7244 8966
1451 2970 4098 5557 7599 8973

DAY - LION SERIES Dr No:82
1st Prize Rs.50000/- 946779
2nd Prize Rs.7000/- 68987
3rd Prize Rs.3500/-
13333 13582 24769 35376 46183
57527 68243 79913 81524 92900
4th Prize Rs.200/-
0727 3709 4855 5310 5339 5890 6991
9060 9390 9997
5th Prize Rs.100/-
0398 3516 3946 5068 5471 7421 7922
8002 8333 8373
6th Prize Rs.50/-
0119 1827 2877 4784 5958 7272 8883
0165 1890 2960 4816 5975 7278 8973
0214 1893 3165 4946 6021 7368 8975
0240 1901 3278 5024 6283 7372 9181
0296 1970 3478 5035 6423 7403 9208
0298 2001 3523 5183 6477 7537 9308
0669 2080 3590 5208 6755 7710 9587
0688 2114 3860 5245 6811 7903 9649
1053 2115 4050 5256 6887 7917 9721
1059 2171 4090 5365 6972 8028 9872
1322 2238 4220 5401 7047 8142
1458 2359 4370 5606 7078 8173
1504 2503 4400 5629 7092 8216
1752 2604 4659 5858 7166 8227
1770 2719 4747 5917 7241 8842

# షర్మిల రాష్ట్రవ్యాప్త పర్యటన

ఈ నెల 26న ఏలూరు.ఎన్టీఆర్,కృష్ణా,27న గుంటూరు,పల్నాడు,28న బాపట్ల,ప్రకాశం, నెల్లూరు,తిరుపతి 29న చిత్తూరు,అన్నమయ్య,శ్రీ పత్యసాయి,30న అనంతపురం,కర్నూల్,31న నంద్యాల,కడప జిల్లాల్లో పర్యటిస్తారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆమె నిత్యం పార్టీ నేతలతో పలు సమావేశాలు నిర్వహించాల్సి ఉంది. అంతేకాదు ఏఐసీసీ నేతలు విజయవాడ నగరానికి వచ్చి పలు సభలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నారు. ఆమె ఏఐసీసీ, పీసీసీ నేతల పరిధిలో ఉండాల్సిన అవసరం ఉంది. దీంతో అతి త్వరలోనే ఆమె విజయవాడకు మకాం మార్చనున్నారు. పార్టీ నుంచి వీడిన వారిని తిరిగి పార్టీలోకి రప్పించటం. పార్టీ ఓట్ బ్యాంకు పెంచటం షర్మిల లక్ష్యంగా కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించింది. అందులో భాగంగా సీట్లు దక్కని ఇతర పార్టీల్లోని నేతలను తమ వైపు తిప్పుకొనేందుకు ఏపీ కాంగ్రెస్ నెతలు ప్రయత్నాలు ప్రారంభించారు. ఎన్నికల మేనిఫెస్టోను సిద్ధం చేసేందుకు ఎంఎం పల్లంరాజు నేతృత్వంలోని ఏపీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ, మధుసూదన్ మిస్త్రీ నేతృత్వంలోని అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల స్క్రీనింగ్ కమిటీ త్వరలో సమావేశమైరానున్న ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ఖరారు చేయనుంది. ఈ క్రమంలోనే షర్మిల పార్టీ అభ్యర్థుల కోసం ఎన్నికల ప్రచారంలో ప్రసంగించాల్సి ఉంటుంది. ఈ సమయంలోనే షర్మిల ఇక ప్రజల మధ్యకు వెళ్లాలని నిర్ణయించారు. పాదయాత్రకు సమయం లేకపోవటంతో బస్సు యాత్ర ద్వారా ఇచ్ఛాపురం నుంచి ఇడుపుల పాయ వరకు కొనసాగించాలని భావస్తున్నట్లు సమాచారం. సిద్ధం అవుతున్నారు.

# పెరిగిన ఓటర్లు

లయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 2023లో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు రాష్ట్రంలో పర్యటించారు.ఆ సమయంలో రెండు ప్రధాన సమస్యలు వారి దృష్టికి వచ్చాయి.తప్పుడు చిరునామాలు,అడ్రస్ లేకుండా ఒకే ఇంటోన్ల 10మందికి మించి ఓటర్లు ఉండటం ,ఇలా అనేక సమస్యలు వారి దృష్టికి వచ్చాయి.చిరునామా లేకుండా 2,51లక్షల మంది ఉన్నట్లు గుర్తించామన్నారు.10కంటే ఎక్కువ ఓటర్లు కలిగిన 1.51లక్షల ఇళ్ళను తనిఖీ చేపి 25లక్షల మంది ఓటర్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. కొన్ని చోట్ల ఒకే చిరునామాతో 700మందికిపైగా ఉన్నారన్నారు.ఈ సమస్యను 98 మే సరిచేసామన్నారు.కొన్ని సాంకేతిక కారణాలతో పూర్తి స్థాయిలో సవరణ చేయలేపోయామన్నారు.14లక్షల ఓటర్లుకు సంబంధించి రాజకీయ పార్టీలు ఫిర్యాదులు ఇచ్చాయి,. వాటిని పరిశీలించి 5.6లక్షల ఓట్లు తొలిగించామన్నారు.కొందరు దురుద్దేశపూర్వకంగా ఫారం-6,ఫారం-7 నమోదు చేసారు.అలాంటి వారిపై 70 కేసులు నమోదు చేసామన్నారు.కొత్త దరఖాస్తులపైనా సమీక్ష చేస్తామన్నారు.80ఏళ్ళ వయసు పైబడిన వారి ఇళ్ళకు వెళ్ళి ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ తరహా ఓటర్లు రాష్ట్రంలో 4.70లక్షల మంది ఉన్నారన్నారు. ఓటర్లు జాబితాల్లో ఫిర్యాదలు అభ్యంతరాలపై సీఈవో కార్యాలయంలో ప్రత్యేకసెల్ ఏర్పాటు చేసామన్నారు.ఇక ఓటరు తుది జాబితాను అన్ని పంచాయతీ కార్యాలయాల్ల అందుబాటులో ఉంచుతామని మీనా తెలిపారు.అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఎన్నికల సంఘం పబ్లిష్ చేసింది. నియోజకవర్గాల వారిగా పీడీఎఫ్ ఫైళ్ళను ఈసీ అప్‌లోడ్ చేసింది. గత ఏడాది అక్టోబర్ 27న విడుదలైన ముసాయిదా జాబితాపై అనేక విమర్శలు వెల్లువెత్తాయి. జీరో డోర్ నెంబర్‌తో ఓట్లు, డూప్లికేట్ ఓట్లపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని తుది ఓటర్ జాబితాలో మరిన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. తుది జాబితాలో కూడా తప్పులు దొర్లితే అధికారులపై ఎలాంటి చర్యలు ఉంటాయో అని ఆందోళన నెలకొంది. తిరుపతి ఉప ఎన్నికల్లో ఓటరు గుర్తింపు కార్డులను డౌన్లోడ్ చేసి నకిలీ కార్డ్‌లు సృష్టించడంపై ఈసీ సీరియస్ అయిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి ఇప్పటికే ఓ ఐఏఎస్ అధికారితో పాటు, మరికొంత మంది అధికారులను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా ఇచ్చింది. ఇటీవల ఏపీలో పర్యటించిన కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ ఈ రోజు ఎన్నికల తుదిజాబితాను విడుదల చేస్తామని తెలిపారు.అంతేకాకుండా వివిధంశాలపై అధికార,విపక్షాల నాయకుల విమర్శలు,ఆరోపణలు,సూచనలను అనుసరించి జాబితా రూపకల్పన ఉంటుందని తెలిపారు.ఓటర్లు జాబితా రూపకల్పనలో అవకతవకలకు పాల్పడ్డారనే అభియోగాలపై ప్రాథమిక ఆధారాలు ఉండటంతో కొందరు అధికారులను సస్పెండ్ చేసారు.తాజాగా జాబితా విడుదల కావడంతో ఎవ్వరిపై ఎటువంటి చర్యలుంటాయనే దిశలో అధికారుల్లో ఆందోళన ఉందంటున్నారు.

**ఎన్నికల సన్నద్ధతపై ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష**

రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన సౌకర్యాలు, సిబ్బంది ఖాళీల భర్తీ, బదిలీలు తదితర అంశాలపై సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా, స్పెషల్ సిఎస్ రజత్ భార్గవఅదనపు డిజిపి శాంతి భద్రతలు ఎస్ బాగ్చి సిఆర్డిఏ కమిషనర్ వివేక్ యాదవ్, సెబ్ డైరెక్టర్ ఎం రవిప్రకాశ్, అదనపు సిఒఓ కోటేశ్వరరావు, సిసిఎల్ఏ జెఎస్‌లు ప్రభాకర్ రెడ్డి నిషాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**తేది:** 23-01-2024,మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి రా. 8:40, ఆరుద్ర పూర్తి
వ: 01:53 - 03:35, దు1: 09:04 - 09:49
దు2: రా. 11:10 - 12:01
శుభసమయం ఉ.7:30 - 8:15,
రాహుకాలం - మ. 3:00 - 4:30 వరకు

## వారఫలం

**మేషం** :ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. వాహన సౌఖ్యం పొందుతారు

**వృషభ:** రాజకీయ రంగంలోని వారికి అనుకూలం. కొనుగోళ్లను సాగిస్తారు.

**మిథునం** : క్రీడాకారులు మంచి ఫలితాలను సాధించగలుగుతారు. దీక్షా కార్యక్రమాలు చేపడతారు.

**కర్కాటకం** : మీ అభిప్రాయాలతో పెద్దలు కూడా ఏకీభవిస్తారు. అవకాశాలు కలిసి వస్తాయి.

**సింహం** : సొంత నిర్ణయాలను తీసుకుంటారు.కుటుంబ సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.

**కన్య:** వినోద కార్యక్రమాలకు, విలాసాలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు.

**తుల** : నూతన రంగంలోని వారి తోటి పరిచయాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** శుభవార్తా శ్రవణం చేస్తారు. సలహాలు, సూచనలు ఇచ్చేవారు అధికంగా వుంటారు.

**ధనుస్సు:** స్వార్థ ప్రపంచాన్ని చూసి నివ్వెరపోతారు. పార్ట్ టైం జాబ్సుర్స్ ను సంపాదించుకోగలుగుతారు.

**మకరం** : రచనా వ్యాసంగాలను సాగిస్తారు. గృహాలంకరణలకు ప్రాముఖ్యతనిస్తారు.

**కుంభం** : శ్రేయోలాభిషులతో కలిసి చర్చలను సాగిస్తారు.ఆహార నియమాలను పాటించడంమంచిది.

**మీనం** : అనాలోచిత నిర్ణయాలను తీసుకుంటారు. తొందరపాటు దుడుకుతనం కలిగి ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోటి, హైదరాబాద్





సోమవారం అయోధ్యలో శ్రీబాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖ సెలబ్రిటీలు








# అనాథ పిల్లల కోసం 'గుంటూరు కారం' స్పెషల్ స్క్రీనింగ్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు కుమార్తె సితార అందరి మనసులు గెలుచుకునే గొప్ప పనిచేసింది.. చీర్స్ ఫౌండేషన్‌లోని అనాథ పిల్లల కోసం , సంక్రాంతి కానుకగా విడుదలైన తన తండ్రి తాజా చిత్రం గుంటూరుకారం.. ప్రత్యేక ప్రదర్శనను నిర్వహించింది.. మహేష్‌బాబు ఫౌండేషన్ సహకారంతో ఎంఎంబి సినిమాస్‌లో ఈ కార్యక్రమం జరిగింది.. చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పసి హృదయాలకు సినిమాటిక్ ట్రీట్ అందిస్తూ ఎంఎబి సినిమాస్‌లో అద్భుత సాయంత్రం ఆవిష్కృత




మైంది. పిల్లలతోపాటు వారి సంరక్షకులు కూడ మహేష్ బాబు నటించిన ఈచిత్రం ప్రత్యేక ప్రదర్శనకు హాజరయ్యారు. సితార ఘట్టమనేని తన సహజసిద్ధమైన ఆకర్షణతో పిల్లలందరూ ప్రత్యేకంగా భావించేలా , సినిమా వేడులో భాగమయ్యేలా అద్భుతంగా హోస్ట్‌చేసింది..

# 'నటరత్నాలు' ట్రైలర్ రిలీజ్

ఇనయన సుల్తానా,సుదర్శన్‌రెడ్డి, రంగస్థలం మహేష్, తాగుబోతు రమేష్ కీలకపాత్రల్లో నటించిన చిత్రం నటరత్నాలు. ప్రముఖ డైరెక్టర్లు కూడ ఈసినిమాలో యాక్టర్లుగా యాక్ట్ చేశారు. చందనా ప్రొడక్షన్స్ సమర్పణలో ఎవరెస్ట్‌ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన నటరత్నాలు. క్రైం, కామెడీ థ్రిల్లింగ్ నేపథ్యంలో దర్శకుడు శివనాగు తెరకెక్కించిన చిత్రమిది.. ఈసినిమాకు సంబంధించిన ట్రైలర్ లాంచ్



ఈవెంట్ చాలా ఘనంగా జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ టి.ప్రసన్న కుమార్, దర్శకుడు కెఎస్‌రవికుమార్ చౌదరి, దర్శకుడు సముద్ర, డిఎన్‌రావు, రామ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నిర్మాత చంటి యలమాటి, దర్శకుడు కెఎస్ రవికుమార్ తదితరులు మాట్లాడారు.

# 'బూట్ కట్ బాలరాజు' ఆకట్టుకుంటుంది

బిగ్‌బాస్ ఫేం సోహెల్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రంబూట్ కట్ బాలరాజు.. శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిలిమ్స్ , కథ వేరుంటాది బ్యానర్లపై ఎండి పాషా నిర్మిస్తున్నారు.. బూట్ కట్ బాలరాజు మేఘ లేఖ, సునీల్, సిరిహన్మంత్, ఇంద్రజ, ఇతర పాత్రల్లో నటిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం పాటలు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. బూట్‌కట్ బాలరాజు



ఫిబ్రవరి 2న విడుదలకానుంది.. ఈనేపథ్యంలో మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు. హీరో సోహైల్ మాట్లాడుతూ, విజయ్‌గారు లాంటివారు వచ్చి సపోర్ట్ చేయం చాలా ఆనందంగా ఉందన్నారు.. హీరో వెంకటేష్‌గారికి ఈసినిమా గురించి మెసేజ్ చేశానని, ఆల్‌ది బెస్ట్ చెబుతూ మెసేజ్‌పెట్టారన్నారు. అంత పెద్ద హీరో నాకు రిప్లై ఇవ్వటం చాలా నమ్మకాన్ని ధైర్యానిన ఇచ్చిందన్నారు.. అందరి సపోర్ట్ కావాలన్నారు. కార్యక్రమంలో హీరో శివాజీ, హీరో శివబాలాజీ, హీరో బాలాదిత్య, నిర్మాత బెక్కం వేణుగోపాల్, దర్శకుడు శ్రీకోనేటి, సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో తదితరులుమాట్లాడారు.

# సంచలనం సృష్టిస్తున్న 'ఏఆర్ఎం' ఫస్ట్‌లుక్

వరుస హిట్‌లతో దూసుకుపోతున్న టోవినో థామస్ తన తాజా పాన్ ఇండియా ఫాంటసీ చిత్రం ఎఆర్‌ఎంతో అలరించబోతున్నారు.. నూతన దర్శకుడ జీతిన్ లాల్ దర్శకత్వం వహిసునతన్న



ఈచిత్రాన్ని మ్యాజిక్ ఫ్రేమ్స్ యుజిఎం మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై టిస్టిన్ స్టీఫెన్, డాక్టర్ జకారియా థామస్ నిర్మిస్తునానరు. పూర్తిగా 3డీలో రూపొందిన ఏఆర్ఎం మలయాళ సినిమా చరిత్రలో అత్యంత భారీ బడ్జెట్ చిత్రాల్లోఒకటి... టోవినో థామస్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వస్తోంది... మూడు యుగాల కథ, ఎఆర్ఎం టోవినో థీమస్‌ను 3 విభిన్న పాత్రలు, మణియన్, అజయన్, కుంజికేలుగా ప్రజెంట్ చేస్తోంది. ఈచిత్రంలో కృతిశెట్టి, ఐశ్వర్య రాజేష్,. సురభి లక్ష్మి, వంటి భారీ తారాగణం ఉంది. థీమస్ సంగీతం అందించారు.

# డిఫరెంట్ మిస్టీరియస్ సస్పెన్స్ థ్రిల్లర్ 'ఇంటి నెం.13' రిలీజ్ డేట్

హారర్ చిత్రాల్లో ఒకొత్త ట్రెండ్‌ను క్రియేట్ చేసిన చిత్రంకాలింగ్ బెల్.. ఈచిత్రం విజయం సాధించి దర్శకుడు పన్నా రాయల్‌కు మంచి పేరు తెచ్చింది. అదే స్ఫూర్తితో చేసిన రెండో సినిమా రాక్షసి.. కూడ మంచి విజయాన్ని అందుకుంది.. ఇపుడు మూడో సినిమాగా పన్నా రాయల్ రూపొందించిన మరో హారర్ అండ్ మిస్టీరియస్ సస్పెన్స్‌థ్రిల్లర్ ఇంటి నెం13.. ప్రేక్షకుల ముందుకు



రాబోతోంది.. రీగల్ ఫిలిం ప్రొడక్షన్స్ పతాకంపై డాక్టర్ బర్కతుల్లా సమర్పణల హేసన్ పాషా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌లో ఉండే ఈ సినిమాను హాలీవుడ్ టెక్నీషియన్లతో రూపొందించటం విశేషం.. ఈసినిమాఫస్ట్‌లుక్, టీజర్, ట్రైలర్ విడుదలై ఆడియెన్స్‌లో సినిమాపై క్యూరియాసిటీని పెంచింది.. ఈ మధ్యకాంలో చక్కటి హారర్ చిత్రాలు రాలేదు.. దాన్నిభర్తీచేస్తూ ఇపుడు ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. కార్యక్రమంలో దర్శకుడు పన్నారాయల్ మాట్లాడుతూ, ప్రేక్షకులకుడిఫరెంట్ ఎక్స్‌పీరియన్ ఇచ్చేలా ఉంటుందన్నారు. నిర్మాత ఖర్చుకు వెనుకాడకుండా నిర్మించారని అన్నారు. నిర్మాత హేసన్ పాషా మాట్లాడుతూ టీం అంతా కష్టపడి పనిచేశారని పేర్కొంటూ ఈచిత్రం మంచి గుర్తింపుతెచ్చుకుంటుందనే నమ్మకంతో ఉన్నామన్నారు.

# 'కెప్టెన్ మిల్లర్' అందరినీ అలరిస్తుంది...

తమిళనాట భారీ విజయాన్ని సొంతంచేసుకున్న ధనుష్ కెప్టెన్ మిల్లర్.. జనవరి 26న తెలుగులో విడుదల కానుంది.. సత్య జ్యోతి ఫిలింస్ నిర్మించిన ఈచిత్రాన్ని ఏషియన్ సినిమాస్ , సురేష్ ప్రొడక్షన్స్ తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాయి.. ఈనేపథ్యంలోదర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ కెప్టెన్ మిల్లర్ విశేషాలను తెలిపారు.ఆయన మాటల్లోనే.. కెప్టెన్ మిల్లర్ గురించిన ఆలోచన 10 ఏళ్ల క్రితం వచ్చింది.. బ్రిటీష్ ఆర్మీలో భారతీయ సైనికుడిపై సినిమా తీయాలనేది నా ఆలోచన. స్క్రిప్ట్‌పై పనిచేయటం ప్రారంభించాను.. ఇలా కెప్టెన్ మిల్లర్ ప్రారంభమైంది.. స్క్రిప్టును పూర్తి చేసిన తర్వాత, కెప్టెన్‌మిల్లర్ పాత్రకు న్యాయం చేయటానికి ధనుష్ సరిగ్గా సరిపోతారని భావించాను. ఆయన్ని సంప్రదించాము.. ధనుష్‌గారికి చాలా నచ్చింది.. కెప్టెన్ మిల్లర్‌గా అద్భుతమైన నటన కనబరిచారు.. ధనుష్ అద్భుతమైన నటుడు, సూపర్‌స్టార్.. అతను ఎలాంటి పాత్రనైనా చేయగలడు.. అతనితో పనిచేయటం అద్భుతమైన అనుభవం.. ఈ జర్నీలోఆయన నుంచి చాలా నేర్చుకున్నాను. అతని నుంచి నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. ఇది చాలా ఎమోషనల్ కథచిత్రంలో 40శాతం మాత్రమే యాక్షన్ ఉంది.. మిగిలినది పాత్రయొక్క ప్రయాణం గురించి ప్యూర్ డ్రామా.. ప్రేక్షకులు పాత్రలకు, కథకుచాలా బాగా రిలేట్ అవుతారు.. ఈచిత్రం ఒక సమిష్టి తారాగణాన్ని కలిగి ఉంది.. ప్రతియాక్టర్ మిల్లర్ కథలో సంక్లిష్టంగా అల్లిన అద్భుతమైన నటనను ప్రదర్శిస్తారు. ప్రేక్షకులు అద్భుతమైన పెర్ఫామెన్స్‌లను చూడబోతున్నారు. ప్రతి ఒక్కరూ తమ పాత్రల్లో ఒదిగిపోయారు.. మేం మొదట్లో ఒకరిద్దరు తమిళ నటులను అనుకున్నాం. కానీ కుదరలేదు.. తర్వాత శివ రాజ్‌కుమార్‌ను సంప్రదించం.. చిత్రంలో ఆయన నటన ఓం.. ముఖ్యంగా ఉపేంద్ర కొలాబరేషన్‌లో



చేసిన ఐకానిక్ స్టయిల్‌ను గుర్తు చేస్తుంది... ఆయన లుక్ పాత్రకు సరిగ్గా సరిపోతుంది.. సినిమాలో శివన్న స్క్రీన్ ప్రజెన్స్ అద్భుతంగా ఉంటుంది.. తన పాత్ర నేపథ్యం ప్రేక్షకులకు ఒక థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. శివన్న, ధనుష్ మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయి.. సందీప్ కిషన్ నాకు మంచి స్నేహితుడు.. ఆయన నాకు 12 ఏళ్లుగా తెలుసు. అతనితో 2012లో సినిమా చేయాలనుకున్నాను కానీ.. అది కార్యరూపం దాల్చలేదు.. నేను సందీప్‌తో టచ్‌లో ఉంటాను.. ఈ పాత్రకు తను సరిగ్గా సరిపోతాడని అనుకు న్నాను.. అతన్నిఅడిగినపుడు వెంటనే ఒకే చెపల్పాడు.. సందీప్ అద్భుతమైన నటుడు.. ప్రియాకం అరుల్ మోహన్ చాలా ప్రొఫెషనల్ నటి.. మొదల్లో రెండు రోజులు ఇలాంటి పాత్రలో చేయటం తనకి కష్టమైనా తర్వాత అలవాటు పడింది.. నా చిత్రంలో మహిళా పాత్రలు తమ పాత్రలతో ప్రేక్షకులను ఆశ్చర్యపరచాలని, ఎల్లప్పుడూ కోరుకుంటున్నాను.. ప్రియాంక ఇంతకు ముందు ఇలాంటి పాత్రలు చేయలేదు. వెల్మతి పాత్రకు ఆమె పర్ఫెక్ట్ . ఈసినిమా మాకు బిగ్ ఛాలెంజ్... ఎందుకంటే మేం స్టూడియోలో ఒక్క సన్నివేశాన్ని కూడ చిత్రీకరించలేదు.. అంతా లైవ్ లొకేషన్స్‌లోషూట్ చేశాం.. కాబట్టి..30, 40 వాతావరణాన్ని రిక్రియేట్ చేయటం చాలా పెద్దసవాలు.. మా ఆర్ట్ డైరెక్టర్ రామలింగం దాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు.. కెప్టెన్ మిల్లర్ స్వేచ్ఛ, ఆత్మగౌరవం గురించి కథ. సినిమా ఇతివృత్తం చాలా యూనివర్సల్‌గా ఉంటుంది... ఇది ప్రతిఒక్కరికీ ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులకు నచ్చుతుంది.

# అభినవ్ గోమఠం హీరోగా ..


ఈనగరానికి ఏమైంది.. మీకు మాత్రమే చెబుతా... సేవ్ టైగర్‌చిత్రాల్లోకమెడియన్‌గా పాపులారిటీ సంపాదించుకుని, తనకంటూ ఓమార్క్‌ను క్రియేట్ చేసుకున్న నటుడు అభినవ్ గోమఠం... తాజాగా 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా' టైటిల్‌తో అభినవ్ హీరోగా ఓ చిత్రం రూపొందుతోంది. వైశాలి రాజ్ హీరోయిన్.. కాసుల క్రియేటివ్ వర్క్స్ పతాకంపై తిరుపతిరావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల, ఆరెమ్‌రెడ్డి, ప్రశాంత్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. పొలిమేర2 చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసి, మంచి అభిరుచి గల నిర్మాతగా పేరొందిన నిర్మాత, పంపిణీదారుడు వంశీ నందిపాటి



ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు. అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ రోజే మా సినిమా లోగోను ఆవిష్కరించటం చాలా ఆనందంగా ఉందన్నారు. అన్ని భావోద్వేగాల మేళవింపుతో లవ్, కామెడీ, ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని తెలిపారు. కొత్తదనంతో కూడిన ఈచిత్రం తప్పకుండా అలరిస్తుందనే నమ్మకం ఉందన్నారు.. ఫిబ్రవరి ద్వితీయార్థంలో చిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు.

# బాలరాముని ఆశీస్సులతో 'అరి' ఫస్ట్‌లుక్

ఆర్వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, తిమ్మప్ప నాయుడు పురిమెట్ల , శేషు మారంరెడ్డి నిర్మిస్తున్న ఈసినిమా అరి... వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్ , సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లోనటిస్తున్నారు. దర్శకుడు జయశంకర్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అరి సినిమా నుంచి సోమవారం ఓముఖ్య పాత్రలో నటించిన పూర్య పురిమెట్ల క్యారెక్టర్‌ను ఇంట్రడ్యూస్ చేశారు.. ఆయన క్యారెక్టర్ ఫస్ట్‌లుక్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తూ ఆకట్టుకుంటోంది.. అరి సినిమా అన్నికార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది.. ఈ మూవీలో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ భాగస్వామి కానుంది.. త్వరలో ఈచిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.



# 'అనంత'లో విధుల్లో చేరిన అంగన్‌వాడీలు

## అధికారుల వద్ద జాయినింగ్ రిపోర్టులు

## ప్రభుత్వ ఒత్తిడితో తలొగ్గిన వర్కర్లు

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లాలోని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ ఆందోళనను విరమించి సోమవారం విధుల్లో చేరారు. అనంతపురం జిల్లాలో 2,265 మంది అంగన్‌వాడీ వర్కర్లకు గాను 21వ తేది నాటికి 391 మంది విధుల్లోకి చేరారు. సోమవారం ఒక్కరోజే 18,062 మంది విధుల్లోకి చేరినట్లు ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి ధృవీకరించారు. అంగన్‌వాడీ వర్కర్లు 2,253 మంది విదుల్లో చేరారని, 12 మంది మెడికల్ లీవ్‌లు, ఇతర కారణాలతో చేరలేదు. అదే విధంగా అంగన్‌వాడీ హెల్పర్లలో 2,027 మందికిగాను 21వ తేది నాటికి 360 మంది ఉద్యోగాల్లో చేరారు. 22వ తేది ఒక్కరోజే 1647 మంది విధుల్లో చేరారు. మొత్తం 2,007 మంది అంగన్‌వాడీ వర్కర్లు విధుల్లో చేరారని ఇంకా 20 మంది మెడికల్ లీవ్‌లు, ఇతర కారణాలతో విధుల్లోకి చేరలేదని ఐసిడిఎస్ పిడి బిఎన్.శ్రీదేవి దృవీకరించారు. గత 42 రోజులుగా తమ డిమాండ్ల కోసం అంగన్‌వాడీ ఉద్యోగులు పెద్ద ఎత్తున వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేశారు. మండలాల నుంచి జిల్లా స్థాయి వరకు ఉధృతంగా ఆందోళనలు కొనసాగించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఈ మేరకు జీతాలతోపాటు కొన్ని సౌకర్యాలను కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు శాంతి యుత పద్ధతుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ఉద్యోగ, కార్మిక సంఘాలతోపాటు రాజకీయ పార్టీలు కూడా ఈ కార్యక్రమాలకు మద్దతు ఇచ్చాయి. అంగన్‌వాడీ వర్కర్లు , హెల్పర్లు, తమ విధుల్లోకి చేరకపోవడంతో రాష్ట్రప్రభుత్వం ఎస్మా ప్రకటించింది. అయినప్పటికీ తమ ఆందోళన కొనసాగించారు. ఈ నేపథ్యంలో సోమవారం లోగా విధుల్లోకి చేరకపోతే వారి స్థానంలో కొత్తవారిని తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వం జిల్లా స్థాయి అధికారులకు ఆదేశాలను జారీ చేయడంతో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు జిల్లావ్యాప్తంగా సోమవారం తమ ఆందోళనలను విరమించుకుని ఉద్యోగాల్లోకి చేరడం గమనార్హం. అంగన్‌వాడీ ఉద్యోగులు విధుల్లోకి చేరిననేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన రీతిలో స్పందించి వారికి కావాల్సిన న్యాయమైన డిమాండ్లను అమలు చేసే దిశలో ముందడుగు వేయాల్సినఅవసరంఎంతైనా ఉంది.



# సనాతన ధర్మ విశిష్టతను చాటిన క్షణాలివి

## భారతీయులందరికీ భావోద్వేగ సమయం: పవన్ కల్యాణ్

**అమరావతి, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** అయోధ్య రామ మందిర ప్రారంభం, ఆలయంలో శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం కోసం ఆదివారమే జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ అయోధ్య చేరుకున్నారు.. శ్రీరాముడు జన్మించిన పుణ్యస్థలిలో అడుగుపెట్టగానే, ఆధ్యాత్మి అనుభూతికి లోనయ్యారు. జగదబి రాముడిని అక్కున్నచేర్చుకున్న అయోధ్యాపురిని తిలకిస్తూ, ఆ ప్రాంత విశిష్టతలను తెలుసుకున్నారు. శ్రీరా నామ జపంతో మార్మోగుతుండగా, శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో సోమవారం పాల్గొనాననరు.. రామ మందిరం దగ్గర సెల్ఫీ తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్‌చేశారు. ఈసందర్భంగా జాతీయ మీడియాతో పవన్ మాట్లాడారు.. అయోధ్య రామ మందిరం నిర్మాణం కోసం భరతజాతి కొన్ని శతాబ్దాల పాటు వేచి చూసిందన్నారు. నేటి కార్యక్రమ సమయం ఓ ఉద్వేగ క్షణం అని అన్నారు. కొన్ని తరాలు ఆశగా ఎదురుచూసిన ఘడియలివి అని పేర్కొన్నారు. నిజంగా ఇది భారతీయులందరికీ భావోద్వేగ సమయం అన్నారు.. ఈ మహా ఘట్టాన్ని కనులారా చూస్తుంటే అనుకోకుండానే నా కళ్లు ఆనందంతో చెమర్చాయని తెలిపారు. ఈ అపూర్వ, చారిత్రక క్రతువులో పాల్పంచుకోవటం అదృష్టంగా భావిస్తున్నానని తెలపిఆరు.. అయోధ్యలోని శ్రీ బాల రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం భారతీయుల ఐక్యత, జాతి సంకల్పాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పాయన్నారు. భారతీయుల్లో అణువణువునా నిండిఉన్న సనాతన ధర్మ, గొప్పదనాన్ని మనం ఎల్లలుదాటి చూపించగలిగామన్నారు.. ఉత్తరాది నుంచి తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి ఎంతో భక్తిభావంతో వస్తారని, ఇపుడు దక్షిణాది నుంచి శ్రీ రాముడి దర్శనభాగ్యం కోసం అయోధ్యకు వస్తార న్నారు. ఇది భారతీయుల సమైక్యతను మరింత పెంచుతుందన్నారు. అయోధ్య నగరం దేశంలోని ఓ విశిష్ట ప్రాంతంగా గుర్తింపు పొందుతుంది' అంటూ పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు.

# అనంతలో మహిళా ఓటర్లే అధికం

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆయా జిల్లా కలెక్టర్లు ఓటర్ల జాబితాలను సోమవారం ప్రకటించారు. నియోజకవర్గాల వారీగా మహిళా ఓటర్లు పురుష ఓటర్లు పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఓటర్ల జాబితాలు కూడా పూర్తి అయ్యాయి. అనంతపురం జిల్లాలో శాసనసభ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితా ఈ క్రింది విధంగా ఉంది. అనంతపురం శాసనసభ స్థానంలో 2,78,475 ఓటర్లు ఉండగా, పురుష ఓటర్లు 1,36,761 మంది, 1,41,679 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. థర్డ్ జెండర్లు 35 మంది ఉన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో 2,60,859 ఓటర్లు ఉండగా 1,29,090 మంది పురుష ఓటర్లు 1,31,736 మంది మహిళ ఓటర్లు ఉన్నారు, 33 మంది థర్డ్ జెండర్స్ ఉన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో 2,22,723 మంది ఓటర్లు ఉండగా పురుష 1,09,905 మంది, 1,12,788 మంది మహిళా ఓ టర్లుకాగా 30 మంది థర్డ్ జెండర్స్ ఉన్నారు. గుంతకల్లు స్థానంలో 2,67,036 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,31,304, మహిళా ఓటర్లు 1,35,656 మంది కాగా థర్డ్ జెండర్స్ 76 మంది ఉన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో 2,44,075 మందిఓటర్లు ఉండగా పురుషులు 1,21,499మంది, మహిళా ఓటర్లు 1,22,552 మంది కాగా థర్డ్ జెండర్స్ 24 మంది ఉన్నారు. శింగనమల స్థానంలో 2,45,625 మంది ఉండగా పురుషులు 1,22,341 మంది, మహిళా ఓటర్లు 1,23,257 మంది కాగా థర్డ్ జెండర్స్ 27 మంది ఉన్నారు. కళ్యాణదుర్గం స్థానంలో 2,27,437 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,13,195 మంది, మహిళా ఓ టర్లు 1,14,236 మంది కాగా థర్డ్ జెండర్స్ 7 మంది ఉన్నారు. రాప్తాడు స్థానంలో 2,48,313 మంది ఉండగా పురుషులు 1,24,081 మంది పురుష ఓటర్లు, 1,24,219 మంది మహిళ ఓ టర్లు ఉండగా 13మంది థర్డ్‌జెండర్స్ ఉన్నారు.

ఇదే విధంగా శ్రీ సత్యసాయి జిల్లాలో సోమవారం జిల్లా కలెక్టర్ విడుదల చేసిన ఓటర్ల తుది జాబితా ఈ క్రింది విధంగా నియోజకవర్గం ఉంది. 1391628 మంది ఓ టర్లు ఉండగా అందులో మడకశిర ఎస్సీ నియోజకవర్గంలో 106242 మంది పురుషులు, 104831 మంది మహిళలు, 1 మంది థర్డ్ జెండర్ వెరసి 21,1074, మిందూపురం నియోజకవర్గంలో 12,3974 మంది పురుషులు, 122471 మహిళలు, 18 మంది థర్డ్ జెండర్ వెరసి, 246,463 మంది పెనుకొండ నియోజకవర్గంలోని పురుషులు 1,17,310 ఉండగా మహిళలు 11,6369, థర్డ్ జెండర్ 3 వెరసి మొత్తం 23,3682, పుట్టపర్తి నియోజకవర్గంలోని పురుషులు 10,4092 ఉండగా మహిళలు 105970, థర్డ్ జెండర్లు 14 వెరసి మొత్తం 210076. ధర్మవరం నియోజకవర్గంలోని పురుషులు 119086, మహిళలు 120451 ఉండగా థర్డ్ జెండర్లు 20 వెరసి మొత్తం 2,39557, కదిరి నియోజకవర్గంలోని పురుషులు 1,23,742, మహిళలు 12702, థర్డ్ జెండర్లు 7 వెరసి మొత్తం 250776 మందిఓటర్లు ఉన్నారు.

# అంగన్‌వాడీల రాష్ట్ర బంద్‌కు టిడిపి మద్దతు: అచ్చెన్నాయుడు

**అమరావతి, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీలపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఈనెల 24న రాష్ట్ర అంగన్‌వాడీ కార్యకర్తల పిలుపునిచ్చిన బంద్‌కు తెదేపా పూర్తి మద్ధతిస్తుందని తెదేపా జాతీయ పధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు.

అంగన్‌వాడీలపై ఉక్కుపాదం మోపటం దుర్మార్గం అని అన్నారు.. ప్రశ్నిస్తే దమన కాండకు పాల్పడుతారా? అని ప్రశ్నించారు.. మాట తప్పటంలో, మడమ తిప్పటంలో ఇప్పటికేఈ ఎవరికీ సాధ్యంకాని రికార్డులను నెలకొల్పిన సిఎం జగన్,., అంగన్‌వా డీలను కూడ నిలువునా ముంచేశార్నారు. వైకాపా ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీలకు తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచాతామని జగన్ హామీ నిచ్చారన్నారు. న్యాయబద్ధమైన డిమాండ్‌లను పరిష్కరించకపోగా విధుల్లో చేరని వారిని ఉద్యోగాల్లో నుంచి తొలగిస్తారా? అని ప్రశ్నించారు.

ఇంతటి దుర్మార్గమైన చర్య ఎక్కడైనా ఉందన్నారు. అంగన్‌వాడీలకు న్యాయం జరిగే దాకా అంగన్‌వాడీలకు అండగా తెదేపా పోరాటం చేస్తూనే ఉంటుందనాననరు. అంగన్‌వా డీలను తొలగిస్తూ ఇచ్చిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. వారి న్యాయపరమైన డిమాండన్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.

# స్వయంశక్తి సంఘాల మహిళలకు ప్రభుత్వం శుభవార్త

## వైఎస్సార్ ఆసరా పథకం లబ్దిదారుల ఖాతాల్లో సొమ్ము జమ చేయనున్న సిఎం జగన్

**విజయవాడ,జనవరి 22,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో స్వయంశక్తి సంఘాల(డ్వాక్రా)మహిళలకు సీఎం జగన్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ నెల 23న అనంతపురం జిల్లా ఉఉరవకొండలో వైఎస్సార్ ఆసరా పథకం నిధులను ఏపీ సిఎం జగన్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. 2019 ఏప్రిల్ 11వ తేదీ నాటికి రాష్ట్రంలో 78,94,169 మంది పొదుపుమహిళలపేరిట బ్యాంకుల్లో రూ.25,570. 80కోట్ల అప్పు ఉండగా, అందులో ఇప్పటికి మూడు విడతల్లో రూ.19,17.97 కోట్లు ప్రభుత్వం ఆయా మహిళలకు చెల్లించింది. మిగిలిన రూ.6.394.83 కోట్ల మొత్తాన్ని 78 లక్షల మంది ఖాతాల్లో జమ చేస్తారు. ఆఖరి నాలుగో విడతగా మంగళవారం నుంచి నేరుగా వారికే చెల్లించబోతోంది.ఈ వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా పొదుపు సంఘాల



మహిళలు తీసుకున్న రుణాలను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది. 2019 ఏప్రిల్ 11 వరకు మహిళలు తీసుకున్న రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి వారికి 4 దశల్లో చెల్లిస్తుంది. వైఎస్సార్ ఆసరా పథకం అర్హుల పేర్లను ఇప్పటికే గ్రామ,వార్డు సచివాలయాల్లో ఉంచారు. ఒకవేళ ఏవైనా అనుమానాలుంటే హెల్ప్‌లైన్ నెంబర్. 0863-2347302, ఇమెయిల్ ఐడి-సపోర్‌మెప్మా ఎట్ దిరేట్ ఆఫ్ ఎపిమెప్మా.జిఒవి.ఇన్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపింది. వైఎస్సార్ ఆసరా పథకంలో నాలుగు విడతల్లో నేరుగా అందచేయ డంతో పాటుగా ఆ డబ్బులను మహిళలు దేనికైనా ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించింది. దీనికి తోడు అదనంగా పెద్దఎత్తున బ్యాంకులు రుణాలిచ్చేందుకు ముందుకు రావడంతో రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో గత 56 నెలల కాలంలో వ్యాపారాలు బాగా పెరిగాయి. పేద కుటుంబాల్లో టర్నోవర్ పెరిగింది. దీంతో గ్రామాల్లో రూ.వందకు నెలకు రూ.2 లేదా రూ.3 వడ్డీ వ్యాపారాలు క్రమంగా తగ్గిపోతున్నాయి.రాష్ట్రం లోని గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం 89.29 లక్షల మంది మహిళలు పొదుపు సంఘాల్లో సభ్యులుగా కొనసాగుతుండగా వారిలో సగానికి పైగా అంటే 54 శాతం మంది మహిళల నెల వారీ సరాసరి స్థిర ఆదాయం రూ.5 వేలకు పైనే అదనంగా పెరిగింది. అంటే ఏడాదికి రూ.60 వేలకు పైబడి అదనపు ఆదాయం చేకూరుతోంది. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాలను రాష్ట్ర ప్రభుత్వం తిరిగిచెల్లిస్తుంది. ధరఖాస్తుదారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నివాసిగా ఉండాలి. నివాస రుజువు పత్రం,పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో ఉండాలి. ఒకవేళ అర్హత ఉండి కూడ అకౌంట్‌లో డబ్బులు జమకాకపోతే అధికారులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# అనంతలో ముగిసిన మిల్లెట్స్ మేళా

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా మినుము సాగును ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ మినుము విత్తనాలను రైతులకు అందిస్తున్నా రైతుల నుంచి తగిన స్పందన లేదని జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు ఉమా మహేశ్వరమ్మ తెలిపారు. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎగ్జిబిషన్‌గ్రౌండ్‌లో సోమవారం జరిగిన మూడు రోజుల మిల్లెట్స్ మేళా-అనంత చిరుధాన్యాల పండుగ-2024 ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్రప్రభుత్వం పిడిఎస్ ద్వారా పంపిణీ చేయాల్సిన మినుముల కొరత ఉందన్నారు. మొత్తం దిగుబడి, ఉత్పాదకతను మెరుగుపర్చడానికి మిల్లెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడానికి రైతులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారన్నారు. మిరపకాయలు, పత్తి, వేరుశనగ వంటి వాణిజ్య పంటలలో కూడా ఇన్‌పుట్‌ను కూడా కోల్పోకుండా రైతులు కొంత ఆదాయాన్ని పొందేందుకు వీలుగా అన్ని విధాలుగా మినుములను పండించడాన్ని ప్రోత్సహించాలని నేను అన్ని ఎన్‌జివోలకు సలహా ఇస్తున్నానన్ని ఉమా మహేశ్వరమ్మ పేర్కొన్నారు. గ్రామస్థాయిలో చిన్న ప్రైమరీ, సెకండరీ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి అనేక ప్రభుత్వ రాయితీలు అందుబాటులో ఉన్నాయి. రూ.1.25 లక్షల సబ్సిడి మొత్తం అందించడబడుతుంది. అధిక డిమాండ్ ఉన్న రాగి, జొన్న, లేదా కొర్రల ధరల అమ్మకాలను పెంచడానికి ఇటువంటి యంత్రాలను కొనుగోలు చేయవచ్చు. ప్రనాసెస్ చేయవచ్చు అని జెడి చెప్పారు. పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలను ఉద్దేశించి కెవికె రెడ్డిపల్లి హోం సైన్స్ స్పెషలిస్ట్ సుధారాణి మాట్లాడుతూ.. ఈ రోజుల్లో పిల్లలు, యువత ఫాస్ట్ ఫుట్ వైపు ఆకర్షితులవుతున్నారు. కానీ తల్లిదండ్రులుగా మనం వారి అలవాట్లను నెమ్మదిగా మార్చుకోవచ్చు. వారి ఆహారంలో మిల్లెట్లను పరిచయం చేయవచ్చు అని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పలు ప్రోత్సాహకాలను జిల్లా ఉధ్యానశాఖ అధికారి బి.రఘునాథరెడ్డి వివరించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం మినుములను ఎంఎస్‌పి లేదా అధిక మార్కెట్ ధరకు కొనుగోలు చేస్తోంది. ఈ



మిల్లెట్స్ మేళా ముగింపు సభలో మాట్లాడుతున్న అనంతపురం వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఉమా మహేశ్వరమ్మ. చిత్రంలో మల్లారెడ్డి, సైంటిస్టులు హేమంత్‌కుమార్, లక్ష్మిరెడ్డి తదితరులు ఉన్నారు

అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కెవికె మాజీ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ హేమంత్‌కుమార్ మాట్లాడుతూ.. బీడుగా ఉన్న 40 వేల హెక్టార్లలో స్వల్ప కాలిక మినుములు పంటలు పండించవచ్చని తెలిపారు. అంతరపంటను తీసుకోవడం ద్వారా మినుములు సాగు విస్తీర్ణం పెరగవచ్చు అని పేర్కొన్నారు. మనము మొత్తం ఆహారాన్ని మిల్లెట్లతో భర్తీ చేయవలసిన అవసరంలేదు, కానీ నెమ్మదిగా శాతాన్ని పెంచండి ఆయన అభిప్రాయ పడ్డారు. మిల్లెట్స్ మేళా ముగింపు రోజున గ్రామస్తులు ప్రదర్శించిన అనేక సాంస్కృతిక ప్రదర్శనలతో సోమవారం సాయంత్రం ఘనంగా ముగిసింది. ఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ వైవి మల్లారెడ్డి పాల్గొని మిల్లెట్స్‌లు పండించే వరాఇకి, ప్రాసెసింగ్ ఎన్‌జిఓలందరికీ మెమెంటోలు, సర్టిఫికెట్లను అందించారు.

# ఎంవిఐ అభ్యర్థుల సమస్యలు పరిష్కరిస్తాం

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. సోమవారం సచివాలయంలో మంత్రిని ఆయన చాంబర్‌లో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ అభ్యర్థులు కలిశారు. గత ప్రభుత్వంలో అప్పటి మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్ కారణంగా సర్వీస్ రూల్స్ మార్చి నోటిఫికేషన్ వేశారనీ మంత్రికి పిర్యాదు చేశారు. కేటీఆర్ ట్వీట్‌తో 6 నెలలు నోటిఫికేషన్ విత్ డ్రా చేసుకుని వారికి అనుకూలంగా ఉన్న వారికి లైసెన్స్ ఇప్పించి తిరిగి నోటిఫికేషన్ వేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణలో కూడా ఆటో మొబైల్ విద్యార్థులకు అన్యాయం జరిగిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ పరీక్ష నిర్వహణలో లోపంపై కేసు నమోదైన కారణంగా డిప్లొమా ఆటో మొబైల్ నిపుణుల కమిటీ సలహాలు సూచనలు తీసుకుని ఎఎంవిఐ అభ్యర్థులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కష్టపడే అభ్యర్థులకు ఫలితం చేకూర్చేలా సర్వీస్ రూల్స్ మార్చడం జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.

### హుస్నాబాద్‌లో తాగునీటి సమస్య తీర్చండి

హుస్నాబాద్ నియోజకవర్గంలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంత్రి పొన్నం సీతక్కను ఆమె చాంబర్‌లో కలసి వినతి పత్రం సమర్పించారు.

### బిసి గురుకుల విద్యార్థులకు అభినందన

జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పతకాలు సాధించిన బీసీ గురుకుల విద్యార్థులను సచివాలయంలోని తన చాంబర్‌లో మంత్రి పొన్నం అభినందించారు. నల్గొండ జిల్లా తుమ్మడం బీసీ గురుకుల పాఠశాలకు చెందిన భవజ్ఞ జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలో బంగారు పతకం సాధించగా, ముగ్గురు విద్యార్థులు అక్షయ, హరిప్రియ, మనస్విని రజత పతకం సాధించారు. భవిష్య త్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ఆకాంక్షించారు.



# 'రామ' సంబరాలకు భారీ బందోబస్తు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** పురాణ పురుషుడు శ్రీరాముడి జన్మ స్థలమైన అయోధ్యలో సుదీర్ఘకాల నిరీక్షణ తరువాత సోమవారం బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా జరగగా అదే సమయంలో హైదరాబాద్‌లో ఓవైపు అన్ని ఆలయాల్లో సంబరాలు, వేడుకలు, ఊరేగింపులు, అన్నదాన కార్యక్రమాలు అంతే ఘనంగా జరిగాయి. వాడవాడలా జైశ్రీరాం...అంటూ నినాదాలు మారు మ్రోగాయి. మరోవైపు ఈ సంబరాలు ఎక్కడా అదుపు తప్పకుండా వుండేందుకు పోలీసులు అనేకచోట్ల భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.

సాయంత్రం వరకు కొనసాగిన సంబరాలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చు కున్నారు. జంట నగరాలు, శివార్లలోనూ ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని దేవాలయాలతో పాటు మఠాలలోనూ అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. అంతకుముందు ఉదయం నుంచే అన్ని దేవాలయాలు, మఠాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు.

సరిగ్గా మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో ప్రధాని మోడీ బాలరాముడి విగ్రహాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రతిష్ఠించడం, ప్రాణప్రతిష్ఠ చేసిన సమయంలోనే హైదరాబాద్‌లోనూ వేడుకలు జరిగాయి. దీని తరువాత అన్ని దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు జరిగాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు ఈ సందర్భంగా సెలవుదినం ప్రకటించగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు ఇవ్వలేదు. అయినప్పటికీ అనేకచోట్లవేల సంఖ్యలో ప్రజలు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. దేవాలయాలతో పాటు విద్యా సంస్థల్లోనూ ఈ వేడుకలు జరిగాయి. విద్యా సంస్థల్లోనూ అన్నదానాలు జరిగాయి. పలు పాఠశాలలో ఈ వేడుకలను పురస్కరించుకుని ప్రత్యేక డ్రెస్‌కోడ్‌ను అమలు చేశారు. పలుచోట్ల దేవాలయాలు, విద్యా సంస్థల్లో బాలలు శ్రీరాముడు, లక్ష్మణుడు, సీతమ తల్లి వేషధారణలో పాల్గొని ఆహుతులను అలరింపచేశారు.

### పోలీసు బందోబస్తు మధ్య ముగిసిన వేడుకలు

ఇదిలా వుండగా అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా జంట నగరాలు, శివార్లలో జరిగిన పూజలు, వేడుకలు, అన్న దానాలు, ఊరేగింపులు సాయంత్రం వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా ఈ వేడుకలు ఎక్కడా అదుపుతప్పకుండా వుండేందుకు ఆయా ప్రాంతాల పోలీసులు ముందుగానే భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పాతబస్తీలో పరిస్థితులపై నిఘా వుంచారు. ఇదే సమయంలో దేవాలయాల సమీపంలో వున్న ఇతర వర్గాల ప్రార్థనా స్థలాల వద్ద పోలీసు పహారా ఏర్పాటు చేశారు.

# పదేళ్లు గుర్తుకురాని పూలే ఇప్పుడే గుర్తుకొచ్చారా?

## ఎమ్మెల్సీ కవితకు మంత్రి పొన్నం కౌంటర్

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** అధికారంలో ఉన్న పదేళ్లలో గుర్తుకు రాని పూలే బీఆర్ఎస్ నేతలకు ఇప్పుడే గుర్తుకొచ్చారా ? అని మంత్రి పొన్నం ఎమ్మెల్సీ కవితకు కౌంటర్ ఇచ్చారు. ఆ మహనీయుడి విగ్రహం అసెంబ్లీలో ప్రతిష్టించాలని కవిత కోరడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ప్రతిష్టించాలన్న డిమాండ్‌పై మంత్రి పొన్నం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా స్పందించారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు యాదికి లేని పూలేను మీకు ఎరుక చేసిన తెలంగాణ ఓటర్ల చైతన్యానికి వందనం అని పేర్కొన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా పూలే సలిపిన పోరాటమే తమ ప్రభుత్వానికి ఆదర్శమనీ, అందుకే పూలే ప్రజా భవన్ అని పేరు పెట్టుకుని ప్రజా పాలన అందిస్తున్నామని చెప్పారు.

# భద్రాద్రిలో శ్రీరామ శోభాయాత్ర

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**భద్రాచలం, ప్రభాతవార్త :** శ్రీరాముని జన్మభూమి అయిన అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఆద్యంతం.. శ్రీరామ నామజపం పటిస్తూ శ్రీరాముని సేవలో తరించారు. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ఊరు .. వాడ తేడా లేకుండా ప్రతి గ్రామంలోను, సోమవారం ఉదయం నుండే భక్తులు కాషాయ జెండాలు చేతబుని రోడ్లపైకి వచ్చి జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ నామాన్ని స్మరిస్తూ ఊరేగింపుగా ర్యాలీలు నిర్వహించారు. అనేకచోట్ల రాముని పుట్టిన ప్రదేశంలో బాలరామ విగ్రహ ప్రాణ ప్రతిష్టతను ఉద్దేశించి అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయం బాలరాముని ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని శ్రీసీతా రామచంద్ర స్వామి వారి సన్నిధిలో ఉదయం 7 గంటల నుండి 7.30 గంటల వరకు నిత్యాకళ్యాణ (బేడా) మండపంలో శ్రీస్వామి వారికి అర్చక స్వాములు సువర్ణ పుష్పార్చన కార్యక్రమా న్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. బేడా మండపంలో పురుషోత్తం పల్లి గ్రామానికి చెందిన గరుడాద్రి కోలాట భజన మండలి ఆధ్వర్యంలో యువతులు చేసిన డోలు వాయిద్యం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. శ్రీరాముల వారి ప్రచార రథంను ప్రత్యేక పుష్పలంకరణ చేసి శోభయాత్రకు సిద్ధంగా చేయగా అర్చకస్వాములు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయ కొట్టి స్వామి వారి



శోభాయాత్రను ప్రారంభించారు. ప్రచార రథం ముందు మహిళల సాంస్కృతిక నృత్యాలు, డోలు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, శ్రీరామ గీతాలాపన, అర్చకస్వాముల వేదమంత్రోచ్చరణాల నడుమ భక్తులు శ్రీరామ జయ రామ జయజయ రామ నామస్మరణలతో ఊరేగింపు సాగించారు. ఈ మేరకు భక్తులకు అసౌకర్యం కలుగకుండా అధికారులు పలు ఏర్పాట్లను చేపట్టారు. ఈ శోభాయాత్ర తానీషా కళ్యాణమండపం, ఏఎస్పీ కార్యాలయం మీదుగా అంబేద్కర్ సెంటర్ నుండి తిరిగి ఆలయం వద్దకు చేరింది. ప్రచార రథంలో ఉన్నస్వామివారికి భక్తజనంహారతులతో నీరాజనం పలికారు. భక్తులు కాషాయ జెండాలతో చేతపట్టుకుని స్వామి ప్రచార రథం ముందు నడిచారు.

## శుభ్‌మన్‌గిల్‌కు క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ అవార్డు

**న్యూఢిల్లీ:** టీమిండియా అప్‌కమింగ్ స్టార్ శుభ్‌మన్‌గిల్‌కు క్రికెటర్ ఆఫ్‌ది ఇయర్ 2023 అవార్డు వరిస్తోంది. హైదరాబాద్‌లో మంగళవారం జరిగే బిసిసిఐ వార్షిక అవార్డులప్రధానోత్సవంలో గిల్‌కు ఈ అవార్డుప్రధానంచేయనున్నారు. వన్డేల్లో గత ఏడాది అంతా మంచి ప్రదర్శన



చేసినందుకుగాను గిల్‌కు ఈ అవార్డు లభిస్తోంది. వన్డేల్లో అత్యంత వేగంగా రెండువేల పరుగుల మార్కు అందుకున్నాడు.
ఇప్పటివరకూ 44 వన్డేలు ఆడిన గిల్ ఆరుసెంచరీలు 13 అర్థసెంచరీలసాయంతో 2271 పరుగులుచేసాడు. టెస్ట్‌ల్లో టి20ల్లో అంత ఆశాజనకమైన ప్రదర్శనలు నమోదు చేయని గిల్ ఈరెండు ఫారానమట్లలో ఓమోస్తరుప్రదర్శనలతో సరిపెట్టాడు. 20 టెస్టులు ఆడిన గిల్ రెండుసెంచరీలు నాలుగు అర్థసెంచరీలసాయంతో 1040 పరుగడులు 14 టి20ల్లో సెంచరీ, అర్థసెంచరీసాయంతో 335పరుగులుచేసాడు. ఈ అవార్డుల ప్రధానోత్సవానికి టీమిండియాతో పాటు ఇంగ్లండ్ ఆటగాళ్లుకూడా హాజరవుతారు. బిసిసిఐ అవార్డులప్రధానోత్సవం 2019 తర్వాత మళ్లీ ఇదే తొలిసారి జరగడం గమనార్హం.




# సూర్యభాయ్‌కి అరుదైన గౌరవం!

### ఐసిసి టీమ్ ఆఫ్‌ది ఇయర్‌లో నలుగురు భారతీయులే

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు టాప్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌కు అరుదైన గౌరవం దక్కింది. గత ఏడాది టి20 ఫార్మాట్‌లో అత్యుత్తమ ప్రదర్శన చూపిన ఆటగాళ్లనుప్రకటించిన ఐసిసి టి20 టీమ్ ఆఫ్ ది ఇయర్‌లో నలుగురు భారత ఆటగాళ్లే ఉండగా ఈజట్టుకు సూర్యకుమార్‌యాదవ్‌నుసారథిగా ఎంపికచేసింది. సూర్యతోపాటు యశస్విజైస్వాల్, రవిబిష్ణోయ్, అర్ష్‌దీప్‌సింగ్‌లు చోటు సాధించారు. బిసిసిఐన రపకటించిన ఈజట్టులోఓ పెనర్లుగా యశస్విజైస్వాల్, ఫిల్‌సాల్ట్‌ను ఓపెనర్లుగాప్రకటించింది. వన్‌డౌన్‌లో విండీస్ కీపర్ బానయటర్ నికొలస్ పూరన్ ఉంటే నాలుగోస్థానంలోసూర్యకుమార్‌నిలిచాడు. తర్వాత మార్క్ చాప్‌మాన్ సికందర్‌రజా, ఉగండాకు చెందిన అల్పేష్‌రంజానీ, ఐర్లాండ్‌కు చెందిన మార్క్ అడైర్, ఇండియానుంచి రవిబిష్ణోయ్, జింబాబ్వేనుంచి రిచర్డ్ ఎంగర్వ, భారత్‌నుంచి అర్షదీప్‌సింగ్‌లు ఉన్నారురు. యశస్వి గత ఏడాదే భారత జట్టులోకి వచ్చినా టి20లలో తనదైన మెరుపు ఆటతో ఐసిసి టీమ్ ఆఫ్‌ది ఇయర్‌లో చోటుసాధించాడు.
పొట్టికప్‌క్రికెట్ అంటే పూనకం వచ్చినట్లుగా ఆడేసూర్య గత ఏడాది హార్ధిక్ పాండ్య స్థానంలో ఆసీస్ సిరీస్‌లో సారథిగా నడిపించాడు. బిష్ణోయ్ స్పిన్నర్‌గా అంచనాలకు మించి రాణిస్తుండగా యువపేసర్ అర్షదీప్‌సింగ్ ఈఫార్మాట్‌లో ఛాన్స్ వచ్చినపుడల్లా రాణిస్తున్నాడు. ఇక ఐసిసి టీమ్ ఆఫ్ ది ఇయర్‌గా యశస్విజైస్వాల్, ఫిల్‌సాల్ట్, నికొలస్ పూరన్;సూర్యకుమార్‌యాదవ్, మార్క్ చాప్‌మాన్, సికందర్ రజా, అల్పేష్‌రంజానీ, మార్క్ అడైర్, రవిబిష్ణోయ్,రిచర్డ్ ఎంగర్వ, అర్ష్‌దీప్‌సింగ్‌లున్నారు.





## అయోధ్యలో క్రీడా ప్రముఖుల భావోద్వేగం

**అయోధ్య:** బాలరాముడి ప్రాణప్రతిష్ట వేడుకకు క్రీడారంగ దిగ్గజాలు కూడా హాజరయ్యారు. క్రికెటర్లుసచిన్ టెండూల్కర్; అనిల్‌కుంబ్లే, రవీంద్రజడేజా, మిథాలీరాజ్,స్టార్ షట్లర్‌సైనా నెహ్వాల్ తదితరులు హాజరయ్యారు. అద్భుతమైన ఘట్టం అని చారిత్రక సందర్భం అని రామ్‌లల్లా ఆశీర్వాదంకోసమే వచ్చానని అనిల్‌కుంబ్లే అన్నాడు. ఎంతో గొప్పరోజని ప్రాణప్రతిష్టకార్యక్రమంలోపాల్గొనడం అదృష్టం అని ప్రతి ఒక్కరూ ఈ దేవాలయాన్ని సందర్శించాలని సైనానెహ్వాల్ వెల్లడించింది. పవిత్రమైన ప్రదేశంలో ఉన్న అనుభూతిని మాటల్లోవర్ణించలేదమని ఇక్కడికి ఆహ్వానం రావడం జీవితంలో మరిచిపోలేనని ఈ వేడుక నిర్వహించుకోడం ఆనందంగా ఉందని క్రికెటర్ మిథాలీరాజ్ పేర్కొంది. మహాద్భుతాన్ని తిలకించడం ఆనందంగా ఉందని ఒకే నామం జైశ్రీరామ్ అని వెంకటేశ్‌ప్రసాద్ పోస్టుచేసారు. ఎంతో భావోద్వేగానికి లోనయ్యానని, ఆనందంతో పరవశించానని, మాటలు రావడంలేదని, శ్రీరామచంనరదన రపభుకి సదా రుణపడి ఉంటానని, ఎన్నో త్యాగాలుచేసిన అందరికీ ధన్యవాదాల వీరేంద్రసెహ్వాగ్ అక్కడ మీడియాతో మాట్లాడుతూచెప్పారు.

## పాక్‌క్రికెట్ బోర్డు కొత్తచీఫ్‌గా నఖ్వీ



**కరాచి:** పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు కొతనత చీఫ్‌గా జకాఅష్రఫ్ స్థానంలో మొహిసిన్ నఖ్వీని నియమించారు. అయితే అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. పాకిస్థానప్రధని అన్వర్‌ఉల్‌హక్ త్వరలోనే దీనిపై అధికారికప్రకటన చేస్తారని మీడియా ప్రచారం జరుగుతోంది. నఖ్వీ ఎంపిక ఖాయం అయితే పిసిబికి అదడు 33వ ఛైర్మన్‌గా నియమితుడవుతాడు. మీడియా అధిపతిగా ఉనన మొహ్సిన్ రాజకీయాల్లోను చురుకుగా ఉన్నాడు. పాక్‌లోని పంజాబ్‌రాష్ట్రానికి ఆయన కేర్‌టేకర్‌సీఎంగా ఉన్నాడు. 2023 జనవరినుంచి ఆయన పంజాబ్ పాలన కొనసాగిస్తున్నాడు. ఆయనకు సిటీ42 పేరిట మీడియా సంస్థలున్నాయి. మీడియారంగంలో ఉన్న నఖ్వీకి ప్రస్తుతం ఆరు టివి ఛానెళ్లు ఒక దినపత్రిక కూడా ఉంది. ఏడాదిన్నర కాలంలో నఖ్వీమూడో ఛైర్మన్ కానున్నాడు. ఇమ్రాన్‌ఖాన్ అధికారం కోల్పోయాక నజమ్‌సేథీ ఆ పగ్గాలుచేపట్టాడు. గత ఏడాది జకా అష్రఫ్ సేథీని తప్పించి ఆ పదవిని సాధించాడు. గతవారమే అష్రఫ్ తన పదవికిరాజీనామాచేయడంతో ఇపుడు ఆ స్థానంలోకి నఖ్వీ రానున్నాడు.తమ దేశక్రికెట్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేసానతనని, పాక్‌క్రికెట్‌లో భారీ సంస్కరణలుచేపట్టాలిసన ఉందని అన్నాడు. అయితే ఆతడిని చీఫ్‌గా చేయడంపై పాక్‌క్రికెట్‌మాజీలతోపాటు నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. ఆతడు చీఫ్ అయితే భవిష్యత్తులో పాక్‌క్రికెట్ ఐసిసినుంచి నిషేధం ఎదుర్కొనక తప్పదని అన్నారు.

## ఇంగ్లండ్‌సిరీస్‌లో తొలి రెండు టెస్టులకు కోహ్లి దూరం!



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కోసం ఎంపికచేసిన జట్టులో రన్‌మెషీన్ విరాట్ కోహ్లి తొలి రెండు టెస్టులకు దూరం అవుతున్నాడు. వ్యక్తిగత కారణాలతో ఆతడు హైదరాబాద్, విశాఖపట్టణం వేదిగా జరగాల్సి ఉన్న టెస్టులకు దూరంగా ఉన్నాడు. ఈమేరకు బిసిసిఐ సోషల్‌మీడియా వేదికగాప్రకటించింది. భారత్ ఇంగ్లండ్‌మధ్య జరిగే తొలిరెండు టెస్టులకు విరాట్‌కోహ్లి దూరం అయ్యాడు. వ్యక్తిగత కారణాలతో ఆతడు ఈ సిరీస్‌నుంచి తప్పుకుంటున్నాడు. ఈ విషయాన్ని ఆతడు కెప్టెన్ రోహిత్‌శర్మతోపాటు టీమ్‌మేనేజ్‌మెంట్, సెలక్టర్లకూ తెలియజేశాడు. దేశానికి ఆడటం కోహ్లికిప్రథమ ప్రాధాన్యమైనా వ్యక్తిగత కారణాలతో ఆతడు రెండుటెస్టులకు దూరం కానున్నాడు. బిసిసిఐ ఆతడి నిర్ణయాన్ని గౌరవిస్తుందని వెల్లడించింది. మీడియా, ఫ్యాన్స్ అందరూ కోహ్లినిర్ణయాన్ని గౌరవించి ఆతడి గోప్యతను గౌరవించాలని కోహ్లి రీప్లేస్‌మెంట్‌ను త్వరలోనే ప్రకటిస్తామని బిసిసిఐ ప్రకటన విడుదలచేసింది. కోహ్లి భార్య అనుష్క గర్భవతి. త్వరలోనే ఆమె రెండో బిడనడకు జన్మనివ్వనుందని సమాచారం. కోహ్లి ఇదే కారణంతో తొలిరెండుటెస్టులకు దూరం అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే విరాట్‌ఫ్యామిలీనుంచి మానరతం ఎలాంటిప్రకటన లేదు.25నుంచి 29 వరకూ ఉప్పల్ వేదికగా తొలిటెస్టు జరుగుతుంది. ఫిబ్రవరి రెండునుంచి ఆరువరకూ విశాఖ వేదికగా రెండోటెస్టు జరగనున్నది.

## రవిశాస్త్రికి బిసిసిఐ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు!

**న్యూఢిల్లీ:** బిసిసిఐ అవార్డుల్లో టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశ్రాస్తికి జీవనసాఫల్య అవార్డు దకినకంది. భారత క్రికెట్‌కు శాస్త్రిచేసిన సేవలకు గుర్తుగా ఈ అవార్డును అందించనున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. ఆటగాడిగా, హెడ్‌కోచ్‌గా భారతనరకికెట్ జట్టుకు సేవలందించినశాస్త్రి ప్రస్తుతం వ్యాఖ్యాతగా ఉన్నాడు. శాస్త్రి హయాంలో 2017-2021 అన్ని ఫారానమట్లలో టీమిండియా మంచి జట్టుగా కొనసాగింది. జట్టుకు




దూకుడు నేర్పిన కోచ్‌గా శాస్త్రికి పేరుంది. 61 ఏళ్ల రవిశాస్త్రి 1981-92 మధ్యలో 80 టెస్టులు, 150 వన్డేలు ఆడి సుమారు ఏడువేల పరుగులుచేసి 280 వికెట్లు తీసాడు. రవిశాస్త్రి తన కెరీర్‌లో 15సెంచరీలు, 30 అర్థశతకాలుచేసాడు. మంగళవారం జరిగే బిసిసిఐ అవార్డుల కార్యనరకమంలోముంబయికి చెందిన యువ ఆటగాళ్ల సర్ఫరాజ్‌ఖాన్, షమ్స్‌ములానీలకు కూడా అవార్డులు ఇవ్వనున్నారు.

# వాణిజ్యం

## సోనీ-జీ ఒప్పందం రద్దు..

**ముంబై, జనవరి 22:** జపనీస్ సంస్థ జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్స్ ఇండియా మధ్య ఒప్పందం రద్దయింది. దీంతో 10 బిలియన్ డాలర్ల ఒప్పందం నిలిచిపోయింది. ఈ రెండు సంస్థల మధ్య ఒప్పందం రద్దు కావడానికి కారణం తెలుసుకుందాం. సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా పేరును దాని మాతృ సంస్థ చాలా రోజుల కిందటే కల్వర్ మాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌గా మార్చింది. నిజానికి జీ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ కంపెనీను సోనీ తనలో విలీనం చేసుకోవాలని ప్రారంభంలో అనుకున్నప్పటికీ, అది పూర్తిగా బెడిసికొట్టింది. దీంతో ఒప్పందం పూర్తిగా రద్దయింది. సోనీ అండ్ జీ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం, ఒక నెల గ్రేస్ పీరియడ్‌తో కలుపుకొని, 2023 డిసెంబర్ 21లోపు అన్ని రెగ్యులేటరీ ఆమోదాలు, ఆర్థిక లావాదేవీలు పూర్తి కావాలి. అనుకున్న




విధంగా జరగకపోతే ఇరు పార్టీలు కలిసి ఈ కాలవ్యవధిని మరికొంతకాలం పొడిగించుకోవచ్చు. అలా జరగకపోతే నోటీసు ఇచ్చి విలీనం నుంచి తప్పుకోవచ్చు లేదా రద్దు చేసుకోవచ్చు. సోనీ-జీ ఎంటర్‌టైన్‌మెంట్ విలీనానికి ఇదివరకే ఫెయిర్ ట్రేడ్ రెగ్యులేటర్ సిసిఐ, ఎన్ఎస్ఇ, బిఎస్ఇ సహా కంపెనీ వాటాదారులు, రుణదాతలు అందరూ ఆమోదం తెలిపారు. 2023 ఆగస్టులో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ముంబై బెంచ్ కూడా ఈ విలీనానికి అనుమతి ఇచ్చింది. కానీ రెండు కంపెనీలు గడువును ఒక నెల పొడిగించిప్పటికీ తమ విభేదాలను పరిష్కరించడంలో విఫలమయ్యాయి.

## రామ మందిరంతో లాభపడే 12 స్టాక్స్..

**న్యూఢిల్లీ, జనవరి 22:** రానున్న రెండు, మూడేళ్లలో ఆలయ దర్శనానికి రోజూ 3 లక్షల మంది భక్తులు వస్తారని నివేదికలు చెబుతున్నాయి. ఈ క్రమంలో గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతంగా మారిన అయోధ్య వల్ల స్టాక్ మార్కెట్లో 12 కంపెనీల షేర్లు భారీగా లాభపడుతున్నాయి. గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ప్రవేక్ లిమిటెడ్ ఎగ్జిబిషన్ మేనేజ్‌మెంట్ సంస్థ టూరిజం అండ్ హాస్పిటాలిటీ వ్యాపార విభాగాల్లో బలమైన ఉనికిని కలిగి ఉంది. అయోధ్య నుంచి అనేక పర్యాటక ప్రదేశాల్లో లగ్జరీ దేరాలను ఏర్పాటుచేసింది. ఈ యేడాది ఇప్పటి వరకు షేరు ధర 50 శాతానికిపైగాపెరిగింది. ఇండియన్ హోటల్స్ అయోధ్యలో బడ్జెట్ నుంచి స్టార్ కేటగిరీ వరకు అన్ని హోటల్ వసతికి డిమాండ్ విపరీతంగా పెరుగుతోంది. ఇండి యన్ హోటల్స్ షేరు ధర రూ.483గా ఉంది. తాజ్ జివికె హోటల్స్ అండ్ రిసోర్ట్స్ అనేది హైదరాబాద్ ఆధారిత జివికె గ్రూప్, ఇండియన్ హోటల్స్ మధ్య జాయింట్ వెంచర్ షేరు రూ.247.55 వద్ద ముగిసింది. ఎయిర్‌లైన్ సేవల సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ గత నెల చివర్లో ఢిల్లీ నుంచి అయోధ్యకు విమానాలను ప్రారంభించింది. కొత్త యేడాదిలో ఇప్పటివరకు స్టాక్ 3 శాతం మేర పెరిగింది. ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఇండిగో షేరు రూ.3,043.10గా ఉంది. దేశంలో మరో ప్రైవేట్ విమానయాన సంస్థ స్పైస్‌జెట్, చెన్నై, బెంగళూరు, ముంబై నుంచి అయోధ్యకు నేరుగా విమానాలను ప్రారంభిస్తోంది. ఈ షేరు రూ.64.73గా ఉంది. భారతీయ రైల్వేలు జనవరి 19 నుంచి రామ మందిరం ప్రారంభోత్సవం జరిగిన మొదటి 100 రోజుల్లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అయోధ్యకు వెయ్యి ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. ఈ షేరు ఈ యేడాది ఇప్పటి వరకు 5శాతం మేర పెరిగింది. ఈజీ ట్రిప్, థామస్ కుక్, యాత్రా ఆన్‌లైన్ వంటి ఆన్‌లైన్ ట్రావెల్ వెబ్‌సైట్‌లు అయోధ్య ట్రిప్‌ల కోసం రైళ్లు, హోటళ్లు, విమానాలు మొదలైన వాటిని బుక్ చేసుకోవడానికి భారీ డిమాండ్ కలిగి ఉంటాయని భావిస్తున్నారు. ఈ షేరు రూ.46.40 వద్ద ట్రేడయింది. టూరిజం, ట్రావెల్ సంబంధిత సేవలలో నిమగ్నమైన థామస్ కుక్ షేరు ధర రూ.163.60 వద్ద ముగిసింది. యాత్రా ఆన్‌లైన్ పర్యాటకం, ప్రయాణ సంబంధిత సేవలలో పాల్గొన్న ప్రముఖ కంపెనీలలో ఒకటి. ముంబై స్టాకన ఎక్స్ఛేంజీలో ఈ షేరు రూ.172.85గా ఉంది. అపోలో సింధూరి హోటల్స్ ఈ సంస్థ ఆసుపత్రులు, ప్రసిద్ధ సంస్థలలో ఆహార విక్రయ కేంద్రాలను నిర్వహించే వ్యాపారంలో ఉంది. ఈ స్టాక్ రూ.2,285గా ఉంది. ఐటిసి లగ్జరీ అండ్ మిడ్-రేంజ్ హోటల్స్ వ్యాపారంలో అగ్రగామిగా ఉంది. సిగరెట్లు, ఎఫ్ఎంజిసి వంటి వివిధ వ్యాపారాల్లో నిమగ్నమైన కంపెనీ షేర్లు యేడాది కాలంలో ఈ షేరు 39శాతం పెరిగింది.



## రూ.13వేల కోట్ల ఈక్విటీ పెట్టుబడులు విత్‌డ్రా!


**ముంబై, జనవరి 22:** భారతీయ స్టాక్‌లు అధిక వాల్యుయేషన్‌కు చేరడం, అమెరికా బాండ్ల రాబడి పెరగడంతో ఈ యేడాది మొదటి మూడు వారాల్లో విదేశీ ఇన్వెస్టర్లు రూ.13వేల కోట్ల విలువైన పెట్టుబడులను వెనక్కి తీసుకెళ్లారు. ఈక్విటీ మార్కెట్ల నుంచి నిధులను ఉపసంహరించుకున్నప్పటికీ, డెట్ మార్కెట్‌పై మాత్రం ఆసక్తిగానే ఉన్నారు. జనవరిలో ఇప్పటి వరకు రూ.15,647 కోట్లను డెట్ మార్కెట్లో పెట్టారిన డిపాజిటరీ గణాంకాలు వెల్లడించాయి. డేటా ప్రకారం విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు జనవరి 19 వరకు రూ.13,047 కోట్ల వరకు పెట్టుబడి పెట్టారు. జనవరి 17-19 మధ్య ఎఫ్‌పిఐలు రూ.9వేల కోట్లు, డిసెంబర్‌లో రూ.66,134 కోట్ల పెట్టుబడులు పెట్టిన ఎఫ్‌పిఐలు ఈ యేడాది



అమ్మకాలకు సిద్ధపడ్డారు. ప్రధానంగా ఇటీవల యుఎస్ 10 యేళ్ల బాండ్ల రాబడి 3.9 శాతం నుంచి 4.15 శాతానికి పెరిగింది. అందుకే విదేశీ పెట్టుబడిదారులు భారత్ సహా అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచి నిధులను వెనక్కి తీసుకుంటున్నారని కూడా ఇన్వెస్టర్లు పేర్కొన్నారు. దీనికి తోడు భారత్‌లో షేర్ల వాల్యుయేషన్ అధికంగా ఉంది. గతవారమే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నుంచి ఆశించిన స్థాయిలో త్రైమాసిక ఫలితాలు రాకపోవడంతో పెద్ద ఎత్తున అమ్మకాలు జరిగాయని విజయకుమార్ వెల్లడించారు. మొత్తంగా 2023లో ఎఫ్‌పిఐలు ఈక్విటీల్లో రూ.1.71 లక్షల కోట్లు, డెట్ మార్కెట్లో రూ.68,663 కోట్ల పెట్టుబడులు పెట్టారు.

## డిపాజిట్లు, రుణాల వృద్ధిరేట్లే కీలకం

### ఈ వారం మార్కెట్ల తీరుతెన్నూ..




**ముంబై, జనవరి 22:** గడచిన వారాన్ని దేశీయ స్టాక్‌మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి. ఈ క్రమంలో వారాంతాన్ని సైతం కీలక బెంచ్ మార్క్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు నష్టాలతోనే ముగించాయి. దీంతో ఇన్వెస్టర్ల చూపు ఈ వారం మార్కెట్ల పనితీరు ఎలా ఉంటుందనే దానిపైనే ఉంది. ఈ వారం ఇన్వెస్టర్లు ప్రధాన కార్పొరేట్ కంపెనీ త్రైమాసిక ఫలితాల పై దృష్టిపెట్టనున్నారు. దీనికితోడు దేశంలోని డిపాజిట్ల వృద్ధిరేటు, బ్యాంకు రుణాల వృద్ధి డేటా, జిడిపి వృద్ధిరేటు, యుఎస్ ట్రేడ్‌బ్యాలెన్స్ వంటి ప్రధాన అంశాలను మార్కెట్లో ని ఇన్వెస్టర్లు పరిశీలిస్తున్నారు. ఈ వారం మార్కెట్లోకి యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఆటో, కొఫోర్జ్‌కాల్గేట్ పామోలివ్, హావెల్స్ ఇండియా, పిడిలైట్ ఇండస్ట్రీస్, సియట్, డిఎల్ఎఫ్, టాటాస్టీల్, టెక్ మహీంద్రా, టిసిఎస్ మోటార్స్, సిప్లా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎస్‌బిఐ లైఫ్, హిటాచీ ఎనర్జీ, టాటా ఇఎల్ ఎక్స్ఐ, బాలకృష్ణాఇండస్ట్రీస్, మహానగరగ్యాస్,బిర్లాసాఫ్ట్, సైయింట్, ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా, టాటా టెక్నాలజీస్ వంటి కంపెనీలు తమ మూడో త్రైమాసిక ఫలితాలను ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నాయి.

## డిజిటల్ చెల్లింపుల్లో అమెరికా కంటే వేగంగా భారత్: ఎస్ జైశంకర్

**ముంబై, జనవరి 22:** భారత డిజిటల్ చెల్లింపుల గురించి కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. నగదు రహిత చెల్లింపులు, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) విషయంలో భారత్ అమెరికాను అధిగమించిందన్నారు. దేశంలో నెల రోజుల్లో జరిగే డిజిటల్ చెల్లింపులు అమెరికాలో మూడేళ్లలో జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. నైజీరియా పర్యటనలో భాగంగా అక్కడి భారతీయులతో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్, భారతఆర్థికవ్యవస్థ, కొవిడ్ వ్యాక్సిన్ తయారీ, సరఫరా అంశాల గురించి మాట్లాడారు. 'అత్యాధునిక




టెక్నాలజీ వినియోగించడం ద్వారా భారతీయుల జీవన విధానం సులభంగా మారింది. ప్రస్తుతం దేశంలో నగదు చెల్లింపులు వాడుతున్న వారి సంఖ్య తక్కువగా ఉంది. ప్రపంచంలోనే బలమైన ఆర్థికవ్యవస్థగా అభివృద్ధి చెందుతున్నాం. దేశీయంగా రవాణా, మౌలికసదుపాయాలు మెరుగవుతున్నాయి. కొవిడ్‌మహమ్మారి సమయంలో అనేక సవాళ్లను ఎదుర్కొని ప్రపంచదేశాలకు వ్యాక్సిన్ అందించే దిశగా ఎదిగామని' అన్నారు.

## ఈవీల సహా టాటా ప్యాసింజర్ వాహనాల ధరల పెంపు..

**ముంబై, జనవరి 22:** ప్యాసింజర్ సహా కమర్షియల్ వాహనాల సెగ్మెంట్‌లో టాటా మోటార్స్ దిగ్గజ తయారీదారుగా వెలుగొందుతోంది. అత్యంత క్వాలిటీతో కూడిన వెహికల్స్‌ను రిలీజ్ చేస్తూ, వాహనదారుల ఆదరాభిమానాలు చూరగొంది. అయితే తాజాగా వినియోగదారులకు ఓ బ్యాడ్ న్యూస్ చెప్పింది. ఎలక్ట్రిక్ వాహనాలు సహా తమ ప్యాసింజర్ వాహనాల ధరలను 0.7శాతం పెంచనున్నట్లు ఆటోమేకర్ టాటా మోటార్స్ ప్రకటించింది. ఇన్‌పుట్ ఖర్చుల పెరుగుదలను పాక్షికంగా భర్తీ చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ధరల పెరుగుదల ఫిబ్రవరి 1, 2024 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొంది. మూడవ త్రైమాసికంలో తన మొత్తం గ్లోబల్ హోల్‌సేల్స్ 9శాతం పెరిగి 3,38,177 యూనిట్లకు చేరుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. వాణిజ్య వాహనాలు, టాటా దేవూ శ్రేణి 98,679 యూనిట్ల సేల్స్ నమోదు చేసినట్లు తెలిపింది. ఇది సంవత్సరానికి ఒకశాతం వృద్ధిని నమోదు చేసినట్లు వివరించింది. ఇక ప్యాసింజర్ వాహనాల విభాగంలోనూ టాటా మోటార్స్ అదరగొట్టింది. మూడవ త్రైమాసికంలో గ్లోబల్ హోల్‌సేల్స్ యేడాదికి 5శాతం వృద్ధితో 1,38,455 యూనిట్లకు చేరుకున్నాయి. మారుతి సుజుకి ఇండియా కూడా కార్ల ధరలను పెంచుతున్నట్లు ఇటీవల ప్రకటించింది. ద్రవ్యోల్బణం, కమోడిటీస్ ధరల కారణంగా పెరిగిన ఖర్చులు రేట్ల పెరుగుదలకు కారణమని పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.